# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సూర్య 19 వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 19 అక్టోబర్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 357

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, అశ్వయుజ మాసం బహళ పక్షం త్రయోదశి మ.1.37 వరకు, పుబ్బ సా.6.35 వరకు, వర్జ్యం తె.3.34 నుంచి 5.16 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.10 నుంచి 4.57 వరకు

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్ '

- మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి ఖాయం
- 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు



6 లో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. కొత్త ముసుగు ధరించిన 'జంగల్‌రాజ్ (ఆటవిక రాజ్యం)'గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు.

## రక్షణ రంగంలో

# స్వదేశీ శక్తి

- భారత్ అమ్ముల పొందిలో బ్రహ్మోస్ క్షిపణి
- ఆపరేషన్ సింధూర్‌లో బ్రహ్మోస్ ప్రాధాన్యం
- బ్రహ్మోస్ పరిధిలోనే పాకిస్థాన్‌లోని ప్రతీ ఇంచు భూమి
- తొలి విడత బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలను ఆరంభించిన రక్షణ మంత్రి
- జెండా ఊపి సైన్యానికి అప్పగించిన రాజ్‌నాథ్ సింగ్



6 లో

పాకిస్థాన్‌లోని ప్రతీ ఇంచు భూమి కూడా భారత బ్రహ్మోస్ క్షిపణుల పరిధిలోనే ఉందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ కేవలం ట్రైలర్ మాత్రమేనని పాక్‌ను హెచ్చరించారు. భారత్‌కు విజయం ఒక హాబీగా మారిందని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని వివరించారు.
ఉత్తర్‌ప్రదేశ్‌లోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌లో తయారైన తొలి విడత బ్రహ్మోస్ క్షిపణీ వ్యవస్థలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి రాజ్‌నాథ్ జెండా ఊపి సైన్యానికి అప్పగించారు. ఈ పరిణామం యూపీ రక్షణ పరిశ్రమ కారిడార్‌కు మైలురాయి మాత్రమే కాకుండా రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలన్న భారత్ సంకల్పానికి కొత్తశక్తిని అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## జగన్ కుట్రలను

# తిప్పి కొట్టాలి

- పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఎన్టీఆర్ భవన్‌లో తీసుకొస్తున్న మార్పులు పరిశీలించి, పలు సూచనలు
- శిక్షణ తరగతులు, లైబ్రరీ, వసతి అందుబాటులోకి తెచ్చేలా కొత్త నిర్మాణాలు
- మద్యం కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టీకరణ
- వైద్య చికిత్సలు చేయించుకున్న పలువురుకు సిఎం సహాయనిధి మంజూరు



2 లో

సమస్యలపై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. సావధానంగా వారి ఇబ్బందులను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం మంజూరు చేశారు. కార్యకర్తలతో ఫోటోలు దిగారు. అనంతరం మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు వెళ్లిన సీఎం చంద్రబాబు అక్కడి భవనాలను పరిశీలించారు. ఎన్టీఆర్ భవన్‌లో తీసుకొస్తున్న మార్పులు పరిశీలించి, పలు సూచనలు చేశారు.

## తెదేపా రాష్ట్ర కార్యవర్గంపై

# చంద్రబాబు కసరత్తు

- అందుబాటులో ఉన్న నేతలతో సుదీర్ఘ చర్చ
- మూడు గంటలు పార్టీ కార్యాలయంలోనే చంద్రబాబు
- మంత్రి లోకేష్ పదవిపై త్వరలో ప్రకటన
- పూర్తికాని జిల్లా కార్యవర్గాలపై రాష్ట్ర అధ్యక్షుడు, క్రమ శిక్షణ సంఘ నేతతో చర్చ
- గత ఐదేళ్ల క్రితం పార్టీలో ఉండి ఇబ్బంది పడిన నేతలకు ప్రాధాన్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ నేతలకు నామినేటెడ్ పదవులు ఇచ్చేందుకు మరో దఫా శనివారం కసరత్తు చేశారని తెలుస్తోంది. శనివారం పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లిన సీఎం అందుబాటులో ఉన్న పలువురు తెలుగుదేశం నేతలతో పదవులపై చర్చించినట్లు తెలుస్తోంది.



3 లో

## పుతిన్ అరెస్ట్ ?



6 లో

- ట్రంప్‌తో పుతిన్ భేటీ.. వేదికగా అలాస్కా
- ఐసీసీ జారీ చేసిన వారెంట్ కింద పుతిన్‌ను అరెస్ట్ చేస్తారంటూ కథనాలు

అమెరికా రాష్ట్రం అలాస్కాలో భేటీ తర్వాత.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి సమావేశం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి . ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధాన్ని ముగించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోన్న ట్రంప్.. ఈసారి ఐరోపాకు చెందిన హంగరీ దేశంలో పుతిన్తో భేటీ కానున్నారు. దీనికి సంబంధించిన ఇంతవరకు తేదీలు ఖరారు కాలేదు. ఈ మీటింగ్ వేళ.. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీసీ) జారీ చేసిన వారెంట్ కింద పుతిన్ అరెస్టు చేస్తారంటూ వార్తలు వస్తున్నాయి.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందించడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- జల్ జీవన్ మిషన్ పనులపై పక్కా ప్రణాళిక
- ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీటి సరఫరా
- గ్రామీణ తాగు నీటి సరఫరా సిబ్బందికి శిక్షణా తరగతులు
- శాఖ అంతర్గత సామర్థ్యం పెంచేలా ప్రణాళిక
- నీటి శుద్ధి.. నాణ్యతకు ప్రాధాన్యం
- ఏడాదిలో రూ. 7,910 కోట్ల జల్ జీవన్ పనులకు శ్రీకారం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు వేగం పుంజుకున్నాయి. "ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు.. ప్రతి గ్రామానికి రక్షిత నీటి భద్రత" లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకువెళ్తోంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ శనివారం అన్నారు. జల్ జీవన్ పనులు వేగవంతానికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు.



2 లో

## అంతా ఇంతే!




యుద్ధాల బదులు ట్రంప్ టారిఫ్‌లు ఆపితే బాగుండు సార్

## ఆర్థికపరమైన ఇబ్బందులున్నా

# సమస్యలు పరిష్కరిస్తాం

- ఉద్యోగుల సమస్యలపై మానవతా దృక్పథంతో సీఎం
- ఉద్యోగులతో మంత్రులు పయ్యావుల, నాదెండ్ల సమావేశం



3 లో

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ పెండింగ్ అంశాలపై ఎపి సచివాలయం 5వ భవనంలో మంత్రుల బృందం (జిఓఎం)ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక,పౌరసరఫరాలు,వైద్య ఆరోగ్య శాఖల మంత్రులు పయ్యావుల కేశవ్,నాదెండ్ల మనోహర్,సత్యకుమార్ యాదవ్‌ల ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఉమంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి సానుకూలంగా ,మానవతా దృక్పదంతో ఉన్నారని స్పష్టం చేశారు.

## ముగిసిన మంత్రి కొండపల్లి

# విదేశీ పర్యటన



2 లో

- జ్యూరిచ్, ఫ్రాంక్ పర్ట్, బెర్లిన్‌లలో పర్యటించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు జర్మనీ పెట్టుబడిదారుల సంసిద్ధత

పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి, ప్రోత్సహించడానికి గత ఐదు రోజులుగా స్విట్జర్లాండ్ ,జర్మనీలలో పర్యటన విజయవంతంగా విజయవంతంగా ముగించుకొన్న రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తిరుగు పయనమయ్యారు.

## పీజీ వైద్య విద్యలో

# కొత్తగా 106 సీట్లు

- పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 46, కొత్త వాటిల్లో 60 సీట్లు చొప్పున
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



2 లో

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నాయని పేర్కొన్నారు.



"నువ్వు లేకుండా, బహుశా ఎన్నడూ చూడని వాటిని కనిపించేలా చేయి."

- రాబర్ట్ బ్రెస్సన్



"మార్పు లేకుండా ఆవిష్కరణ, సృజనాత్మకత లేదా మెరుగుదలకు ప్రోత్సాహకం ఉండదు."

- విలియం పొలార్డ్



"ఇంటిని వదిలి వెళ్లకుండా పారిపోవడానికి కళ ఒక్కటే మార్గం."

- ట్వైలా థార్ప్

# జగన్ కుట్రలను తిప్పి కొట్టాలి...

- పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఎన్టీఆర్ భవన్‌లో తీసుకొస్తున్న మార్పులు పరిశీలించి, పలు సూచనలు
- శిక్షణ తరగతులు, లైబ్రరీ, వసతి అందుబాటులోకి తెచ్చేలా కొత్త నిర్మాణాలు
- మద్యం కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టీకరణ
- వైద్య చికిత్సలు చేయించుకున్న పలువురుకు సిఎం సహాయనిధి మంజూరు



అమరావతి: సమస్యలపై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. సావధానంగా వారి ఇబ్బందులను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం మంజూరు చేశారు. కార్యకర్తలతో ఫోటోలు దిగారు. అనంతరం మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు వెళ్లిన సీఎం చంద్రబాబు అక్కడి భవనాలను పరిశీలించారు. ఎన్టీఆర్ భవన్‌లో తీసుకొస్తున్న మార్పులు పరిశీలించి, పలు సూచనలు చేశారు. శిక్షణ తరగతులు, లైబ్రరీ, వసతి అందుబాటులోకి తెచ్చేలా కేంద్ర కార్యాలయంలో కొత్త నిర్మాణాలు సాగాలన్నారు.

ఆపై పార్టీ నేతలతో మాట్లాడుతూ జగన్ చేస్తున్న కుట్రలపై ప్రభుత్వంతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు ) స్పష్టం చేశారు. మంత్రులు మాట్లాడారు కదా.. మాకెందుకులే అనుకొని పార్టీ నేతలు ఉంటే సరిపోదన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలు సైతం మీడియా ద్వారా జగన్ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జోగి రమేష్‌ను మద్యం స్కామ్‌లో ఇంకా అరెస్టు చేయలేదనే చర్చ జరుగుతుందని సీనియర్ నేతలు సీఎం వద్ద ప్రస్తావించారు. మద్యం అంశంలో సిట్ విచారణ కొనసాగుతున్నందున.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు వారితో అన్నట్టు సమాచారం.

గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడం పట్ల సీనియర్ నేతలు చంద్రబాబుని అభినందించారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య తదితర నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు.

# పీజీ వైద్య విద్యలో కొత్తగా 106 సీట్లు

- పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 46, కొత్త వాటిల్లో 60 సీట్లు చొప్పున
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 18 : ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763 బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి. రాష్ట్రం లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ సీట్ల కేటాయింపు విషయమై కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ జేపీ నడ్డాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా మాట్లాడారు.

**జనరల్ మెడిసిన్, గైనిక్ కోర్సుల్లో 20 వంతున...!**

కిందటేడాది చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్-26, ఎనస్థీషియా-12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేసింది.

**కొత్త 5 కళాశాలలకు తొలిసారిగా..**

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి.

మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల-16, రాజమహేంద్రవరం-16, విజయనగరం-12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసి కేటాయించింది.

**పాత కళాశాలల్లో..**

గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్ లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు - 15, కడప - 7, కర్నూల్ -4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి.

**తిరుపతి స్విమ్స్ కు 13 సీట్లు**

తిరుపతి స్విమ్స్ కు మరో 13 పీజీ వైద్య విద్యలో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్తీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయి.

# సేనతో సేనాని

- యువతను ఆహ్వానించేందుకు వినూత్న కార్యక్రమం
- స్వచ్ఛభావాలతో రండి, అండగా ఉంటాం
- తటస్థులపై ప్రత్యేక వ్యూహం
- కాల్ షీట్లన్నీ పాలిటిక్స్ కోసమే
- వైసీపీ పెరగకుండా చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేనాని, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇక నుంచి జనంతో మమేకం కానున్నారు. సేనతో సేనాని అనే వినూత్న కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. దీని కోసం పక్కా ప్రణాళిక రూపొందించారు. ఒక పోస్టర్ ని జనసేన పార్టీ నేతలు ఆవిష్కరించారు. రెండు నెలల క్రితం విశాఖపట్నంలో జరిగిన మూడు రోజుల కార్యకర్తల సభలో ఆయన త్రిశూల్ వ్యూహాన్ని ప్రకటించారు. సేనలో సేన అనే వినూత్న కార్యక్రమం ఇందులో ఉంది. ఇది పూర్తిగా పార్టీ పటిష్టతకు సంబంధించిన కార్యక్రమం. జిల్లాల వారీగా జనసేన కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులతో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మమేకమవుతారు. కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను తెలుసుకుంటారు. అక్కడే రాజకీయాల పట్ల పారదర్శకత, సేవా తత్పరత భావాలు కలిగిన యువతీ యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేస్తారు. 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలపై మరింతగా పట్టు సాధించాలనే లక్ష్యంతో ఆయన ఉన్నారు. కర్నూలు సభలో ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటుందని చెప్పకనే చెప్పారు. 2026 ప్రారంభం నాటికి కొత్త వ్యూహాలతో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. సేనతో సేనాని అనే వినూత్న కార్యక్రమం ఇందులో భాగంగా ప్రారంభించనున్నారు. జనసేన సిద్ధాంతాలను, పవనిజం అంశాలను కార్యకర్తల్లోకి తీసుకువెళ్తారు. తటస్థంగా ఉన్న యువతను ఆకర్షించేలా ఈ వ్యూహం ఉండబోతోంది. ఇప్పటికే ఆయన త్రిశూల్ వ్యూహాన్ని ప్రకటించారు. ఇక వచ్చే ఏడాది కాల్షీట్లు మొత్తం పాలిటిక్స్ కే అని చెబుతున్నారు. పవన్ డైరీలో ఆ ఏడాది మొత్తం రోజులు రాజకీయాలకే అని అంటున్నారు .జనంలోకి రావడం, వారితో మమేకం కావడం, అధికార స్థాయిలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం వంటివి పవన్ చేస్తారు. తన శాఖకు సంబంధించిన నిధుల కోసం సీఎం చంద్రబాబు నాయుడు సహకారం తీసుకొని నేరుగా ఢిల్లీ పెద్దలను కలిసే విధంగా రూపొందించుకుంటున్నారు .ఏపీకి నిధులు తీసుకుని వచ్చే పనులు, అభివృద్ధి పనుల మీద ఫోకస్ పెడతారు.

**వైసీపీ పెరగకూడదనే :**

ఏపీలో పూర్తిగా కూటమికి అనుకూలంగా ఉందనే పవన్ భావిస్తున్నారు . పార్టీ పటిష్టవంతంగా ఉండాలంటే కార్యకర్తల అండ దండ అవసరం... కార్యకర్తలకు పార్టీ నేతపై నమ్మకం కలిగించేలా ఉంటేనే ఇది సాధ్యమవుతుందని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. అనుకోని పరిస్థితులు ఎదురైనా వైసీపీ ఏమైనా బలపడితే మాత్రం ప్లాన్ బీ కోసం పవన్ సిద్దం అవుతున్నారు. ప్లాన్ బీ ద్వారా వైసీపీని దెబ్బ తీసే వ్యూహంలో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీతో కలసి బరిలోకి దిగి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా మరో ప్రయోగం చేసే ఆలోచనలో ఉన్నారు.

జనసేన పార్టీ ని రాష్ట్రంలో వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పూర్తిస్థాయిలో పటిష్టవంతం చేసేందుకు ఆయన సేనతో సేనాని కార్యక్రమాన్ని పక్కాగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. మన నేల కోసం మనం నడుద్దాం అంటూ బలమైన నినాదాన్ని యువతలోకి పంపేలా ప్రయత్నం చేస్తున్నారు. దీని ద్వారానే యువతలోకి వెళ్లవచ్చుననే నమ్మకంగా ఉన్నారు మార్పు అనేది కోరుకుంటే రాదు... బలంగా ప్రయత్నిస్తేనే సాధ్యమవుతుంది. ఇది కూడా తరచూ పవన్ నోట వెంట వినిపిస్తున్న మాటే. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు. దీనిని రిజిస్టర్ చేసుకోవాలని పవన్ యువతను కోరుతున్నారు.

# ముగిసిన మంత్రి కొండపల్లి విదేశీ పర్యటన

- జ్యూరిచ్, ఫ్రాంక్ పర్ట్, బెర్లిన్‌లలో పర్యటించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు జర్మనీ పెట్టుబడిదారుల సంసిద్ధత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి, సాంకేతికత ఆధారిత తయారీ, వ్యవస్థాపకతకు ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా ప్రోత్సహించడానికి గత ఐదు రోజులుగా స్విట్జర్లాండ్ ,జర్మనీలలో పర్యటన విజయవంతంగా విజయవంతంగా ముగించుకొన్న రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తిరుగు పయనమయ్యారు. పర్యటనలో చివరి రోజు శనివారం ఫ్రాంక్ పర్ట్ లో ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఫ్రాంక్‌ఫర్ట్ వాణిజ్య, పరిశ్రమల ఛాంబర్ (డైరెక్టర్, సీనియర్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఛాంబర్ ప్రతినిధి బృందంతో జరిగిన చర్చలు జర్మనీలో మారుతున్న పారిశ్రామిక దృశ్యం, భారతదేశంతో సహకారం కోసం ఉన్న అవకాశాల గురించి చర్చలు జరిగాయి. జర్మనీ ఎదుర్కొంటున్న జనాభా సంబంధిత సవాలు, విదేశాల నుండి, ముఖ్యంగా భారతదేశం నుండి, నైపుణ్యం కలిగిన కార్మికుల పట్ల దానికున్న సుముఖతను ఛాంబర్ నాయకత్వం ప్రముఖంగా తెలియజేసింది.ఆంధ్రప్రదేశ్ యొక్క పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను గురించి వివరంగా తెలియజేశామని, రాష్ట్రం చేపడుతున్న చురుకైన విధానాలు, పటిష్టమైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని వివరించామని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. రాష్ట్ర విధానాలపై ఆసక్తి చూపిన ఛాంబర్, దీర్ఘకాలిక భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడానికి ఉత్సాహాన్ని వ్యక్తం చేసిందని తెలిపారు. జర్మన్, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికవేత్తల మధ్య వ్యాపార సహకారం, ఉమ్మడి వ్యాపారాలను సులభతరం చేయడానికి, విజయవాడలో జర్మనీకి చెందిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ యొక్క ఆంధ్రప్రదేశ్ చాప్టర్‌ను స్థాపించాలని కోరామని మంత్రి తెలియజేశారు. ఇండస్ట్రీ 4.0, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, డీప్ టెక్, మరియు సుస్థిర పారిశ్రామీకరణపై దృష్టి సారించి, ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేయడం గురించి సీనియర్ ప్రతినిధితో మంత్రి చర్చించారు.

ఈ ప్రతిపాదిత కేంద్రం అధునాతన తయారీ పద్ధతులను ప్రోత్సహించడం, అత్యాధునిక సాంకేతికతలను స్వీకరించడంలో చిన్న మధ్యతరహా పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా సాగాయి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలియజేశారు.

**అక్సెంచర్, ఇండో-జర్మన్ పారిశ్రామికవేత్తలతో సంభాషణ :**

ఫ్రాంక్‌ఫర్ట్‌లోని అక్సెంచర్ క్యాంపస్‌లో 30 మంది సీఈఓల బృందంతో మంత్రి శ్రీనివాస్ బృందం చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యొక్క బలమైన విధాన పర్యావరణ వ్యవస్థ, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, పారిశ్రామిక ఆవిష్కరణ వంటి ఉద్భవిస్తున్న రంగాలలో పెరుగుతున్న అవకాశాల గురించి వివరించారు.

రాష్ట్రంలో భాగస్వామ్యాలు, పెట్టుబడులను అన్వేషించడానికి సీఈఓలు బలమైన ఆసక్తిని చూపారని మంత్రి తెలిపారు. ఈ పర్యటనలో జర్మనీ పెట్టుబడిదారులు, పారిశ్రామిక వర్గాలు రాష్ట్రంలో ఉన్న మౌళిక వస్తుతులు, ప్రభుత్వం చూపుతున్న చొరవతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేశారని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు.

## అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు
# సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందించడమే
# కూటమి ప్రభుత్వ లక్ష్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు వేగం పుంజుకున్నాయి. "ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు.. ప్రతి గ్రామానికి రక్షిత నీటి భద్రత" లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకువెళ్తోంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ శనివారం అన్నారు. జల్ జీవన్ పనులు వేగవంతానికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. సిబ్బంది సామర్థ్యాల పెంపు, నీటి నాణ్యత.. శుద్ధి.. సరఫరాలకు ప్రాధాన్యత ఇస్తూ మునుపెన్నడూ లేని విధంగా క్షేత్ర స్థాయిలో చిన్న ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయిలోని ఉన్నత స్థాయి ఇంజినీర్ వరకు... గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం సిబ్బందిలో అంతర్గత సామర్థ్యాలు పెంచేలా శిక్షణ ఇస్తున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను దెబ్బ తీస్తే... పవన్ కళ్యాణ్ కృషి, ప్రణాళిక జల్ జీవన్ మిషన్ కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. గత ప్రభుత్వ ధోరణి కారణంగా నిధులు మురిగిపోయే పరిస్థితి తలెత్తగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభ్యర్ధనలతో కేంద్రం జల్ జీవన్ మిషన్ పథకం నిర్దేశిత గడువు నాలుగేళ్లపాటు పొడిగించింది. ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్ల పనులను పథకం విస్తరణలో ప్రారంభించి, దానికి అనుగుణంగా పనులను చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కోటి మంది దాహార్తి తీరుతుంది. రానున్న 30 ఏళ్ల కాలానికి, కోటీ 21 లక్షల 71 వేల మందికి రక్షిత మంచినీటి ఇవ్వాలన్న సంకల్పం నెరవేరుతుంది. ప్రకాశం జిల్లాలో అతి పెద్ద తాగునీటి ప్రాజెక్టు జల్ జీవన్ మిషన్ పథకం కింద గత జులై 4వ తేదీ ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగు నీటి కష్టాలు తీర్చడమే లక్ష్యంగా 1,290 కోట్లతో మెగా ప్రాజెక్టుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుతో ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందిపడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల తాగునీటి అవసరాలు తీరుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రకాశం జిల్లా పరిధిలో ఇంత పెద్ద తాగునీటి ప్రాజెక్టు ప్రారంభించటం ఇదే ప్రథమం. దీంతో పాటు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో తాగు నీటి సరఫరా మెగా ప్రాజెక్టులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రతి పనిని పవన్ కళ్యాణ్ గారు స్వయంగా పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నారు. పవన్ నిబద్దత, దూరదృష్టితో గ్రామీణ తాగునీటి సరఫరా విభాగాన్ని మరింత బలోపేతం చేసే చర్యలు చకచకా ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఇంటికి సురక్షితమైన జలాలు చేరేలా గ్రామీణ నీటి సరఫరా విభాగాన్ని సంసిద్ధం చేస్తున్నారు. మొట్ట మొదటిసారి సిబ్బంది అంతర్గత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. నీటి భద్రత, సుస్థిర నిర్వహణ, నీటి నాణ్యత పెంపు, నియంత్రణ, వ్యర్ధ జలాల పునర్వినియోగం, క్షేత్ర స్థాయి పరిశీలన తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఎస్.ఈ, ఈఈ స్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయిలో డిప్యూటీ ఎంపీడీవోలు, ఏఈ స్థాయి వరకు సుమారు 1,400 మందికి శిక్షణ పూర్తి చేశారు. గ్రామ స్థాయి సిబ్బందికి నవంబర్, డిసెంబర్ నెలల్లో శిక్షణ ఇవ్వనున్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీటి సరఫరాకి అవసరం అయిన సాంకేతికత వినియోగంపై కూడా సిబ్బందికి శిక్షణ ఇప్పిస్తున్నారు. సిబ్బందిలో నైపుణ్యం పెంపొందించడంతో పాటు జవాబుదారీతనం పెంచే విధంగా అంతర్గత శిక్షణ తరగతులకు పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశిత జల్ జీవన్ మిషన్ లక్ష్యాలకు లోబడి... రోజుకి ప్రతి వ్యక్తికి 55 లీటర్ల సురక్షిత తాగు నీరు అందించాలన్న సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జల్ జీవన్ మిషన్ పనులను ముందుకు తీసుకువెళ్తున్నారు.

# ఏపీ అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిస్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హోలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్‌ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు. పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు.



"ప్రారంభకుడి మనస్సులో అనేక అవకాశాలు ఉన్నాయి, నిపుణుల మనస్సులో కొన్ని ఉన్నాయి."
- షున్ర్యు సుజుకి



"సృజనాత్మకత ఒక క్రూరమైన మనస్సు మరియు క్రమశిక్షణ గల కన్ను."
- డోరతీ పార్కర్



"ఒకవేళ మీకు సృజనాత్మక కార్మికులు కావాలంటే, వారికి ఆడుకోవడానికి తగినంత సమయం ఇవ్వండి."
- జాన్ క్లీస్

# ఆర్థికపరమైన ఇబ్బందులున్నా సమస్యలు పరిష్కరిస్తాం

● ఉద్యోగుల సమస్యలపై మానవతా దృక్పథంతో సీఎం ● ఉద్యోగులతో మంత్రులు పయ్యావుల, నాదెండ్ల సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ పెండింగ్ అంశాలపై ఎపి సచివాలయం 5వ భవనంలో మంత్రుల బృందం (జిఓఎం)ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక,పౌరసరఫరాలు,వైద్య ఆరోగ్య శాఖల మంత్రులు పయ్యావుల కేశవ్,నాదెండ్ల మనోహర్,సత్యకుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఉమంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి సానుకూలంగా ,మానవతా దృక్పదంతో ఉన్నారని స్పష్టం చేశారు.ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమైనందున ఉద్యోగుల సమస్యలను తగిన రీతిలో పరిష్కరించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలపై గురువారం సియం ప్రత్యేకంగా మూడు గంటలపాటు మంత్రుల బృందం,అధికారులుతో చర్చించడం జరిగిందని తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆర్థికపరైన అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సియం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలను పరిష్కరించే దిశలో ప్రభుత్వం తగిన కసరత్తు చేస్తోందని తెలిపారు. ఈసమావేశంలో సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు, ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్,వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్,సిడిఎంఎ జి.సంపత్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు ఇక ఈ అంశంపై ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై చర్చించామనితెలిపారు. మంచి వాతావరణంలో చర్చలు జరిగాయన్నారు. గతంలో ఉన్న ఎరియర్స్ ఇవ్వాలని కోరామన్నారు. 2018, 2019కి సంబంధించిన డీఏలను చెల్లించాలని కోరినట్లు చెప్పారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తితో పీఆర్సీపై త్రిసభ్య కమిటీ వేయాలని సూచించామన్నారు. రెండు డీఏలు విడుదల చేయాలని కోరామని..ఉద్యోగులు, పోలీసులకు దీపావళి కానుక ఇస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేస్తారని భావిస్తున్నట్టు సూర్యనారాయణ చెప్పారు.పెండింగ్ ఉన్న నాలుగు డీఏలను చెల్లించాలని కోరామని ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యా సాగర్ తెలిపారు. పీఆర్సీ కమిటీ చైర్మన్ను నియమించాలని కోరామని చెప్పారు.

హెల్త్ కార్డులను సిస్టమైజ్ చేయాలని, మరి కొందరికి 62 సంవత్సరాల పదవీ విరమణ కొనసాగించాలని కోరామని తెలిపారు. 7 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. పోలీసు సిబ్బంది సరెండర్ లీవ్లు, పింఛనర్ల సమస్యలు పరిష్కరించాలని, కారుణ్య నియామకాలు పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు. 15 నెలల నుంచి తాము పడుతున్న ఇబ్బందులను దీపావళి సందర్భంగా తీర్చాలని కోరామన్నారు.

# తెదేపా రాష్ట్ర కార్యవర్గంపై చంద్రబాబు కసరత్తు..!

● అందుబాటులో ఉన్న నేతలతో సుదీర్ఘ చర్చ ● మూడు గంటలు పార్టీ కార్యాలయంలోనే చంద్రబాబు
● మంత్రి లోకేష్ పదవిపై త్వరలో ప్రకటన ● పూర్తికాని జిల్లా కార్యవర్గాలపై రాష్ట్ర అధ్యక్షుడు, క్రమ శిక్షణ సంఘ నేతతో చర్చ
● గత ఐదేళ్ల క్రితం పార్టీలో ఉండి ఇబ్బంది పడిన నేతలకు ప్రాధాన్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ నేతలకు నామినేటెడ్ పదవులు ఇచ్చేందుకు మరో దఫా శనివారం కసరత్తు చేశారని తెలుస్తోంది. శనివారం పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లిన సీఎం అందుబాటులో ఉన్న పలువురు తెలుగుదేశం నేతలతో పదవులపై చర్చించినట్లు తెలుస్తోంది. తెదేపా కార్యవర్గం ఏర్పాటు కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. రెండు రోజుల్లో దీనిపై స్పష్టత వస్తుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. దీన్నిబట్టి అధికార తెలుగుదేశం పార్టీలో సంస్థాగత పదవుల పంపకంపై కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. గత ఏప్రిల్ నెలలోనే పూర్తి చేయాల్సిన ఈ ప్రక్రియ అనేక కారణాలతో వాయిదాల మీద వాయిదాలు పడుతోంది. దీనిపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. ఐటీ మంత్రి నారా లోకేష్ తో కూడా ఈ విషయమై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరులోక కార్యవర్గం ఏర్పాటు విషయాన్ని సేల్ చేయాలని సీఎం భావిస్తున్నట్లు పార్టీ పరిశీలకులు చెబుతున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు శనివారం మంగళగిరిలో పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్లతో దీనిపై చర్చలు తెలిపినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి మూడు గంటల పాటు పార్టీ కార్యక్రమాలకే నిన్న కేటాయించడంతో పార్టీ కార్యవర్గంపై కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది.

ఏటా మే నెలలో నిర్వహించే మహానాడులో తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల ప్రకటన ఉంటుంది. మే నెలకు ముందుగానే గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో కమిటీలను నియమించి మహానాడులో వాటికి ఆమోదిస్తారు. ఇక మహానాడుకు హాజరయ్యే ప్రతినిధులు రాష్ట్ర, జాతీయ కమిటీలను ఎన్నుకుంటారు. గత 30 ఏళు ్లగా పార్టీ అధినేత చంద్రబాబు అధ్యక్షుడిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. గత మే నెలలో జరిగిన మహానాడులో అధినేత చంద్రబాబును మరోమారు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఇక రాష్ట్ర కమిటీల ఎంపిక బాధ్యతను అధ్యక్షుడికే అప్పగిస్తూ తీర్మానం చేశారు. అయితే ఈ సారి రాష్ట్ర కమిటీ ఎంపికకు మరో అడ్డంకి కూడా ఉందని అంటున్నారు. జిల్లా కమిటీల ఎంపికలో కొంత ప్రతిస్తంభన ఏర్పడటం వల్ల ఈ కమిటీలు పూర్తి కాలేదనే వాదన ఉంది. దీనివల్ల రాష్ట్ర కమిటీ నియామకం పూర్తి కాలేదని తెలుగుదేశం నాయకులు చెబుతున్నారు. పదవుల కోసం ఆశిస్తున్న వారిలో కూడా కొంత నిరుత్సాహం ఏర్పడింది.పార్టీ అధికారంలో ఉండటం, గతం కన్నా సంస్థాగతంగా బలం పుంజుకోవడం, మరో ఆరు నెలల్లో స్థానిక ఎన్నికలు జరుగుతున్నందున పార్టీ జిల్లా అధ్యక్షుల పదవులకు డిమాండ్ ఏర్పడింది. ఈ పదవులను పొందేందుకు పలువురు నేతలు ప్రయత్నాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా సీనియర్లకు అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేతల జాబితాను రూపొందించారు. దీని ప్రకారం పదవుల పందేరం చేసే విషయాన్ని పరిశీలిస్తున్నారు.ఇదే సమయంలో గత వైసీపీ హయాంలో పార్టీకి కష్టపడి పనిచేసి వైకాపా నేతల రాజకీయాల వల్ల, జైళ్లకు వెళ్లినవారికి పార్టీ పదవుల్లో ప్రాధాన్యమివ్వాలని అధిష్టానం సూచించింది. అయితే జిల్లాల్లో పరిస్థితులు వేరుగా కనిపిస్తున్నాయి. గతంలో ఇబ్బందులను అధిగమించి పోరాడిన వారు కన్నా, తమ మాటకు విలువనిచ్చేవారిని జిల్లా అధ్యక్షులుగా నియమించుకునేలా మంత్రులు, ఎమ్మెల్యేలు పావులు కదుపుతున్నారని అంటున్నారు. దీంతో మెజార్టీ జిల్లాల్లో సంస్థాగత కమిటీల ఎంపిక కొలిక్కిరాలేదు. జిల్లాల్లో సమన్వయం సాధించడానికి పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు వర్ల రామయ్య ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారు షరీఫ్, మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి, సవిత, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావును నియమించారు. అయితే వీరి మధ్యవర్తిత్వం కూడా పనిచేయకపోవడంతో చాలా జిల్లాల్లో కమిటీల ఎంపికలో ఇబ్బందులు ఏర్పడ్డాయి అంటున్నాడు. దీనిని పరిష్కరించేందుకు ఈ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు సిఫార్సు చేసినట్లు తెలుస్తుంది. ఇక ఆయనే ఫైనల్ నిర్ణయం తీసుకుంటాం. ఈ సమస్యలను పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ పై దృష్టి పెట్టినట్లు నేతలు చెబుతున్నారు. ఆయన నిర్ణయం కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారు.. పార్టీ కమిటీల ఎంపిక కోసమే ఆయన కసరత్తు చేయనున్నారని, అందుకే ప్రభుత్వ పనులు అన్నీ పక్కన పెట్టి పార్టీకి 3 గంటల సమయం కేటాయించారని అంటున్నారు.

# పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలి

## ఉద్యోగులతో ప్రతిజ్ఞ

● పేపర్ రహిత విధానంలో కార్యాలయ కార్యకలాపాలు ● సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో శనివారం నగరంలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత, మనం కూర్చునే ప్రదేశంలో స్వచ్ఛతను ఉద్యోగులు విధిగా పాటించటం వల్ల రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా మారుతాయన్నారు. దీనివల్ల ఆఫీసు ఆవరణలో మంచి గాలి, వెలుతురు లో పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. పేపర్ రహిత విధానంలో కార్యాలయ కార్యకలాపాలు నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని దీనివల్ల పేపర్, ప్లాస్టిక్ వాడకం తగ్గించటం వల్ల పర్యావరణహితానికి తోడ్పడిన వాళ్లమౌతామన్నారు. కార్యాలయ పరిసరాల్లో వినియోగంలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలను అవసరమైతే చిన్నపాటి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సాధ్యంకాని పక్షంలో తొలగించాలన్నారు. వినియోగంలో లేని పాత కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఈ-వేస్ట్ ను శాస్త్రీయ పద్ధతిలో తొలగించాలన్నారు.

ప్రతి ఒక్కరూ ఎవరి స్థాయిలో వారు ఆలోచన చేసి స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర వైపు పయనించాలని సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలియజేశారు.అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజూ కొంత సమయం కేటాయిస్తానని .... మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ వైపుగా తీర్చిదిద్దేలా నా వంతు కృషి చేస్తానని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు.

స్వచ్ఛత కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, చీఫ్ ఇన్ ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన్, డిప్యూటి డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, డీ. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్వీ మోహనరావు, వీరభద్రరావు, తిరుపాల్, డిప్యూటీ ఇన్ ఫర్మేషన్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఏఏవో నాగరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీని ప్రారంభించిన మంత్రి..

● గాలి కాలుష్యం వల్ల ప్రతి ఏటా ప్రపంచంలో 70 లక్షల మంది చనిపోతున్నారు..
● సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి 8 వేల కోట్ల నష్టం మున్సిపల్ మంత్రి నారాయణ




అమరావతి – నెల్లూరు : న్యూ ఆర్టీసీ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్ మోహన రావుతో కలిసి స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఇక, మంత్రి నారాయణ మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం ప్రతి నెలా తప్పకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం.. ఒక్కో నెల ఒక్కొక్క థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర కొరకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం.. గాలి కాలుష్యం వల్ల ప్రతి ఏటా ప్రపంచంలో 70 లక్షల మంది చనిపోతున్నారు అని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.ఇక, శ్వాసకోశ వ్యాధులు, గుండె సంబంధిత రోగాలతో ప్రజలు అనారోగ్యానికి గురైతున్నారని మంత్రి నారాయణ పేర్కొన్నారు. గాలి కాలుష్యం తగ్గింపునకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.. ప్రజా రవాణాను ప్రోత్సహించాలి, చెట్లను నాటడంతో పాటు సోలార్ విద్యుత్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సూపర్ జీఎస్టీలో సోలార్ విద్యుత్ పై జీఎస్టీ భారీగా తగ్గించారు.. సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి 8 వేల కోట్లు నష్టం జరుగుతున్నా.. ప్రజల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులకు రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో డ్రింకింగ్ వాటర్, పారిశుధ్యం, డ్రైనేజీలు, రోడ్లకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో ఇంటింటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందిస్తామని పొంగూరు నారాయణ చెప్పుకొచ్చారు.

## విద్యార్థులకు మంత్రి సత్యకుమార్ రూ.5 లక్షల సాయం



ధర్మవరం: ధర్మవరం బీఎస్ఆర్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులకు ప్రయాణ ఖర్చుల అవసరం నిమిత్తం దాదాపు రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించారు. శనివారం మంత్రి వీడియో కాల్ ద్వారా విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విద్యార్థినులు నవంబర్ చివరి వారంలో సింగపూర్లో జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లోర్బాల్ టోర్నమెంట్లో భారత జట్టును ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇందులో భాగంగా క్రీడా విద్యార్థులకు మంత్రి ఆర్థిక చేయూత అందించడానికి శ్రీకారం చుట్టారు.క్రీడా రంగంలో చూపిస్తున్న ప్రతిభను అభినందించారు. నన్ను మీరు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా, మంత్రిగా చేశారు. అలాగే ఏదైనా అవసరం ఉన్నా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని విద్యార్థినుల తల్లిదండ్రులకు మంత్రి తెలిపారు. క్రీడల్లో లాగే చదువులో కూడా రాణించాలని విద్యార్థినీలను మంత్రి వీడియో కాల్ ద్వారా కోరారు.

# లిక్కర్ షాపులు మూకుమ్మడిగా మూసివేత..

● అనకాపల్లి జిల్లాలో ఎక్సైజ్ శాఖకు ఊహించని షాక్.. ● తాళాలను అధికారుల చేతుల్లో పెట్టిన నిర్వాహకులు..




అనకాపల్లి : మూడు హాఫ్ ఆరు ఫుల్లులు అనుకుంటే లిక్కర్ సిండికేట్ వ్యాపారం చుక్కలు చూపిస్తోంది. లైసెన్స్ ఫీజులు భారీగా పెంచేసిన సర్కార్.. 20 శాతం మార్జిన్ పై ఇచ్చిన హామీని అమలు చేయడం లేదు. పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కూడా రావని ఆందోళనలో ఉంటే ఇటీవల పర్మిట్ రూమ్ ల పరేషాన్ ఎక్కువైందని వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. ఇందు కోసం ఏడున్నర లక్షలు చెల్లించాలని ఒత్తిళ్లు ఎక్కువయ్యాయనే ఆందోళన ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని లిక్కర్ వ్యాపారులు సమావేశం నిర్వహించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాకపోవడం., పెరుగుతున్న ఒత్తిళ్లను తట్టుకో లేక మూకుమ్మడిగా వైన్ షాపులు మూసి వేయాలని తీర్మానించారు. ఎక్కడి స్టాక్ అక్కడే వదిలేసి మూసి వేసిన షాపుల తాళాలను అనకాపల్లి లోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫీసులో అప్పగించి నిరసన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అన్నీ నెరవేరుస్తున్నామని చెబున్న ప్రభుత్వం%ౌ% ఖజానాకు ఆదాయం తెచ్చిపెడుతున్న తమకు మాత్రం అన్యాయం చేస్తోందనేది వ్యాపారులు వాదన.వ్యాపారుల నిర్ణయంతో ఎక్సైజ్ అధికారులు ఖంగుతిన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని తాళాలు తిరిగి అందజేశారు. ఈ నెలాఖరు వరకు వేచి చూస్తామని అప్పటికీ సానుకూల నిర్ణయం వెలువడకపోతే శాశ్వతంగా షాపులు మూసి వేస్తామని ప్రకటించారు. 2026 సెప్టెంబరు 30 వరకు అమలులో ఉన్న వ్యాపార కాల వ్యవధితో మద్యం షాపులకు టెండర్లు నిర్వహించింది ఎక్సైజ్ శాఖ. ఏడాది దాటిన తరువాత లైసెన్స్ ఫీజు పది శాతం పెరుగుతుంది. జిల్లాలో 136 మద్యం దుకాణాల ఏర్పాటు అయ్యాయి. వీటిలో అనకాపల్లి టౌన్ లో 12, అనకాపల్లి మండలంలో 5, పరవాడలో 11, అచ్యుతాపురంలో 9, మునగపాకలో 4, కశింకోటలో 6, సబ్బవరంలో 8, నర్సీపట్నం మునిసిపాలిటీలో 7, నర్సీపట్నం మండలంలో 3, రోలుగుంటలో 3, కోటవురట్లలో 4, మాకవరపాలెంలో 4, నాతవరంలో 4, గొలుగొండలో 4, ఎలమంచిలి మునిసిపాలిటీలో 4, ఎలమంచిలి మండలంలో 3, రాంబిల్లిలో 4, చోడవరంలో 8, కె.కోటపాడులో 5, దేవరాపల్లిలో 4, బుచ్చెయ్యపేటలో 5, పాయకరావుపేటలో 6, నక్కపల్లిలో 5, ఎస్.రాయవరంలో 7, మాడుగులలో 5, చీడికాడలో 3, రావికమతం మండలంలో 5 లిక్కర్ షాపులు ఉన్నాయి.వీటికి అనుబంధంగా పర్మిట్ రూమ్ లు ఓపెన్ చేయాలని ఒత్తిళ్లు వస్తున్నాయని.. ఏడున్నర లక్షలు కట్టడం అంటే ప్రస్తుతం వున్న భారం రెట్టింపు అవ్వడం తప్ప లాభాలు ఉండవు అనేది వ్యాపారులు వెర్షన్. బార్ పాలసీ అమలు చేయడానికే ఆపసోపాలు పడ్డ అబ్కారీ అధికారులను వైన్ షాప్ నిర్వాహకుల నిరసన మరింత కలవరపాటు కల్గిస్తోంది. ఈ వ్యవహారంపై స్పందించేందుకు అధికారులు ఇష్టపడటం లేదు. పర్మిట్ రూమ్ ల కోసం ఒత్తిళ్లు అనేది ప్రచారం మాత్రమేనని చెప్పుకువస్తున్నారు.

# రామ్‌గోపాల్‌వర్మపై కేసు

● రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఫిర్యాదు
● హిందూ దేవుళ్లను దూషించినట్లు ఆరోపణలు
● 'యువతను పెడదోవ పట్టించేలా వ్యాఖ్యలు
● తెలుగు రాష్ట్రాల నుంచి రాంగోపాల్ వర్మను తరిమికొట్టాలి'



అమరావతి : సినీ దర్శకుడు రాంగోపా ల్వర్మపై రాజ మహేం ద్రవరం మూడో పట్టణ పోలీసు ్టేషన్లో కేసు నమోదైంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో యువతను పెడదోవ పట్టించేలా అతని వ్యాఖ్యలు ఉన్నాయంటూ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు రాంగోపాల్వర్మతో పాటు, ఓ వ్యాఖ్యాతపై కేసు నమోదు చేశారు.సినీ దర్శకుడు రామ్గోపాల్వర్మ, యాంకర్ స్వప్నపై రాజమహేంద్రవరం త్రీటౌన్ పోలీస్స్టేషన్లో కేసు నమోదైంది. ఓ సోషల్ మీడియా ఛానల్ ఇంటర్వ్యూలో హిందూ ఇతిహాసాలు, దేవుళ్లు, భారతీయ సైన్యం, ఆంధ్రులను రామ్గోపాల్ వర్మ దూషించినట్లు వారిపై కేసు నమోదు చేశారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, న్యాయవాది మేడా శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు రామ్గోపాల్వర్మ, యాంకర్ స్వప్నపై కేసు నమోదైంది. ఇంటర్వ్యూలో యాంకర్ స్వప్న ఉద్దేశపూర్వకంగానే వివాదాస్పద ప్రశ్నలు అడిగారని ఫిర్యాదులో మేడా శ్రీనివాస్ పేర్కొన్నారు. వాటికి రామ్గోపాల్ వర్మ కావాలనే విద్వేషపూరితంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. వీరిద్దరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మేడా శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు రామ్గోపాల్వర్మ, స్వప్నపై రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. రాజమండ్రి త్రీ టౌన్ పోలీసులు ఆర్జీవీతో పాటు ఆ యాంకర్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇప్పటికే ఏపీ, తెలంగాణ సహా పలు ప్రాంతాల్లో వివిధ సందర్భాల్లో వివిధ అంశాలపై ఆర్జీవీపై కేసులు ఎదుర్కొన్న విషయం విదితమే.'రాంగోపాల్వర్మను అనుసరిస్తూ యువత పెడదారి పడుతున్నారు. కుటుంబ వ్యవస్థ పాడవుతుంది. రాంగోపాల్వర్మను, తెరవెనుక ఆయనకు మద్దతు తెలుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి. తెలుగు రాష్ట్రాల నుంచి రాంగోపాల్ వర్మను తరిమికొట్టాలి. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలి.' – రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు, మేడా శ్రీనివాస్ అన్నారు ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రామ్ గోపాల్ వర్మ అత్యంత వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంలో మొదట ఉంటారని పలువురు ధ్వజమెత్తుతున్నారు. ఇటీవలి కాలంలో వివిధ అంశాల్లో రాంగోపాల్వర్మపై కేసులు నమోదవుతున్న సంగతి తెలిసిందే. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ కార్యకర్త మాదిరిగా వ్యవహరించి అనేక వివాదాల విషయమై ఆయనపై కేసులు అయ్యాయి. వాటి విచారణలకు అప్పుడప్పుడూ హాజరవుతున్నారు. ఇప్పుడు మరోసారు ఇలాంటి వ్యాఖ్యలతో కేసుల పాలవుతున్నారు. గతంలోనూ ముంబైలో ఓ చెక్ బౌన్స్ కేసులో రాంగోపాల్వర్మకు జైలుశిక్ష పడింది. అయితే వారితో రాజీకి వచ్చి ఆ కేసు నుంచి బయటపడ్డారు.

## 13 ఏళ్లయినా ఆచూకీ తెలుసుకోలేకపోయారా?..

● కుమార్తె బతికుందో లేదో తెలియకుంటే తల్లిదండ్రులు వేదన ఎలా ఉంటుందో తెలుసా?.. ● ఓ వివాహిత అదృశ్యం కేసులో పోలీసులపై హైకోర్టు ఆగ్రహం..



అమరావతి : కొన్ని కేసుల్లో సత్వర న్యాయం దొరికినా.. మరికొన్ని కేసుల్లో మాత్రం.. ఏళ్లు గడిచినా ఫలితం లేకుండా పోతుంది.. అయితే, పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులపై ఓ వివాహిత అదృశ్యంపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.. ఓ వివాహిత 13 ఏళ్ల క్రితం అదృశ్యమైతే ఆమె ఆచూకీని పోలీసులు ఇప్పటికీ తెలుసుకోకపోవడంపై విస్మయం వ్యక్తం చేసింది హైకోర్టు.. ఆమె బతికుందో లేదో కూడా తెలియకుంటే..? ఆ తల్లిదండ్రుల వేదన ఎలా ఉంటుందో మీకు తెలుసా? అంటూ పోలీసులను ప్రశ్నించింది హైకోర్టు.. తన కుమార్తె మిస్సింగ్ విషయంలో ఫలానా వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేసిన తండ్రి.. ఫిర్యాదు చేస్తే.. ఆ వ్యక్తులను సకాలంలో విచారించకపోవడంపై సీరియస్ అయ్యింది హైకోర్టు.. అసలు, దర్యాప్తు ఎలా చేయాలో..? ఎక్కడి నుంచి మొదలు పెట్టాలో కూడా తెలియదా? అంటూ ఫైర్ అయ్యింది.. అయితే, వ్యక్తుల మిస్సింగ్ కేసుల్లో ప్రతీ క్షణం కీలకమని పేర్కొంది హైకోర్టు.. ఘటన జరిగిన మొదట్లోనే ఫిర్యాదు చేస్తే.. ఆ తర్వాత ఎప్పుడో అనుమానితులను ప్రశ్నిస్తే ప్రయోజనం ఏంటి? అని ప్రశ్నించింది.. దర్యాప్తు విషయంలో ఏ మాత్రం మేం సంతృప్తికరంగా లేమంది హైకోర్టు.. ఈ కేసులో పురోగతిపై నివేదికను తమ ముందుంచాలని పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ, కొవ్వూరు డీఎస్పీ, తాడేపల్లిగూడెం ఎస్ఐలను ఆదేశించింది హైకోర్టు.. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. అయితే, పశ్చిమ గోదారి జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాళెం గ్రామానికి చెందిన బండారు ప్రకాశ్రావుకు కుమార్తె మంగాదేవి.. ఆమెను దండగర్ర గ్రామానికి చెందిన మోహన బ్రహ్మజీ అనే వ్యక్తితో మ్యారేజ్ నిర్వహించారు.. అయితే, 2012 అక్టోబర్ 18న తన అల్లుడు బ్రహ్మజీకి ఫోన్ చేసిన ప్రకాశ్రావుకు షాకింగ్ విషయం చెప్పాడు అల్లుడు.. మీ కూతురు మంగాదేవి కనిపించడం లేదని చెప్పాడు.. దీంతో, గబరాపడిన ప్రకాశరావు అదే రోజున తాడేపల్లిగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.. దీంతో, మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తును మాత్రం మూలనపడేశారు.. ఎన్నిసార్లు పోలీసులను సంప్రదించినా ఉపయోగం లేకపోవడంతో.. 2017లో హైకోర్టును ఆశ్రయించారు ప్రకాశ్రావు. అప్పటి నుంచి హైకోర్టులో ప్రకాశ్రావు పిటిషన్పై విచారణ జరుగుతూనే ఉంది.. తాజాగా, ఈ పిటిషన్ న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ ముందు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా మంగాదేవి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేయడం మినహా 2012 నుంచి ఏమీ చేయలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఈ కేసులో పోలీసులు సాగించిన దర్యాప్తు తీరుపై అసహనం వ్యక్తం చేసింది హైకోర్టు.. అనుమానితుల్లో ఉన్న మిస్సింగ్ అయిన మహిళ భర్తను ఫిర్యాదు ఇచ్చిన ఐదేళ్ల తరువాత విచారించడంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు న్యాయమూర్తి.. రైల్వేస్టేషన్లలో, ఈసేవా కేంద్రాల్లో వెతికామంటూ కలర్ ఫోటోలు వేస్తే ఏ ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. ఈ కేసులో పురోగతితో స్థాయీ నివేదికను తమ ముందుంచాలని పోలీసులను ఆదేశిస్తూ.. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది ఏపీ హైకోర్టు.

## నకిలీ లిక్కర్ కేసులో పెను సంచలనం..

### జోగి రమేశ్, ఏ1 జనార్ధన్ రావు ఫొటోలు వైరల్



అమరావతి : నకిలీ లిక్కర్ కేసు లో పెను సంచలనం నమోదు చేసుకుంది. ఈ కేసు నిందితుడు ఏ1 నిందితుడు జనార్ధన్ రావు తో మాజీ మంత్రి జోగి రమేశ్( దిగిన ఫొటోలు వైరల్ అయ్యాయి. అలాగే తంబాలపల్లికి చెందిన మరో నిందితుడు జయచంద్రారెడ్డితో లింకులు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారంపై మాజీ మంత్రి జోగి రమేశ్ క్లారిటీ ఇచ్చారు. ఓ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన... జనార్ధన్ రావు తనకు పరిచయస్తుడని తెలిపారు. జయచంద్రారెడ్డి ఎవరో తనకు తెలియదన్నారు. తమ వీధిలో జనార్ధన్ రావు తాత చిల్లర కొట్టు ఉండేదని, అలా తమకు తెలుసన్నారు. జనార్ధన్ రావు, జయచంద్రారెడ్డి తన క్లాస్ మేట్స్ కాదని, అది ప్రచారం మాత్రమేనన్నారు. ఎలాంటి లై డిటెక్టర్ టెస్టుకైనా తాను సిద్ధమేనని చెప్పారు. నకిలీ మద్యం కుంభకోణం రాజకీయం కాదని తెలిపారు.అయితే ఈ నకిలీ మద్యం తయారీ వెనుక వైసీపీ మాజీ మంత్రి జోగి రమేశ్ ఉన్నారని కేసు విచారణలో నిందితుడు జనార్ధన్ రావు తెలిపారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చేందుకే జోగి రమేశ్ కుట్ర చేశారని తెలిపారు. జోగి రమేశ్, జయచంద్రారెడ్డి స్నేహితులమని జనార్ధన్ రావు చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో మాజీ మంత్రి జోగి రమేశ్ మీడియా ముందుకు వచ్చారు. జనార్ధన్ రావు పరిచయస్తుడు మాత్రమేనని, జయచంద్రారెడ్డి తనకు తెలియదని తెలిపారు.

# కాలుష్య నివారణ దిశలో భారత్-జపాన్ బంధం!

భారతదేశం – జపాన్ల మధ్య వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఒక చారిత్రక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రధానంగా ఉమ్మడి క్రెడిటింగ్ మెకానిజంపై దృష్టి సారిస్తుంది. దీని ప్రకారం, జపాన్ దేశంలోని కంపెనీలు భారతదేశంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు లేదా తొలగించేందుకు చేపట్టే ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా తగ్గించబడిన కార్బన్ ఉద్గారాలు రెండు దేశాల మధ్య సమానంగా పంచుకునే కార్బన్ క్రెడిట్లుగా లెక్కించబడతాయి. ఈ క్రెడిట్లను రెండు దేశాలూ తమ జాతీయ ఉద్గార తగ్గింపు లక్ష్యాలను చేరుకోవడానికి ఉపయోగించుకుంటాయి. వాతావరణ మార్పులకు ప్రధాన కారణమైన కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను విడుదల చేయడంలో ప్రపంచ దేశాలు వేర్వేరు స్థానాల్లో ఉన్నాయి. ఈ ఉద్గారాలు ప్రధానంగా బొగ్గు, చమురు మరియు సహజ వాయువు వంటి శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా ఉత్పత్తి అవుతాయి. ప్రపంచ ఉద్గారాలలో అగ్రస్థానంలో ఉన్న దేశాలపై దృష్టిసారిస్తే, ఆర్థికంగా, పారిశ్రామికంగా బలంగా ఉన్న కొన్ని దేశాలు మొత్తం ప్రపంచ వాతావరణాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఈ జాబితాలో ప్రతి సంవత్సరం చైనా అగ్రస్థానం లో నిలుస్తోంది. ప్రపంచంలోని మొత్తం ఉద్గారాలలో చైనా వాటా దాదాపు 25 శాతం నుండి 30 శాతం వరకు ఉంటుంది. బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి మరియు వేగవంతమైన పారిశ్రామికీకరణ చైనాలో ఈ స్థాయి ఉద్గారాలకు ప్రధాన కారణాలు. చైనా తర్వాత, యునైటెడ్ స్టేట్స్ (అమెరికా) రెండవ స్థానంలో నిలుస్తోంది. మొత్తం ఉద్గారాలు చైనా కంటే తక్కువగా ఉన్నప్పటికీ, అమెరికన్లు తలసరి ఉద్గారాల విషయంలో చాలా ముందు న్నారు. అంటే, ఆ దేశంలో ఒక్కొక్క పౌరుడు సగటున ప్రపంచ సగటు కంటే ఎక్కువ ను విడుదల చేస్తున్నాడు. మూడవ స్థానంలో యూరోపియన్ యూనియన్ ఉంది. 27 దేశాల ఈ కూటమి చారిత్రక పారిశ్రామికీకరణ మరియు అధిక వినియోగం కారణంగా భారీ ఉద్గారాలను కలిగి ఉన్నప్పటికీ, ఇటీవల వాటిని తగ్గించుకోవడానికి కఠినమైన విధానాలను అమలు చేస్తోంది. ఈ అగ్రస్థానంలోని దేశాలు ప్రపంచ ఉద్గారాలలో సగానికి పైగా విడుదల చేస్తున్నాయి. ప్రపంచ కార్బన్ ఉద్గారాల జాబితాలో భారతదేశం సాధారణంగా మూడవ లేదా నాల్గవ స్థానంలో నిలుస్తుంది. అనేక నివేదికలు భారతదేశాన్ని ప్రస్తుతం నాలుగో స్థానంలో చూపుతున్నాయి (చైనా, అమెరికా, మరియు యూరోపియన్ యూనియన్ తర్వాత). భారతదేశం మొత్తం కార్బన్ ఉద్గారాలలో నాలుగవ స్థానంలో ఉన్నప్పటికీ, దాని తలసరి ఉద్గారాలు మాత్రం చాలా తక్కువగా ఉన్నాయి. భారతదేశంలో ఒక వ్యక్తి విడుదల చేసే పరిమాణం, చైనా లేదా అమెరికా పౌరుల ఉద్గారాల కంటే చాలా తక్కువ. భారతదేశంలో పెద్ద జనాభా ఉన్నప్పటికీ, సగటు జీవన విధానం మరియు పారిశ్రామిక వినియోగం తక్కువగా ఉండటమే దీనికి కారణం. ఈ తక్కువ తలసరి ఉద్గారాల లెక్క, పర్యావరణ బాధ్యతలను చర్చించేటప్పుడు అభివృద్ధి చెందిన దేశాలపై మరింత ఒత్తిడి తీసుకురావడానికి భారతదేశం యొక్క వాదనకు బలాన్ని ఇస్తుంది. ఈ ఒప్పందంలో జపాన్ పాత్ర కేవలం కార్బన్ క్రెడిట్లను పొందడం మాత్రమే కాదు, భారతదేశంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించే సౌకర్యాల నిర్మాణంలో భారీగా పెట్టుబడులు పెట్టడం. జపాన్లోని ప్రైవేట్ రంగ సంస్థలు భారతీయ కంపెనీలతో కలిసి గ్రీన్ ప్రాజెక్టులలో పెట్టుబడి పెడతాయి. ఈ ప్రాజెక్టులలో ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన వనరులు (సౌర మరియు పవన విద్యుత్), శక్తి సామర్థ్యాన్ని మెరుగుపరిచే సాంకేతికతలు, పారిశ్రామిక ప్రక్రియలలో ఉద్గారాలను తగ్గించే ఆధునిక యంత్రాల ఏర్పాటు వంటివి ఉంటాయి. ఉదాహరణకు, పరిశ్రమలు మరియు భవనాలలో శక్తి వినియోగాన్ని తగ్గించే అధిక సామర్థ్యం గల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలు లేదా ఎల్ఈడీ లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి జపాన్ నిధులు సమకూరుస్తుంది. దీని ద్వారా భారతదేశం తన మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి జపాన్ నుంచి కీలకమైన సాంకేతిక సహాయం మరియు పెట్టుబడిని పొందుతుంది. ఈ ఎఫ్డీఐ మరియు సాంకేతిక బదిలీ కారణంగా భారతదేశానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. మొదటిది, స్వచ్ఛమైన సాంకేతికత ద్వారా కార్బన్ ఉద్గారాల తగ్గింపు వేగవంతమవుతుంది. తద్వారా పర్యావరణ లక్ష్యాలను చేరుకోవడంలో ఇది సహాయపడుతుంది. రెండవది, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు మరియు ఉత్పాదక సౌకర్యాల ఏర్పాటు వల్ల దేశంలో కొత్త ఉద్యోగావకాశాలు సృష్టించబడతాయి. మూడవది, జపాన్ యొక్క అధునాతన, శక్తి సామర్థ్యం గల సాంకేతికత భారత పరిశ్రమలలోకి ప్రవేశించడం వల్ల ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి మరియు ప్రపంచ మార్కెట్లో పోటీ పడగలిగే సామర్థ్యం పెరుగుతుంది. మొత్తానికి, ఈ ఒప్పందం భారతదేశానికి కేవలం ఆర్థిక సహాయాన్ని మాత్రమే కాకుండా, పర్యావరణ మరియు ఆర్థిక స్థిరత్వానికి అవసరమైన నైపుణ్యం మరియు సాంకేతిక బలాన్ని కూడా అందిస్తుంది. ఈ సహకారం భారతదేశం తన 'నికర జీరో' లక్ష్యాన్ని చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావించవచ్చు. చైనా లేదా అమెరికా వంటి దేశాలతో పోలిస్తే, జపాన్ నుండి భారతదేశానికి వచ్చే సహాయం యొక్క స్వభావం చాలా భిన్నంగా ఉంటుంది. అమెరికా లేదా ఇతర అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థిక సహాయం లేదా రుణాల రూపంలో అందించే సహాయం తరచుగా పరిమితులు లేదా కఠినమైన షరతులు కలిగి ఉంటుంది. ఈ దేశాలు ఉద్గారాలను తగ్గించడానికి భారతదేశంపై ఒత్తిడి పెట్టినా, అధునాతన, ఖరీదైన సాంకేతికతను సులభంగా బదిలీ చేయవు. దీనికి విరుద్ధంగా, జపాన్ ఒప్పందం పునరుత్పాదక ఇంధన రంగంలో మరియు శక్తి సామర్థ్యాన్ని పెంచడంలో తక్షణ సాంకేతికతను తీసుకొస్తుంది. ఉదాహరణకు, పారిశ్రామిక సామర్థ్యాన్ని పెంచే అత్యంత అధునాతన యంత్రాలు, మరియు కాలుష్యాన్ని తగ్గించే పరికరాలను జపాన్ కంపెనీలు నేరుగా భారతదేశంలో ఏర్పాటు చేస్తాయి. ఈ విధంగా, భారతదేశం షరతులు లేని పెట్టుబడి మరియు అత్యాధునిక నైపుణ్యం రెండింటినీ ఒకేసారి పొందుతుంది. జపాన్ వంటి సాంకేతికంగా బలమైన దేశంతో ఈ రకమైన సహకారం కలిగి ఉండటం అంతర్జాతీయ వేదికలపై భారతదేశం యొక్క స్థానాన్ని బలపరుస్తుంది. పర్యావరణ పరిరక్షణలో భారతదేశం కేవలం మాటలు చెప్పడం లేదని, నిజమైన చర్యలు తీసుకుంటోందని ఈ ఒప్పందం నిరూపిస్తుంది. చైనా మరియు అమెరికాల మధ్య కొనసాగుతున్న రాజకీయపరమైన ఉద్గారాల ఘర్షణల మధ్య, భారతదేశం సామరస్యపూర్వక సహకారాన్ని ప్రదర్శిస్తుంది. ఈ ఒప్పందం కేవలం కార్బన్ ఉద్గారాల తగ్గింపునకు మాత్రమే కాక, అంతర్జాతీయ సంబంధాలలో భారతదేశం యొక్క స్వతంత్ర, నిర్మాణాత్మక విధానానికి కూడా ఒక పటిష్టమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఇది భారతదేశానికి ఆర్థిక భద్రత మరియు పర్యావరణ గౌరవాన్ని ఏకకాలంలో అందిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశంగా, భారతదేశం తన పౌరుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి మరియు వేగంగా ఆర్థిక వృద్ధి సాధించడానికి శక్తిని వినియోగించాల్సిన అవసరం ఉంది. అందుకే ప్రపంచ దేశాలు, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు, భారతదేశం వంటి దేశాలకు తమ వంతుగా ఆర్థిక మరియు సాంకేతిక సహాయం అందించాల్సిన బాధ్యత ఉందని ఐక్యరాజ్యసమితి వేదికల్లో తరచుగా చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే, భారతదేశం కూడా తన వంతుగా 2070 నాటికి 'నికర జీరో' లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రకటించింది. ఈ లక్ష్య సాధన కోసం భారతదేశం సోలార్ మరియు పవన విద్యుత్ల వంటి పునరుత్పాదక ఇంధన రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. జపాన్తో ఇటీవల కుదిరిన కార్బన్ క్రెడిట్స్ ఒప్పందం వంటి అంతర్జాతీయ సహకారాలు భారతదేశానికి ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో ముఖ్యమైన మద్దతు ఇస్తాయి. ఈ రకమైన భాగస్వామ్యాలు ప్రపంచంలో అధిక ఉద్గారాలు విడుదల చేస్తున్న దేశాలపై పర్యావరణ బాధ్యతలను పంచుకోవడానికి మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలకు తక్కువ-కార్బన్ మార్గంలో ఎదగడానికి సాంకేతిక సహాయం అందించడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తాయి. ఈ అంతర్జాతీయ సహకారం వల్ల ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదలను పరిమితం చేయాలనే లక్ష్యం నెరవేరుతుంది.

# బంగారం నిల్వలు సరే .. ఎఫ్‌డిఐ వృద్ధి మాటేమిటి?

**● ఆర్‌బిఐ చెంత పసిడి నిల్వల విలువ 100 బిలియన్ డాలర్ల పైమాటే ● వ్యూహాత్మకంగా బంగారాన్ని కొనుగోలు చేసిన రిజర్వు బ్యాంక్ ● దేశంలో ఆశించిన స్థాయిలో కనిపించని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ● తక్షణంగా పెట్టుబడిదారుల ఉత్సాహానికి ప్రోత్సాహం అత్యవసరం**



**తేజస్విని**
**హైదరాబాద్**

భారతదేశ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఉన్న పసిడి నిల్వల విలువ 100 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించింది. అదే సమయంలో, దేశం యొక్క మొత్తం విదేశీ మారక నిల్వలు దాదాపుగా 697.784 బిలియన్ డాలర్లుకి తగ్గాయి. స్వర్ణం మొత్తం మారక నిల్వలలో దాదాపుగా 14.7% వాటాను కలిగి ఉంది. ఇది 1996%-%97 తర్వాత అత్యధిక శాతం. అంతర్జాతీయంగా పసిడి ధరలు పెరగడం, ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారాన్ని కొనడం వంటి కారణాల వల్ల ఈ నిల్వల విలువ పెరిగింది. ఇది దేశ ఆర్థిక సుస్థిరతకు మంచి సంకేతం. అయితే, ఈ సానుకూల పరిణామానికి విరుద్ధంగా, దేశంలోకి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మొత్తం విలువలో ఆశించిన పెరుగుదల కనిపించకపోవడం ఆర్థిక రంగ నిపుణులను ఆలోచింపజేస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో మాత్రం పెద్దగా మార్పు కనిపించలేదు. గత ఆర్థిక సంవత్సరంలో దేశం సుమారు 71 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులను ఆకర్షించింది. ఈ సంవత్సరం అది 81 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇందులో ఎక్విటీ రూపంలో వచ్చిన పెట్టుబడులు సుమా రు 50 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అయితే నికర విదేశీ పెట్టుబడులు మాత్రం తీవ్రమైన తగ్గుదల చూపాయి. గత ఏడాది పోల్చితే ఈ ఏడాది నికర పెట్టుబడి ప్రవాహం దాదాపు 96 శాతం తగ్గి కేవలం 353 మిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది ఇటీవలి సంవత్సరాలలో కనిష్ఠ స్థాయిగా గుర్తించబ డింది. ఈ పరిస్థితి ద్వారా స్పష్టమవుతున్నది ఏమిటంటే, దేశం వద్ద ఉన్న ఆర్థిక భద్రత బంగారం రూపంలో పెరుగుతున్నప్పటికీ, పెట్టుబడుల ప్రవాహం మాత్రం తగ్గుముఖం పట్టింది. బంగారం విలువ పెరగడం భారత ఆర్థిక స్థిరత్వానికి ఒక రక్షణా గోడగా ఉన్నా, అది దేశంలో పెట్టుబడిదారుల నమ్మకాన్ని లేదా పెట్టుబడి ఉత్సాహాన్ని తక్షణంగా పెంచలేకపోతున్నది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ యొక్క బలాన్ని సూచించే రెండు కీలకమైన అంశాలు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మరియు మొత్తం విదేశీ మారక ద్రవ్య నిల్వలు. ఎఫ్డీఐ అనేది దీర్ఘకాలిక వృద్ధికి, ఉద్యోగ కల్పనకు మరియు కొత్త సాంకేతికతకు అత్యంత అవసరం. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, అత్యంత ఇటీవలి ఆర్థిక సంవత్సరం (2024%-%25)లో భారతదేశం స్థూల ఎఫ్డీఐ ప్రవాహంగా దాదాపు %వి%81.04 బిలియన్ డాలర్లను ఆకర్షించింది. గత దశాబ్దంలో పెట్టుబడులకు అనుకూలమైన విధానాల ఫలితంగా ఈ పెరుగుదల కనిపించింది. అయితే, మొత్తం స్థూల ప్రవాహం గణనీయంగా ఉన్నప్పటికీ, ఇటీవల నికర ఎఫ్డీఐ (అంటే, దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడిలో నుంచి, విదేశీ కంపెనీలు తిరిగి తీసుకుపోయిన డబ్బును తీసివేయగా మిగిలినది) కొంత నెమ్మదించింది. విదేశీ సంస్థలు తమ పెట్టుబడులను తిరిగి తీసుకోవడం పెరగడం దీనికి ప్రధాన కారణం. ఇది మార్కెట్ పరిపక్వతను సూచిస్తున్నప్పటికీ, ఎఫ్డీఐ పెంపునకు ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతోంది. మరోవైపు, దేశ ఆర్థిక భద్రతకు ముఖ్యమైన కారకమైన విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఈ మధ్య కాలంలో రికార్డు స్థాయికి చేరుకున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించే ఈ నిల్వలు, దేశ కరెన్సీ (రూపాయి) స్థిరత్వాన్ని కాపాడటానికి మరియు అంతర్జాతీయ రుణాలను చెల్లించడానికి భరోసా ఇస్తాయి. ఈ మొత్తం నిల్వలు సుమారు 731.6 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ భారీ నిల్వల్లోని కూర్పును పరిశీలిస్తే, ఎక్కువ భాగం విదేశీ కరెన్సీ ఆస్తులు, అంటే అమెరికన్ డాలర్, యూరో వంటి ప్రధాన కరెన్సీలలో ఉంచిన సెక్యూరిటీలు మరియు డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. నిల్వల్లో రెండవ అతి పెద్ద భాగం బంగారం నిల్వలు. అత్యంత ఇటీవలి అంచనాల ప్రకారం, ఈ బంగారం నిల్వల విలువ దాదాపు %వి%92.4 బిలియన్ డాలర్లుగా ఉంది. బంగారం విలువ పెరగడం అనేది మొత్తం నిల్వల విలువ పెరుగుదలకు దోహదపడింది. ఈ పెరుగుతున్న బంగారం నిల్వలు, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితిని ఎదుర్కోవడానికి భారతదేశానికి బలమైన రక్షణను ఇస్తున్నాయి. మొత్తంగా చూస్తే, భారతదేశ ఆర్థిక చిత్రం ఒక సంక్లిష్టమైన స్థితిని చూపుతోంది. ఒక వైపు, బలమైన ఆర్థిక విధానాలు మరియు ప్రపంచ మార్కెట్లో విశ్వాసం కారణంగా స్థూల ఎఫ్డీఐ గణాంకాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఇది దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. అదే సమయంలో, భారీగా పెరుగుతున్న విదేశీ మారక ద్రవ్య నిల్వలు, ముఖ్యంగా బంగారం నిల్వల విలువ, బాహ్య పరంగా భారతదేశం యొక్క స్థితిని మరింత పటిష్టం చేస్తున్నాయి. అయితే, వృద్ధి వేగాన్ని స్థిరంగా ఉంచడానికి మరియు ఉద్యోగ కల్పనను కొనసాగించడానికి, స్థూల పెట్టుబడితో పాటు నికర ఎఫ్డీఐని కూడా గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ %వి%92.4 బిలియన్ డాలర్ల విలువైన బంగారం ఇచ్చిన భద్రతను ఒక సాధనంగా ఉపయోగించుకొని, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు అనుకూలమైన సంకేతాలు పంపి, మరింత ఉత్పాదక ఎఫ్డీఐని ఆకర్షించడంపై దృష్టి పెట్టాలి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అస్థిరత, వాణిజ్య విధానాల మార్పులు, మరియు అంతర్జాతీయ మార్కెట్ ఒత్తిళ్లు కూడా విదేశీ పెట్టుబడులపై ప్రభావం చూపుతున్నాయి. మరోవైపు, దేశీయంగా ఉన్న పెట్టుబడి విధానాలు, న్యాయ వ్యవస్థ స్థిరత్వం, పరిశ్రమల వాతావరణం వంటి అంశాలు కూడా పెట్టుబడుల నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులను పరిగణలోకి తీసుకుని, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి కొన్ని ముఖ్యమైన మార్పులు అవసరం. ముందుగా, క్రిప్టోకరెన్సీ వ్యవహారాలను సులభతరం చేయాలి. ఇప్పటి నియమాలు చాలా కఠినంగా ఉన్నందున, వ్యాపారాలు చేయడంలో సవాళ్లు ఉన్నాయి. ఈ నియమాలను సరళతరం చేసి, వ్యాపార సౌకర్యాలు కల్పిస్తే, కొత్త పెట్టుబడులు రావడం సులభం అవుతుంది. దీని ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త అవకాశాలు ఏర్పడతాయి.

రెండవ ముఖ్య మార్పు, విదేశీ భారతీయుల ఖాతాల కాల పరిమితిని తగ్గించడం. ప్రస్తుతం ఎన్ ఆర్ ఐ లు తమ ఖాతాలను 180 రోజుల పాటు మాత్రమే నిర్వహించగలరు. దీన్ని 60%-%90 రోజుల్లో చేయగలిగేలా మార్చితే, విదేశీ భారతీయులు వేగంగా, సులభంగా తమ పెట్టుబడులు అమర్చగలుగుతారు. ఈ మార్పు కూడా దేశంలో పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఈ రెండు మార్పులు తీసుకుంటే, దేశంలో పెట్టుబడి వాతావరణం మరింత ఆకర్షణీయంగా మారుతుంది. క్రిప్టో వ్యవహారాలను సులభతరం చేయడం మరియు విదేశీ భారతీయుల ఖాతాల వ్యవధిని తగ్గించడం ద్వారా కొత్త వ్యాపారాలు, పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి పెరుగుతుంది. ఈ చర్యలు త్వరగా అమలులోకి వస్తే, దేశం పెట్టుబడిదారుల కోసం విశ్వసనీయ మరియు సౌకర్యవంతమైన స్థలంగా మారుతుంది.

ఇప్పుడు భారతదేశ ఆర్థిక పరిస్థితులను మరింత బలపరిచడానికి, కొన్ని ధోరణులను తీసుకోవడం అవసరం. ఇటీవల, కొన్ని ప్రముఖ భారత మిలియనర్లు తమ పౌరసత్వాన్ని వదిలేస్తూ విదేశాలకు వెళ్తున్నారు. ఇది దేశ ఆర్థికానికి నష్టాన్ని



కలిగించవచ్చు, ఎందుకంటే వారు పెట్టుబడులు, వ్యాపారాలు, మరియు కొత్త అవకాశాలను కూడా తమతో తీసుకెళ్తారు. కాబట్టి, ప్రభుత్వం ఈ మిలియనర్లను దేశంలోనే కొనసాగించేందుకు ప్రోత్సహించాలి. తగిన సౌకర్యాలు, పెట్టుబడి అవకాశాలు, సులభమైన విధానాలు కల్పించడం ద్వారా వారు భారతదేశంలో ఉంటూ వ్యాపారం కొనసాగించడానికి ప్రేరణ ఇవ్వాలి. ఇది ఆర్థిక వృద్ధిని వేగవంతం చేస్తుంది, కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది మరియు పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచుతుంది.

ఇలాంటి చర్యలతో, భారతదేశం లోపల ఉన్న సంపత్తి దేశంలోనే ఆర్థిక వ్యవస్థను బలపరిచి, విదేశాలకు వెళ్ళే ధోరణిని తగ్గించవచ్చు. మిలియనర్లు దేశంలో ఉండటం వల్ల పెట్టుబడులు, పరిశ్రమలు, ఆర్థిక అవకాశాలు మరియు వ్యాపార నైపుణ్యాలు కూడా దేశంలోనే అభివృద్ధి చెందుతాయి. కాబట్టి, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, ఈ ధనికులను భారత్లోనే కొనసాగించడానికి ప్రోత్సహించాలి.

భారతదేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలపరచడానికి, గతంలో మన్మోహన్ సింగ్ మరియు పివి నరసింహారావు నేతృత్వంలో తీసుకున్న ఆర్థిక పునర్వ్యవస్థాపనలను మళ్లీ అమలు చేయడం అవసరం. ఆ పునర్వ్యవస్థాపన 1991లో దేశం ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభ సమయంలో అత్యంత ముఖ్యమైనది. విదేశీ పెట్టుబడులకు సౌకర్యాలు కల్పించడం, రూపాయిని ఇతర దేశ కరెన్సీలతో అనుకూలంగా మార్చడం, పరిశ్రమలకు కొత్త అవకాశాలు ఇవ్వడం, పన్ను విధానాలను సరళతరం చేయడం వంటి చర్యలు ఇందులో ప్రధానంగా ఉన్నాయి. ఈ మార్పులు దేశ ఆర్థిక వ్యవస్థను బలపర్చడమే కాకుండా, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల వృద్ధికి దోహదపడ్డాయి.

ప్రస్తుత పరిస్థితులను పరిగణించాలి. బంగారం నిల్వలు పెరిగినా, విదేశీ పెట్టుబడుల ప్రవాహం తగినంతగా లేదు. కొంతమంది ధనికులు పౌరసత్వాన్ని వదిలి విదేశాలకు వెళ్ళిపోతున్నారు. ఇలాంటి సందర్భాల్లో పాత ఆర్థిక పునర్వ్యవస్థాపనలను ఆధారంగా తీసుకొని, సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా సవరించాలి. కొత్త విధానాలు పెట్టుబడిదారులకు సౌకర్యాలు కల్పించడం, విదేశీ భారతీయులు త్వరగా తమ పెట్టుబడులు చేయగలిగే విధంగా ఖాతా వ్యవస్థను సులభతరం చేయడం, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయడం వంటి అంశాలను కలిగి ఉండాలి. ఈ మార్పులు అమలులోకి వస్తే దేశంలో పెట్టుబడులు పెరుగుతాయి, పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి, కొత్త ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయి. అలాగే దేశం పెట్టుబడిదారుల దృష్టిలో విశ్వసనీయమైన, పెట్టుబడికి అనుకూలమైన స్థలంగా నిలుస్తుంది. పాత ఆర్థిక సంస్కరణల ప్రాతిపదికపై సమకాలీన పరిస్థితులకు అనుగుణమైన కొత్త విధానాలను రూపొందించడం, దేశ ఆర్థిక శక్తిని మరింత బలపరుస్తుంది.

ప్రస్తుతం పాకిస్తాన్ క్రిప్టో వ్యవహారాల్లో తక్కువకాలంలోనే ముందడుగు వేస్తోంది. అక్కడ ప్రభుత్వం క్రిప్టో పరిశ్రమను నియంత్రించడానికి ప్రత్యేకంగా క్రిప్టో కౌన్సిల్ని ఏర్పాటు చేసింది. ఈ కౌన్సిల్ క్రిప్టో వ్యాపారాలను పర్యవేక్షించడం, పెట్టుబడిదారులకు సౌకర్యాలను ఇవ్వడం, నూతన విధానాలను రూపొందించడం వంటి పనులు నిర్వర్తిస్తుంది. పాకిస్తాన్ ఈ విధంగా క్రిప్టో రంగంలో పెట్టుబడులు మరియు వ్యాపార అవకాశాలను పెంపొందిస్తోంది. అమెరికా, యూరోప్, దక్షిణ కొరియా వంటి ఇతర దేశాలూ క్రిప్టో రంగంలో బలమైన నియంత్రణ మరియు విధానాలను రూపొందించాయి. వారు క్రిప్టో ద్వారా ఆర్థిక వ్యవస్థలో సౌలభ్యాలు, పెట్టుబడుల నూతన అవకాశాలు, టెక్నాలజీ అభివృద్ధి వంటి అంశాలను ప్రోత్సహిస్తున్నారు. దీని ఫలితంగా, ఆ దేశాల్లో కొత్త వ్యాపారాలు, పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు విస్తృతమయ్యాయి.

భారతదేశం ఈ విషయాల నుండి పాఠం తీసుకోవాలి. క్రిప్టో రంగంలో సరళమైన, సరైన నియంత్రణ విధానాలను రూపొందించడం, పెట్టుబడిదారులకు నమ్మకాన్ని ఇవ్వడం, వ్యాపార సౌకర్యాలను పెంపొందించడం ద్వారా విదేశీ మరియు దేశీయ పెట్టుబడులు బలంగా రావచ్చు. పాకిస్తాన్, అమెరికా వంటి దేశాల అనుభవం చూపించేది ఏమిటంటే, క్రిప్టో రంగంలో వేగంగా మార్పులు, సులభమైన విధానాలు, నూతన అవకాశాలను కల్పించడం దేశ ఆర్థిక వృద్ధికి ఎంత ముఖ్యమో. భారతదేశం ఈ పాఠాన్ని అమలు చేస్తే, దేశంలో క్రిప్టో రంగం సమర్థవంతంగా అభివృద్ధి చెందుతుంది, కొత్త వ్యాపారాలు, పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఈ విధంగా దేశం ఆర్థికంగా బలపడే మార్గంలో ముందుకు వెళ్ళవచ్చు. భారతదేశ ఆర్థికాభివృద్ధికి సంబంధించి, కేవలం బంగారం నిల్వల పెరుగుదలను గొప్ప విజయంగా చూపించడం కంటే, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్డీఐ) మొత్తాన్ని పెంచాల్సిన ఆవశ్యకతపై భారత ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాల్సిన ప్రాధాన్యత గురించి ఇక్కడ విశ్లేషణ ఇవ్వబడింది.

బంగారం నిల్వలు పెరగడం అనేది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) యొక్క విదేశీ మారక ద్రవ్య నిల్వలకు బలమైన భద్రత మరియు స్థిరత్వాన్ని ఇస్తుందనేది వాస్తవం. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పుడు, పసిడి ధరలు పెరగడం వల్ల మొత్తం నిల్వల విలువ పెరుగుతుంది. ఇది దేశ ద్రవ్యం రూపాయి విలువలో హెచ్చుతగ్గుల నుంచి రక్షణ కల్పిస్తుంది. అయితే, బంగారం అనేది 'ఉత్పాదక ఆస్తి' కాదుబీ ఇది కేవలం విలువను నిల్వ చేసే సాధనం మాత్రమే. ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది ఒక 'బఫర్' లాంటిది తప్ప, కొత్త ఉపాధిని సృష్టించదు, సాంకేతికతను తీసుకురాదు, లేదా దేశ తయారీ సామర్థ్యాన్ని పెంచదు. కాబట్టి, ప్రభుత్వం కేవలం బంగారం నిల్వలను మాత్రమే ప్రస్తావిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని సంకేతాలు ఇవ్వడం అనేది, వ్యవస్థ ఎదుర్కొంటున్న వాస్తవ సవాళ్ల నుంచి దృష్టిని మళ్లించడమే అవుతుంది.

దీర్ఘకాలిక, సమ్మిళిత వృద్ధికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్డీఐ) అత్యంత కీలకం. ఎఫ్డీఐ అనేది కేవలం డబ్బు మాత్రమే కాదుబీ అది దేశీయంగా కొత్త పరిశ్రమలు, కర్మాగారాల స్థాపనకు, తద్వారా ఉద్యోగ కల్పనకు, ఆధునిక సాంకేతికత బదిలీకి, మరియు నిర్వహణలో కొత్త నైపుణ్యాల ప్రవేశానికి దారితీస్తుంది. ఉదాహరణకు, గత దశాబ్దంలో ఎఫ్డీఐ ప్రవాహం గణనీయంగా పెరిగినప్పటికీ, ఇటీవల కొన్ని త్రైమాసికాల్లో ఎఫ్డీఐ మందగించినట్లు వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తయారీ రంగంలో, ముఖ్యంగా 'భారత్లో తయారు చేయండి' వంటి కార్యక్రమాల లక్ష్యాలను చేరుకోవడానికి స్థిరమైన, భారీ ఎఫ్డీఐ అవసరం. ఒకవేళ మొత్తం ఎఫ్డీఐ విలువ స్థిరంగా పెరగకపోతే, దేశీయ కంపెనీలు కొత్త సాంకేతికత, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పోటీ పడలేవు. ఎఫ్డీఐ తగ్గడం అంటే, విదేశీ పెట్టుబడిదారులు భారత ఆర్థిక వ్యవస్థ యొక్క దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యంపై కొంత సందేహం వ్యక్తం చేస్తున్నారని పరోక్షంగా అర్థం చేసుకోవాలి, ఇది మొత్తం మార్కెట్ విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది.

అందువల్ల, భారత ప్రభుత్వం ఇప్పుడు బంగారం నిల్వల రికార్డులపై దృష్టి పెట్టడం తగ్గించి, ఎఫ్డీఐ ప్రవాహాన్ని పెంచడానికి తన సంస్కరణల కార్యక్రమంపై స్పష్టమైన, శక్తివంతమైన సందేశాన్ని అంతర్జాతీయ పెట్టుబడిదారులకు పంపాలి. ఇందులో విధానాల స్థిరత్వం, వ్యాపారం చేయడాన్ని మరింత సులభతరం చేసే వాతావరణాన్ని మెరుగుపరచడం, వేగవంతమైన అనుమతులు, మరియు మౌలిక వసతుల కల్పనపై అధిక పెట్టుబడులు పెట్టడం వంటివి ఉన్నాయి. ఎఫ్డీఐ అనేది తరలించడానికి కష్టమైన 'గట్టి పెట్టుబడి' కాబట్టి, ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు అత్యంత అవసరమైన స్థిరత్వం మరియు ఉత్పాదకతను అందిస్తుంది. ప్రభుత్వం ఈ రెండు అంశాల (బంగారం మరియు ఎఫ్డీఐ) మధ్య తేడాను స్పష్టంగా గుర్తిస్తూ, ఆర్థిక భద్రత కోసం బంగారాన్ని, ఆర్థిక వృద్ధి కోసం ఎఫ్డీఐ ని పెంచడానికి ఒక సమగ్ర వ్యూహాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది. లేకపోతే, విదేశీ మారక నిల్వల్లోని బంగారం మెరుపు దేశంలోకి కొత్త పెట్టుబడులు రాకపోతే ఏర్పడే నిరుద్యోగం మరియు ఉత్పత్తి స్తబ్దత అనే చీకటిని కప్పిపుచ్చలేదు.

భారత ప్రభుత్వం తన ఆర్థిక ప్రగతిని వివరించేటప్పుడు, కేవలం బంగారం నిల్వల పెరుగుదలను చూసి సంతృప్తి చెందడం సరికాదు. బంగారం అనేది కేవలం సంక్షోభాల సమయంలో దేశానికి అండగా నిలబడే ఒక ఆర్థిక రక్షణ కవచం మాత్రమే. అది దేశంలో ఉత్పాదకతను, ఉద్యోగాలను పెంచే నిజమైన ఆర్థిక ఇంజిన్ కాదు. నిజమైన ఆర్థిక స్వావలంబన, దీర్ఘకాలిక స్థిరత్వం రావాలంటే, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్డీఐ) ప్రవాహం తప్పనిసరిగా పెరుగుతూ ఉండాలి. ఎఫ్డీఐ అనేది కొత్త పరిశ్రమల స్థాపనకు, అత్యాధునిక సాంకేతికత దిగుమతికి, లక్షలాది మంది యువతకు నైపుణ్యంతో కూడిన ఉపాధిని కల్పించడానికి నేరుగా దోహదపడుతుంది.

దేశ ఆర్థిక భవిష్యత్తును బలోపేతం చేయాలనుకుంటే, ప్రభుత్వం యొక్క దృష్టి కేవలం నిల్వలను పెంచడంపై కాకుండా, దేశంలోకి వచ్చే మొత్తం ఎఫ్డీఐ విలువపై ఉండాలి. విధాన నిర్ణేతలు అంతర్జాతీయ పెట్టుబడిదారులకు నియమ నిబంధనలలో స్థిరత్వం, పారదర్శకత, మరియు సులువైన వ్యాపార వాతావరణంపై స్పష్టమైన, పునరావృత సందేశాన్ని పంపాలి. ఎఫ్డీఐలో స్థిరమైన వృద్ధి లేకపోతే, బంగారం నిల్వల పెరుగుదల తాత్కాలిక భరోసా మాత్రమే ఇస్తుంది. మన దేశం 'వికసిత భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలంటే, విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొని, వారిని దీర్ఘకాలికంగా ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించడం అత్యంత కీలకం. ఎందుకంటే, వృద్ధి యొక్క నిజమైన కొలమానం బంగారు రాశులు కాదు, దేశ యువతకు కల్పించే ఉద్యోగావకాశాలు మరియు వ్యవస్థలోకి ప్రవహించే ఉత్పాదక పెట్టుబడులే!

# సమస్య ఢిల్లీలో ఉంటే... ధర్నా హైదరాబాద్‌లో ఎందుకు?



**ఫిరోజ్ ఖాన్,**
**9640466464**

నేడు తెలంగాణ రాజకీయాలు ఒక విచిత్రమైన, కానీ అత్యంత ప్రమాదకరమైన నాటకానికి సాక్ష్యం పలికాయి. బీసీ రిజర్వేషన్ల డిమాండ్పై జరిగిన బంద్లో, ఢిల్లీని పాలిస్తున్న బీజేపీ, హైదరాబాద్ను పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీలు కలిసి పాల్గొనడం వెనుక ఉన్న రాజకీయ కుట్రను ప్రజలు గమనించాలి. ఈ రెండు పార్టీలు తమ తమ అధికార పరిధిలో సమస్యను పరిష్కరించడానికి బదులు, వీధుల్లోకి వచ్చి ఆందోళన చేయడం ప్రజలను మభ్యపెట్టే పగటి వేషం తప్ప మరొకటి కాదు. ఆర్టికల్ 340 ను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉండగా, స్థానిక జీఓలను పటిష్టంగా కాపాడాల్సిన బాధ్యత రాష్ట్రంపై ఉంది. ఈ బాధ్యతలను విస్మరించి, పాలకులే ప్రతిపక్షాలై మారిన ఈ 'ముఠా డ్రామా' కేవలం రాబోయే వోట్ల వేట కోసమే తప్ప, సామాజిక న్యాయం కోసం కాదనేది నిర్ద్వంద్వంగా స్పష్టమవుతోంది.

**వాస్తవం వర్సెస్ వాటా :** బీసీల హక్కుల పోరాటం వెనుక ఉన్న వాస్తవ సంఖ్యలను పరిశీలిస్తే, జరుగుతున్న ద్రోహం ఎంత పెద్దదో అర్థమవుతుంది. వివిధ అంచనాలు, నివేదికల ప్రకారం దేశవ్యాప్తంగా బీసీల జనాభా సుమారు 56 శాతానికి పైగా ఉంది. కానీ, వారికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యలో కేవలం 27% రిజర్వేషన్ మాత్రమే లభిస్తోంది. ఇక తెలంగాణ విషయానికి వస్తే, ప్రభుత్వం ఇటీవల జరిపిన కులగణన సర్వే ప్రకారం, ముస్లిమేతర బీసీలు 46.25%, ముస్లింలలోని బీసీలు 10.08% కలిపి మొత్తం బీసీ జనాభా 56.33% గా అధికారికంగా నిర్ధారించబడింది. ఇంత భారీ జనాభా ఉన్నా, న్యాయపరమైన అడ్డంకులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో కూడా బీసీలకు 29% రిజర్వేషన్లు మించి అమలు కావడం లేదు. ఈ జనాభా-రిజర్వేషన్ల మధ్య భారీ అంతరం అనేది పాలకవర్గాల అగ్రకుల ఆధిపత్య మనస్తత్వాన్ని, అంబేద్కర్ ఆశయాలకు జరుగుతున్న అపచారాన్ని స్పష్టం చేస్తోంది.

**చట్టపరమైన చిక్కుముడి :** బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం న్యాయం దక్కకపోవడానికి ప్రధాన సాంకేతిక అడ్డంకి సుప్రీంకోర్టు విధించిన 50% రిజర్వేషన్ల పరిమితి. న్యాయస్థానం విధించిన ఈ హద్దు కారణంగానే, తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో GO 9 ద్వారా 42% రిజర్వేషన్లు ప్రకటించినప్పటికీ, హైకోర్టు స్టే విధించాల్సి వచ్చింది. దేశంలోని ఏ రాష్ట్రం కూడా, జనాభా లెక్కలు ఉన్నప్పటికీ, ఈ 50% గోడను దాటి బీసీలకు న్యాయం చేయలేకపోతోంది. తమిళ నాడు మినహా (9వ షెడ్యూల్ ద్వారా), మిగిలిన రాష్ట్రాలన్నీ రిజర్వేషన్ల విషయంలో న్యాయస్థానాల్లో పోరాడుతూనే ఉన్నాయి. ఈ చిక్కుముడిని విప్పాలంటే, కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా 50% పరిమితిని సడలించాలి లేదా బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలి. అదిచేయకుండా, బంద్లోపాల్గొని, సమస్యను రాష్ట్ర ప్రభుత్వ మెడకు చుట్టడం కేంద్ర పాలకుల తప్పించుకునే ధోరణిని వెల్లడిస్తోంది.

**బీసీ పోరాటంపై అగ్రకుల శక్తుల దాడి!** తెలంగాణలో స్థానిక సంస్థల రిజర్వేషన్లపై అగ్రకుల సంఘాలు కోర్టు మెట్లెక్కడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందనేది బీసీ సంఘాల ప్రధాన ఆరోపణ. ఈ చర్య GO9 ను నిర్వీర్యం చేయడానికే ఉద్దేశించినప్పటికీ, బంద్లో పాల్గొంటున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ పరోక్ష సహకారాన్ని అందిస్తున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. ఒకవైపు రిజర్వేషన్లు కావాలని నినదిస్తూ, మరోవైపు తమ తమ అధికార కేంద్రాల ద్వారా అన్యాయాన్ని కొనసాగించడం రాజకీయ కపటం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, బీసీ ఐక్యతను దెబ్బతీయడానికి, సమస్యను మరింత రాజకీయం చేసి, తమ వోటు బ్యాంకులను పదిలం చేసుకోవడానికే ఈ 'బంద్' నాటకాన్ని పాలకులే ప్రోత్సహించారనేది నిస్సందేహం.

**న్యాయం దక్కేదెప్పుడు?** తెలంగాణలో జరిగిన ఈ బంద్, సామాజిక న్యాయ పోరాటాన్ని రాజకీయం చేసే పాలకుల వికృత రూపం మాత్రమే. బీసీలు తమ హక్కుల కోసం వీధుల్లోకి రావాల్సిన దుస్థితిని కల్పించిన బాధ్యత ఢిల్లీలోని, హైదరాబాద్లోని రెండు ప్రభుత్వాలదే. కేవలం బంద్తో సమస్య పరిష్కారం కాదు. 56.33% జనాభా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రాతిపదికన న్యాయం దక్కాలంటే, ఈ రాజకీయ పగటి వేషాలను ఖండించి, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించే విధంగా శాశ్వత పోరాటం చేయాలి. ఇకనైనా రాజకీయ పార్టీలు తమ 'బ్లేమ్-గేమ్' (బాధ్యతను తప్పించుకోవడానికి ప్రయత్నించే ప్రవర్తన) ను పక్కన పెట్టి, రాజ్యాంగ సవరణ దిశగా పారదర్శకంగా కృషి చేయాలి. లేనిపక్షంలో, బీసీల ఆగ్రహ జ్వాలలు ఎన్నికల్లో ఈ పాలకుల సింహాసనాలను కాల్చివేయడం ఖాయం.

# ప్రధాని మోదీ రాయలసీమ పర్యటన శుభపరిణామం!

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పేరుతో కర్నూలు సమీపంలోని నన్నూరు వద్ద ఎన్డీఏ ప్రభుత్వం గురువారం సాయింత్రం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీజీ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి వాహనం 16 నెలలుగా వేగంగా కదులుతున్నదని, ఇందులో భాగంగా ఢిల్లీ, అమరావతి రెండు కూడా అత్యంత వేగంగా అభివృద్ధివైపు పయనిస్తున్నాయని ఉటంకించారు. ఏదిఏమైన రాయలసీమ అభివృద్ధి పథంలో శరవేగంగా ముందుకు వెళ్ళాలనే ఏకైక లక్ష్యంలో భాగంగా నరేంద్ర మోదీజీ శంఖుస్థాపన చేసిన ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి, అభివృద్ధికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. ఓర్వకల్లు కోప్పర్తి పారిశ్రామిక వాడల అభివృద్ధితో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. ఆత్మ నిర్భర్ భారత్ విజన్ సాధించడంలో ఆంధ్ర కీలకంగా మారబోతుంది. నిమ్మలూరులో అడ్వాన్స్ నైట్ విజన్ ఫ్యాక్టరీ ప్రారంభించాం. ఈ ఫ్యాక్టరీ దేశ నైట్ విజన్ పరికరాలు, క్షిపణుల కోసం డ్రోన్ గార్డు వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచబోతుంది. ఇక్కడ తయారు అయ్యే సెన్సార్లు, పరికరాలు భారతదేశ రక్షణ ఎగుమతులను కొత్త ఎత్తులకు తీసుకెళ్లేందుకు దోహదపడతాయి. ఏమైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్నూలును డ్రోన్ హబ్ గా చేయాలని సంకల్పించడం సంతోషం. తద్వారా వచ్చే సాంకేతికతతో కర్నూలుతో పాటు ఆంధ్రప్రదేశ్ లో అనేక కొత్త రంగాలు అభివృద్ధి చెందుతాయి. అన్నింటికి మించి ద్వాదశ జ్యోతిర్లింగాల్లో సోమనాథ ఆలయం మొదటిదయితే, రెండోది శ్రీశైలం, సోమనాథుడు కొలువున్న గుజరాత్ భూమిపై జన్మించిన నాకు కాశీ విశ్వనాథుడికి సేవ చేసే అవకాశం లభించింది. ఇప్పుడు శ్రీశైల మల్లికార్జునుడి ఆశీస్సులు కూడా పొందాను. స్వామి దర్శనం తర్వాత ఛత్రపతి శివాజీ మహారాజ్ కేంద్రాన్ని సైతం సందర్శించి నివాళులు అర్పించాను. మహా శివభక్తులైనా అక్క మహాదేవుల్లను స్మరించుకున్నా. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, హరి సర్వోత్తమరావు లాంటి స్వాతంత్ర్య సమరయోధులకు కూడా నా నివాళులు. ఇంకా చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆత్మగౌరవానికి, గొప్ప సంస్కృతికి, సైన్స్ పరిశీలనలకు నిలయం. ఇక్కడ అభివృద్ధికి అపార అవకాశాలు వున్నాయి. ఇక్కడ యువతకు సైతం అపార శక్తి వుంది. అందుకు తగ్గట్లు ఈ ఆంధ్రప్రదేశ్ కు మా కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని మన ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోదీజీ మన ఆంధ్రకు, రాయలసీమకు పూర్తి భరోసాను ఇచ్చారు. జయ జయహో నరేంద్ర మోదీజీ, మేరా రాయలసీమ మహాన్!

– బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660

# నెస్లే ఇండియా రికార్డు స్థాయిలో అమ్మకాలు పెరుగుదల

నెస్లే ఇండియా 2025–26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి గాను అనూహ్యంగా డబుల్ డిజిట్ అమ్మకాలు నమోదు చేసింది. దేశీయ మార్కెట్‌లో అధిక వాల్యూమ్ ఆధారిత వృద్ధితో రూ. 5,411 కోట్ల రికార్డు స్థాయి అమ్మకాలు జరిగాయని సంస్థ తెలిపింది. నాలుగు ప్రధాన ఉత్పత్తి విభాగాల్లో మూడింటిలో ద్వింఅంకీయ వృద్ధి నమోదు కావడం గమనార్హం. సంస్థ నాయకుడు మనీష్ తివారీ ప్రకారం, జీఎస్టీ రేట్లలో తాజా మార్పులు వినియోగదారులకు లాభదాయకంగా ఉండి, విక్రయాల వృద్ధికి తోడ్పడే అవకాశం ఉంది.కిట్‌క్యాట్, మంచ్, మిల్కీబార్ వంటి మిఠాయిల విభాగం భారీ వాల్యూమ్ వృద్ధితో ముందంజ వేసింది. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కిట్‌క్యాట్ పంపిణీ విస్తరణ వల్ల మార్కెట్ వాటాలో పెరుగుదల కనిపించింది. పౌడర్డ్, ద్రవ పానీయ విభాగాల్లోనూ నెస్కేఫ్ ఆధిపత్యం కొనసాగుతూ, గృహ వినియోగంలో ప్రవేశాన్ని పెంచింది. మాగ్గీ నూడుల్స్ సహా రెడీమేడ్ వంట పదార్థాల విభాగంలోనూ దూసుకుపోయింది.పాల ఉత్పత్తులు, పోషకాహారం విభాగంలో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. కొన్ని విభాగాలు వృద్ధి చూపగా, మరికొన్నింటిలో ప్రదర్శన మందగించింది. అయినప్పటికీ, మెరుగవుతున్న ధోరణులు సంస్థను ఆశావహంగా ఉంచాయి. పెట్ ఫుడ్ విభాగం, ప్యూరినా ఫ్రిస్కీస్ బ్రాండ్ ద్వారా అత్యధిక టర్నోవర్ సాధించింది. కొత్త వేరియంట్లు విడుదల చేయడం ద్వారా విస్తరణకు ఊతమిచ్చింది.

ఇ-కామర్స్, ఫెస్టివల్ సీజన్ ప్రమోషన్లు, ఉత్పత్తుల ప్రారంభాలు, బ్రాండ్ బలపరిచే కార్యక్రమాల వల్ల అమ్మకాల్లో వేగం పెరిగింది. సంధానంగా మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మారేందుకు నెస్లే ఇండియా బ్రాండ్‌లలో పెట్టుబడులను పెంచాలని నిర్ణయించింది. కొత్త మాగ్గీ ఉత్పత్తుల తయారీకి గుజరాత్‌లోని ఫ్యాక్టరీలో లైన్ విస్తరణ చేయడం సంస్థ భారతదేశంలో తయారీపై నిబద్ధతను సూచిస్తుంది. మొత్తం మీద నెస్లే ఇండియా వినియోగదారుల అవసరాలకనుగుణంగా తన వ్యూహాలను మలుచుకుంటూ, భవిష్యత్తు వృద్ధికి బలంగా అడుగులు వేస్తోంది.

## తెలంగాణ, ఏపీకి యామహా దీపావళి ప్రత్యేక ఆఫర్లు




యామహా కంపెనీ తెలుగు రాష్ట్రాలలో దీపావళి సంబరాలను పురస్కరించుకొని వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ఈ పండుగ సమయంలో కొత్త బైక్ లేదా స్కూటర్ కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశం. యామహా ఆర్15 వి4 పై రూ.15,734 వరకు జీఎస్టీ లాభం మరియు రూ.6,560 వరకు బీమా లాభాలు అందించబడుతున్నాయి. ఎంటీ–15 మోడల్ పై రూ.14,964 వరకు జీఎస్టీ లాభం మరియు రూ.6,560 బీమా లాభం కలదు. అదే విధంగా ఎఫ్ జెడ్–ఎస్ పై హైబ్రిడ్ బైక్ పై రూ.12,031 వరకు జీఎస్టీ మరియు రూ.6,501 బీమా లాభాలు ఉన్నాయి. ఫాసినో 125 హైబ్రిడ్ స్కూటర్ పై రూ.8,509 వరకు జీఎస్టీ మరియు రూ.5,401 బీమా లాభం ఉంది. రేజెడ్‌ఆర్ 125 ఫై స్కూటర్ పై రూ.7,759 వరకు జీఎస్టీ లాభం మరియు రూ.3,799 వరకు ఇతర లాభాలు ఉన్నాయి. ఈ దీపావళి యామహా యొక్క ప్రీమియం మోటారుసైకిళ్లు మరియు స్కూటర్లతో ఉల్లాసంగా జరుపుకోండి. మీ నజికా యామహా డీలర్‌ను సంప్రదించి ఈ ఆఫర్లను వినియోగించుకోండి.

## వీళ్ల కోసం వాహన ప్రపంచం - మ్యూసోలో వ్రూమ్



ముంబయిలోని మ్యూజియం ఆఫ్ సొల్యూషన్స్ (మ్యూసో) "వ్రూమ్" అనే అనునిత్య ఆటోమొబైల్ అనుభవాన్ని ప్రారంభించింది, ఇది ప్రత్యేకంగా పిల్లల కోసం రూపొందించబడింది. ప్లానెట్ ఆటో భాగస్వామ్యంతో ఏర్పడిన ఈ ప్రదర్శనలో 6,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో యాంత్రిక భాగాలు, విద్యుత్ మోడల్స్, వర్చువల్ రియాలిటీ అనుభవాలు, డ్రైవింగ్ సిమ్యులేటర్లు, అసలైన వాహనాలు, మొదలైనవి ఉన్నాయి. మెర్సిడెస్–బెంజ్, మోటుల్, డబ్ల్యూఐఏఏ వంటి భాగస్వాముల సహకారంతో పిల్లలు వాహనాల చరిత్రను తెలుసుకొని, వాటిని శీఘ్రంగా అర్థం చేసుకుని, స్వయంగా సవాళ్లు ఎదుర్కొంటారు. మ్యూసో వ్యవస్థాపకురాలు తన్వీ జిందాల్ శెట్టి మరియు ప్లానెట్ ఆటో సీఈఓ విక్రమ్ మెహతా ఈ ప్రయోగంపై ఆనందం వ్యక్తం చేశారు. అక్టోబర్ 16 నుండి ఇది ప్రజల కోసం అందుబాటులో ఉంది.

## బీఎల్ఎస్ ఇంటర్నేషనల్‌కు చైనా వీసా కేంద్రాల ఒప్పందం

BLS INTERNATIONAL

బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా లో భారత వీసా దరఖాస్తు కేంద్రాలు ఏర్పాటుచేయడానికై 3 సంవత్సరాల ప్రాముఖ్యతగల ఒప్పందాన్ని మంజూరు చేసింది. ఈ ఒప్పందం ప్రకారం, బీజింగ్, షాంఘై, గ్వాంగ్జౌ నగరాల్లో వీసా కేంద్రాలను ఏర్పాటు చేసి, అభ్యర్థులకు సాంకేతికంగా అభివృద్ధి చెందిన, భద్రమైన, వినియోగదారులకు అనుకూలమైన సేవలు అందించనున్నారు. బీఎల్ఎస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శిఖర్ అగర్వాల్ ఈ అవకాశాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. 70 పైగా దేశాల్లో కార్యకలాపాలతో బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ వీసా సేవల రంగంలో నమ్మకమైన భాగస్వామిగా నిలిచింది.

## రోల్స్-రాయిస్ - భారత్ ఫోర్జ్ భాగస్వామ్యం విస్తరణ



పుణె: రోల్స్-రాయిస్ మరియు భారత్ ఫోర్జ్ మధ్య భాగస్వామ్యం మరింత బలపడింది, పెర్ల్ 700 మరియు అత్యాధునిక పెర్ల్ 10ఎక్స్ విమాన ఇంజిన్‌ల కోసం ఫ్యాన్ బ్లేడ్ల తయారీకి ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాన్ని ప్రోత్సహించేలా తీసుకువెళ్తూ, భారత్‌లో ప్రీమియం ఏరోస్పేస్ భాగాలను తయారు చేసే సామర్థ్యాన్ని పెంపొందించడాన్ని ప్రతిబింబిస్తోంది. జర్మనీ సమీపంలోని దాల్‌విట్జ్‌లో ఒప్పందం పై సంతకాలు జరిగాయి. భారత్ ఫోర్జ్ 2020 నుండి పెర్ల్ 700 ప్రోగ్రామ్ కోసం భాగాలను సరఫరా చేస్తోంది, 2024లో తన మొట్టమొదటి జీరో–డిఫెక్ట్ ఫ్యాన్ బ్లేడ్‌ను విజయవంతంగా పంపిణీ చేసింది. ఇప్పుడు పెర్ల్ 10ఎక్స్ కు కూడా భాగాలు తయారు చేస్తూ, తదుపరి తరం ప్రొపల్షన్ సిస్టమ్‌లకు భారత్ ఫోర్జ్ కీలక భాగస్వామిగా మారుతోంది. పెర్ల్ 10ఎక్స్ 18,000 పౌండ్ల కంటే ఎక్కువ థ్రస్ట్ కలిగిన అత్యంత శక్తివంతమైన పెర్ల్ ఇంజిన్‌గా నిలిచింది. ఈ ఒప్పందం ద్వారా భారత్ ఫోర్జ్ యొక్క గ్లోబల్ ఏరోస్పేస్ మార్కెట్లో స్థానాన్ని బలపరిచే అవకాశం ఏర్పడింది.

## నికాన్ నుండి రెండు కొత్త జెడ్ డిఎక్స్ లెన్సులు-నవంబర్‌లో లభ్యం



నికాన్ ఇండియా తాజాగా ఎపిఎస్-సి సైజ్/డిఎక్స్-ఫార్మాట్ మిర్రర్‌లెస్ కెమెరాల కోసం రెండు శక్తివంతమైన నిక్కోర్ జెడ్ డిఎక్స్ లెన్సులను ప్రకటించింది: నిక్కోర్ జెడ్ డిఎక్స్ ఎంసి 35మిమీఎఫ్/1.7 మరియు నిక్కోర్ జెడ్ డిఎక్స్ 16-50మిమీ ఎఫ్/2.8 వీఆర్. 35మిమీ మైక్రో లెన్స్ దృశ్యాన్ని అత్యంత సమీపం నుండి జీవంతంగా పట్టించేందుకు వీలు కల్పిస్తే, 16-50మిమీ జూమ్ లెన్స్ అధిక వేగం (ఎఫ్/2.8), భారీ బోకే, మరియు 5-స్టాప్ వి.ఆర్ తో వీడియోలకు, ఫోటోలకూ అనువుగా రూపుదిద్దుకుంది. రెండు లెన్సులు మెరుగైన లో లైట్ పనితీరు, శాంతమైన ఆటోఫోకస్ (ఎస్టీఎమ్ మోటార్), డస్ట్-డ్రిప్ రెసిస్టెన్స్ ఫీచర్లతో వస్తున్నాయి. భారత మార్కెట్‌లో నవంబర్ మొదటి వారంలో ఇవి లభ్యం కానున్నాయి. 35మిమీ లెన్స్ ధర ₹38,995/- 16-50మిమీ వి.ఆర్ లెన్స్ ధర ₹78,995/-గా నిర్ణయించబడింది.

## శక్తితో పంచుకునే కొత్త అనుభవం - పిక్సీ యాప్



బిలియన్ హార్ట్స్ టెక్నాలజీస్ కొత్తగా ప్రారంభించిన "పిక్సీ" అనేది ప్రపంచంలోనే మొట్టమొదటి ఏఐ ఆధారిత పరస్పర ఫోటో "షేరింగ్ యాప్. "పొందడానికి ఇవ్వండి" అనే విప్లవాత్మక కాన్సెప్ట్‌తో, పిక్సీ మీ స్నేహితుల ఫోటోలను పొందడానికి మీరు మీవాటి పంచాల్సిన విధానాన్ని తీసుకొచ్చింది. ఒకసారి పరస్పరం అంగీకరించుకున్న తర్వాత, ఫోటోలు ఆటోమేటిక్‌గా షేర్ అవుతాయి – ఎలాంటి మానవ జోక్యం లేకుండా. ప్రైవసీకి ప్రాధాన్యత ఇచ్చే ఈ యాప్‌లో ఫోటోలు ఎప్పటికీ యూజర్ ఫోన్‌లోనే ఉంటాయి, ఎండ్-టు-ఎండ్ ఎన్క్రిప్షన్‌తో పిక్సీ కూడా వాటిని చూడలేని విధంగా రూపొందించబడింది. జులైలో జరిగిన సాఫ్ట్ లాంచ్ తర్వాత పిక్సీ ఇప్పటికే 27 దేశాలు, 160కి నగరాల్లో విస్తరించి, రెండు నెలల్లో 75 రెట్ల వృద్ధి సాధించింది. ఇప్పటి వరకు 1.5 లక్షల ఫోటోలు పంచుకోవడమే కాకుండా, 30% యూజర్లకు పిక్సీ ద్వారా వాళ్ల కెమెరా గ్యాలరీ కన్నా ఎక్కువ ఫోటోలు కనిపిస్తున్నాయి. పిక్సీ వ్యవస్థాపకుడు మయాంక్ బిదావత్కా ప్రకారం, ఇది ప్రపంచవ్యాప్తంగా ఫోటో షేరింగ్ రీతిని శాశ్వతంగా మార్చే ఆవిష్కరణగా నిలవనుంది. సాంప్రదాయ యాప్‌లకు భిన్నంగా, పిక్సీలో మాన్యువల్‌గా చేయాల్సిన శ్రమ ఏదీ ఉండదు. దీనిలోని ప్రైవసీ-సేఫ్ 'కెరా' తో, మీ స్నేహితులు మీరు వారు తీసిన మీ ఫోటోలను ఆటోమేటిక్‌గా కనుగొంటుంది — ఒకసారి ఫోటో కోసం ఆతురులను అడగాల్సిన పనిలేదు. ఫోటోలన్నీ పూర్తి ఎన్క్రిప్షన్‌తో, మీ డివైజ్‌లోనే సురక్షితంగా ఉంటాయి. అందువల్ల, పిక్సీ సంస్థకు సైతం వాటిని చూసే వీలుండదు.

## మారుతి-తమిళనాడు మంతనంతో ఆటో డ్రైవింగ్ ట్రాక్‌లు



మారుతి సుజుకి సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా తమిళనాడు ప్రభుత్వం రవాణా శాఖతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పలు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు ఏర్పాటుచేయనున్నారు. లైట్ మోటార్ వెహికిల్ మరియు టూ-వీలర్ లైసెన్సు పరీక్షల కోసం ఇవి ఉపయోగించబడతాయి. ఈ ట్రాక్‌లు మార్తాండం, తిరునెల్వేలి, కోయంబత్తూరు (మధ్య), మధురై (ఉత్తర), తూతుకుడి, కృష్ణగిరి, దిండిగల్, తిరువణ్ణామలై, కరూర్ మరియు త్రిచ్చి (పడమర) వంటి జిల్లాల్లో ఏర్పాటవనున్నాయి. ట్రాక్‌లు ఆధునిక వీడియో విశ్లేషణ, ఆర్ఎఫ్ఐడీ మరియు హాక్ సాంకేతికతలతో అమర్చబడి ఉంటాయి, తద్వారా పారదర్శకంగా, ప్రమాణికంగా మరియు యాంత్రికంగా డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా మానవ జోక్యం లేకుండా డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించబడతాయి. ఇది నిజాయితీని పాటించడంలో సహాయపడుతుంది మరియు సరైన నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు మాత్రమే లైసెన్సు ఇవ్వబడుతుంది. రాష్ట్ర రవాణా మంత్రిగా శ్రీ ఎస్.ఎస్. శివశంకర్, మారుతి సుజుకి యొక్క రోడ్డు భద్రతా కృషిని ప్రశంసించారు. ఇంతవరకు మారుతి సుజుకి భారత్‌లో 45 ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లను ఏర్పాటు చేసింది. రాబోయే ట్రాక్‌లతో మొత్తం సంఖ్య 76కు చేరుకుంటుంది. అంతేకాకుండా, డ్రైవింగ్ శిక్షణా సంస్థలు, రోడ్డు భద్రతా జ్ఞాన కేంద్రాలు మరియు తక్షణ సహాయం కోసం ట్రైనింగ్ కార్యక్రమాలను కూడా చేపడుతున్నారు. ఈ ప్రయత్నాలన్నీ రోడ్డు ప్రమాదాల నివారణకు దోహదపడతాయని సంస్థ నమ్ముతోంది.

## వివో ఇండియా -ఒరిజిన్ ఓఎస్6 అప్‌డేట్ షెడ్యూల్




వివో ఇండియా ఈరోజు దేశంలో తన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో కోసం ఆరిజిన్ ఓఎస్ 6(ఆండ్రాయిడ్ 16 ఆధారంగా) విడుదల తేదీని ప్రకటించింది. కంపెనీ యొక్క అత్యంత అధునాతన ఆపరేటింగ్ సిస్టమ్ అయిన ఆరిజిన్ ఓఎస్ 6, నవంబర్ ప్రారంభంలో ఎక్స్ సిరీస్ (ఎక్స్200 ప్రో, ఎక్స్200, ఎక్స్200 ఎఫ్ఈ %ు ఎక్స్ ఫోల్డ్ 5) మరియు వి60 లలో బ్యాచ్‌లలో అప్‌డేట్ కోసం అందుబాటులో ఉంది, ఆ తర్వాత 2025 నవంబర్ మధ్య నాటికి ఎక్స్100 ప్రో, ఎక్స్100 %ు ఎక్స్ ఫోల్డ్ 3 ప్రో ఉన్నాయి. వి సిరీస్ (వి60ఇ, వి50 – వి50ఇ) మరియు సిరీస్ టి (టి4 అల్ట్రా, టి4 ప్రో –టి 4 ఆర్ 5 జి) కింద ఉన్న పరికరాలు డిసెంబర్ 2025 మధ్య నాటికి నవీకరణను అందుకుంటాయి. ఇంకా, ఎక్స్90, ఎక్స్90 ప్రో, వి40, టి4 5జి, టి3 అల్ట్రా, వై 400 5జి వంటి సిరీస్‌లోని పరికరాలు 2026 మొదటి అర్ధభాగం నుండి ఇతర వివో స్మార్ట్‌ఫోన్‌లతో పాటు నవీకరణను అందుకుంటాయి.

## 'ది అమర రాజా బెటర్ వే అవార్డ్' 3వ ఎడిషన్ ప్రారంభం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి

ప్రపంచ ప్రఖ్యాత అమర రాజా గ్రూప్, 'ది అమర రాజా బెటర్ వే అవార్డ్' యొక్క మూడవ ఎడిషన్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. గ్రామీణ ప్రాంతాలలో మహిళా ఉపాధికి అమర రాజా బెటర్ వే అవార్డ్ లను ఇవ్వనుంది. అసాధారణ వ్యక్తులు , సంస్థలను గుర్తించడానికి మరియు వారిని మరింతగా పెంపొందించడానికి ఈ గౌరవ అవార్డులను ఇవ్వనున్నట్లు సంస్థ తెలిపింది. ముఖ్యంగా గ్రామీణ ఆదాయ ఉత్పత్తికి అమర రాజా బెటర్ వే అవార్డ్ ముఖ్య లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే పట్టణ ప్రాంతాలతో పోలిస్తే, గ్రామీణ వ్యవస్థాపకులు తరచుగా సమాజంలోని అన్ని వర్గాల నుండి మద్దతు ప్రోత్సాహాన్ని కోరుకునే వారిని గౌరవించనుంది. దరఖాస్తు ఫారమ్ గ్రూప్ వెబ్‌సైట్ https://www.amararaja.com/better-way-awards/లో అందుబాటులో ఉంది. దరఖాస్తులకు చివరి తేదీ నవంబర్ 20, 2025 గా ప్రకటించింది. కింది సారి గత విజేతలు వారి సామాజిక కేంద్రంగా నుండి భూమ్య ఇన్నోవేషన్స్ , తిరుపతి నుండి శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ రాగా రూ. 3 లక్షల రూపాయల నగదు బహుమతితో పాటు, అవార్డు విజేతలు పొందారు.

## భారతదేశంలో ఫ్లెక్స్ కార్యాలయ రంగం వేగంగా అభివృద్ధి



ఫ్లెక్సిబుల్ కార్యాలయాలు భారతదేశ వాణిజ్య స్థిరాస్తి రంగంలో వేగంగా పెరుగుతున్నాయి. బెంగళూరు 31 శాతంతో ముందున్నది, హైదరాబాదు, పుణె, ముంబై ఒక్కొక్కటి 12 శాతాలతో అనుసరిస్తున్నాయి. ప్రధానంగా ఐటీ, బిఎఫ్ఎస్ఐ రంగాలు డిమాండ్‌ను నడిపిస్తున్నాయి. కార్పొరేట్లు, స్టార్టప్స్ కలిపి అధికంగా ఈ వర్క్ స్పేస్ వినియోగం చేస్తున్నాయి.

2023లో సరాసరి డీల్ పరిమాణం 25 సీట్లు ఉండగా, 2025 నాటికి ఇది 53 సీట్లకు చేరింది. కార్పొరేట్ అవసరాలు, వేగం, అనుకూలత, స్కేలబిలిటీ వలన ఫ్లెక్స్ కార్యాలయాలపై ఆదరణ పెరిగింది. బిఎఫ్ఎస్ఐ రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతూ, నిర్మిత కార్యాలయాల వలన ఈ మార్పు సాధ్యమైంది.

స్టార్టప్స్ మరియు కార్పొరేట్లు సమాన స్థాయిలో వినియోగిస్తున్నా, ఆదాయ పరంగా కార్పొరేట్లు అధిక లాభాన్ని ఇస్తున్నాయి. ఎంటర్‌ప్రైజ్ క్లయింట్ల మార్కెట్ విలువలో 54.1 శాతం కలిగి ఉన్నారు. ప్రారంభ దశలో స్టార్టప్స్ చిన్న స్థాయిలో వినియోగిస్తూ, వాటి అవసరాలు పెరిగే కొద్దీ పూర్తి స్థాయి కార్యాలయాలకు మారుతున్నాయి.

భవిష్యత్తులో జీసీసి విస్తరణతో పాటు, టైర్–2 నగరాలలో కూడా విస్తరణ జరగనుంది. కొత్త కేంద్రాలు, ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయి. జీవన శాస్త్రాలు, తయారీ, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో వినియోగం పెరిగితే, కొత్త డిమాండ్‌కు దారితీసే అవకాశం ఉంది. ఫ్లెక్స్ కార్యాలయాలు ఖర్చు తగ్గింపు కంటే మించి స్థిరత్వం, సౌలభ్యం, సమర్థతకు మార్గం చూపిస్తున్నాయి.

## గ్రామీణులకోసం యూనివర్సల్ సోంపో-ఏపీజీబీ బీమా భాగస్వామ్యం

Universal Sompo General Insurance
Suraksha, Hamesha Aapke Saath

ఏపీజీబీ యొక్క 1351 శాఖల వ్యవస్థతో, ప్రజలకు చేరువైన బీమా సేవలు యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మధ్య కుదిరిన భాగస్వామ్యం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో గ్రామీణ ప్రజలకు సరసమైన సాధారణ బీమా సేవలు అందించనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా వ్యవసాయ రంగం, స్వయం సహాయక బృందాలు, చిన్న వ్యాపారాలు వంటి పలుటారి సమూహాలకు బీమా రక్షణ విస్తరించనున్నారు. అందించేందుకు బ్యాంకింగ్ ఉత్పత్తులతో కలిసిన ఆఫర్లు, ప్రీమియం చెల్లింపు సౌలభ్యం మరియు క్లెయిమ్ పరిష్కారాల్లో పారదర్శకతను మెరుగుపరిచే ప్రయత్నం జరుగుతుంది. వరద నష్టం, అస్తి నష్టం, ఆరోగ్య అత్యవసర పరిస్థితులకు భద్రత కల్పించేందుకు ప్రత్యేకంగా ఉద్దేశించిన బీమా ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇది గ్రామీణ ఆర్థిక స్థిరత్వానికి దోహదపడే కీలక అడుగుగా నిలుస్తోంది. స్వయం సహాయక బృందాలు, ఎంఎస్ఎంఈలు, మరియు బీమా రహిత వాహనాలు, నివాసాలపై దృష్టి పెట్టడం ద్వారా, రక్షణలో ఉన్న లోటును తగ్గించేందుకు యూనివర్సల్ సోంపో కృషి చేస్తోంది. ఇటీవల పెరిగిన ప్రకృతి వైపరీత్యాల వలన గ్రామీణ ప్రాంతాలలో బీమా అవగాహన పెరగడంతో సంస్థ అభిప్రాయపడుతోంది. బలమైన నెట్‌వర్క్, పారదర్శక విధానాలు మరియు డిజిటల్ ప్రాతినిధ్యం ద్వారా, యూనివర్సల్ సోంపో గ్రామీణ ప్రజలకు మౌలిక భద్రత కల్పించేందుకు అంకితభావంతో పనిచేస్తోంది. 181 ఆపరేటింగ్ ఉత్పత్తులు, 2049 అంచనా కవర్లతో, ఈ సంస్థ గ్రామీణ బీమా విస్తరణకు దోహదపడుతోంది.

## ఎస్కార్ట్స్ కుబోటా నుంచి కొత్త ఎంయు4201 ట్రాక్టర్ ఆవిష్కరణ



ఎస్కార్ట్స్ కుబోటా సంస్థ, 'కుబోటా' బ్రాండ్ కింద కొత్త ఎంయు4201 ట్రాక్టర్‌ను విడుదల చేసింది. ఇది 41–44 హార్స్ పవర్ కేటగిరీలో భారత మార్కెట్‌లోకి ప్రవేశాన్ని సూచిస్తుంది. ట్రాక్టర్‌ను వ్యవసాయ పనులు మరియు రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని తయారు చేశారు. రోటవేటర్, డిస్క్ హారో వంటి పరికరాల వినియోగానికి ఇది అనుకూలంగా ఉంటుంది.

ఈ ట్రాక్టర్‌లో ఫ్లాట్ డెక్, సస్పెండ్ పెడల్స్, బ్యాలెన్సర్ షాఫ్ట్, సింక్రోమెష్ ట్రాన్స్‌మిషన్, డ్యూయల్ క్లచ్ వంటి ప్రీమియం ఫీచర్లు ఉన్నాయి. అలాగే ఎంయు4501, ఎంయు5502 ట్రాక్టర్ల అప్‌గ్రేడ్ వెర్షన్‌లు కూడా విడుదల కాగా, వీటిలో అధిక సామర్థ్యంతో కూడిన జపనీస్ 'పాంపా లిఫ్ట్' ఉంది. ఇది 2100 కిలోల వరకు బరువును ఎత్తగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.చెన్నైన నిఖిల్ నంద ప్రకారం, ఈ ట్రాక్టర్ల ద్వారా సంస్థ దేశీయంగా తన స్థితిని మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. తాజా ఉత్పత్తులు ఫామ్‌ట్రాక్, పవర్‌ట్రాక్ బ్రాండ్ కింద ఉన్న ప్రస్తుత శ్రేణిని మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు.కుబోటా ఎంయు4201 ట్రాక్టర్ 35 హెచ్‌పీ ట్రాక్టర్ నుండి అప్‌గ్రేడ్ కావాలనుకునే రైతులకు ప్రత్యేకంగా రూపొందించబడింది. సంస్థ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానా వంటి రాష్ట్రాల్లో తన మార్కెట్‌ను బలోపేతం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది.ఈ ట్రాక్టర్ డివిజన్ సీఓ జీవన్ గ్రేవాల్ తెలిపారు.

## ఓఆర్ఎస్ ట్రేడ్‌మార్క్ విషయంలో జేఎన్‌టీఎల్‌కు హైకోర్టు రక్షణ




ఓఆర్ఎస్ అనే పదాన్ని ఉపయోగించి ఎలక్ట్రోలైట్ పానీయాలు మార్కెట్లోకి తీసుకురావడానికి మునుపు అనుమతులు ఇచ్చిన ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ), అకస్మాత్తుగా ఈ అనుమతులను రద్దు చేయడంతో, జేఎన్‌టీఎల్ కన్స్యూమర్ హెల్త్ కోర్టును ఆశ్రయించింది. ఢిల్లీ హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్‌పై విచారణలో, న్యాయమూర్తి జస్టిస్ సచిన్ దత్తా, ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఉత్తర్వులను తాత్కాలికంగా అమలు చేయకూడదని ఆదేశించారు. విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని స్పష్టమైన మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు.

ఎఫ్ఎస్ఎస్ఏఐ అక్టోబరు 14 మరియు 15, 2025 తేదీల్లో జారీ చేసిన ఉత్తర్వులు, చట్ట ప్రకారం యాజమాన్యానికి, వినియోగదారులకు తెలియజేయకుండా ఇవ్వబడినవి, ఇది 2006 ఆహార భద్రత చట్టం, 2011 నియమాలు మరియు ఢిల్లీ హైకోర్టు గత తీర్పులకు విరుద్ధంగా ఉన్నాయని జేఎన్‌టీఎల్ వాదించింది. గతంలో "ఓఆర్ఎస్" పదంతో కూడిన ఉత్పత్తులకు లైసెన్సులు ఇచ్చిన సమయంలో ఏ అభ్యంతరం లేని స్థితిని గుర్తుచేస్తూ, ఇప్పుడు దాన్ని ఏ కారణం లేకుండా మార్చడం అన్యాయమని తెలిపింది. జేఎన్‌టీఎల్ సంస్థ మార్కెట్లో "ఓఆర్ఎస్ఎల్" అనే ప్రసిద్ధ హైడ్రేషన్ డ్రింక్‌ను విక్రయిస్తూ వస్తోంది. దాదాపు రూ.155 నుంచి రూ.180 కోట్ల విలువ గల ఉత్పత్తులు సరఫరా చైన్‌లో ఉన్నాయి. ఈ ఉత్పత్తులపై అకస్మాత్తుగా ఆంక్షలు విధించడం వల్ల, సంస్థ దశాబ్దాలుగా నిర్మించుకున్న బ్రాండ్ మన్నత, నమ్మకంపై తీరని నష్టం వాటిల్లుతుందని సంస్థ పేర్కొంది.

అలాగే, ట్రేడ్‌మార్క్స్ చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం, "ఓఆర్ఎస్" అనే పదం ఒక సమగ్ర మార్క్‌లో భాగంగా ఉంటే, దానిపై స్వతంత్ర హక్కులు ఉండవని కంట్రోలర్ జనరల్ అభిప్రాయం కూడా ఈ పిటిషన్‌లో ప్రస్తావించబడింది. గతంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ తన వైఖరిని అనుకూలంగా వ్యక్తపరిచింది, ఇప్పుడు సరైన ప్రక్రియ లేకుండా దాని తిరస్కరించడం సరికాదని జేఎన్‌టీఎల్ వాదించింది. విచారణ పూర్తయ్యేవరకూ, సంస్థపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

అంతేకాక, జేఎన్‌టీఎల్ తరఫున వాదించిన న్యాయవాదులు, సంస్థకు లభించిన ట్రేడ్‌మార్క్‌లు చట్టబద్ధమైనవని, వాటిని ఉపయోగించే హక్కును ఏ ఆధారంలేకుండా ఉపసంహరించుకోవడం అసంగతమని చెప్పారు. సంస్థ ఉత్పత్తులు ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ సూత్రీకరణలకు చెందినవిగా కాకపోయినా, మార్కెట్లో వాటికి ఉన్న గుర్తింపు, వినియోగదారుల నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకుని, వాటిని రద్దు చేయడంలో ముందుగా పూర్తి విచారణ జరపాలని, సంస్థ అభిప్రాయాన్ని తీసుకోవాలని వారు వాదించారు.

ఈ కేసు పరిణామం, భారత్‌లో ఫుడ్ రేగులేటరీల అధికార పరిమితులపై, వాటి చర్యలపై కోర్టులు చూపిస్తున్న నిఘాను ప్రతిబింబిస్తుంది.

## హైఎస్టు లాభం, రిటైల్ వృద్ధి, టెక్నాలజీ అభివృద్ధి

L&T Finance

ఎల్ అండ్ టీ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్టీఎఫ్) 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన రెండో త్రైమాసికంలో రూ. 735 కోట్లతో తన ఎప్పటి నుంచైనా గరిష్ఠ నికర లాభాన్ని సాధించింది. రిటైల్ బుక్ రూ. 1.04 లక్షల కోట్లకు చేరి సంవత్సరానికి 18% వృద్ధి చూపింది. రిటైల్ లోన్ల పంపిణీ 25% పెరిగి రూ. 18,883 కోట్లకు చేరింది. కంపెనీ డిజిటల్ ప్లాట్‌ఫాం 'ప్లానెట్ యాప్ 2 కోట్లకు పైగా డౌన్‌లోడ్‌లు సాధించి, రూ. 6,400 కోట్ల కలెక్షన్లను పూర్తి చేసింది. గూగుల్ పే భాగస్వామ్యంతో వ్యక్తిగత రుణాల పంపిణీ పెరిగింది. %ా%ా% గ్లోబల్ రేటింగ్స్ కంపెనీ రేటింగ్‌ను 'బిబిబి/స్థిరం'కు అప్‌గ్రేడ్ చేసింది. 'ప్రాజెక్ట్ సైక్లోప్స్', 'ప్రాజెక్ట్ నోస్ట్రడామస్' వంటి డిజిటల్, ఏఐ ఆధారిత ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. బంగారు రుణాలు, రెండు చక్రాల రుణాల్లో మంచి వృద్ధి కనిపిస్తోంది. కంపెనీ విస్తరణ ప్రణాళికలో భాగంగా 200 కొత్త బంగారు రుణ బ్రాంచ్‌లను ప్రారంభించనుంది.

## కాఫీ గమ్యస్థానంలో యెజ్డీ మోటార్‌సైకిల్స్ ప్రత్యేక అనుభవం



జావా యెజ్డీ మోటార్‌సైకిల్స్ ప్రపంచ కాఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూర్గ్‌లోని ఎస్ఎల్ఎన్ ఎస్టేట్ వద్ద లెవిస్టా కాఫీతో కలిసి ప్రీమియం లిమిటెడ్ ఎడిషన్ 'యెజ్డీ కాఫీ'ని ఆవిష్కరించింది. 2018లో జావా, యెజ్డీ బ్రాండ్లను మళ్లీ తీసుకొచ్చిన ఈ కంపెనీ, 'నోమాడ్స్ (బ్లాస్ట్ 2025)' అనే రైడ్‌తో బ్రాండ్ ప్రేమను కొత్తగా నిర్వచించింది. మైసూరు నుంచి ప్రారంభమై మడికేరికి చేరిన ఈ ప్రయాణంలో, కొత్తగా విడుదలైన 2025 యెజ్డీ రోడ్‌స్టర్‌కు అనుభూతిపూర్వక పరిచయం ఇచ్చారు. ఈ కాఫీ ప్రత్యేకతలో ఒకటి 100% అరబికా పైనాపిల్ నగెట్స్ ఎక్స్ట్రా ఫోల్డ్ బీన్స్‌తో తయారైన సింగిల్-ఒరిజిన్ బ్రూ కాగా, మరొకటి రొబస్టా-అరబికా మిశ్రమంతో సిల్కీ టెక్చర్ కలిగిన మిడియం రోస్ట్. కాఫీ, మోటార్‌సైక్లింగ్‌కు మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తూ ఈ యెజ్డీ కాఫీ రూపొందించబడింది.రూ.1,999/- ప్రారంభ ధరతో యెజ్డీ – లెవిస్టా కాఫీ ప్రత్యేక ఎడిషన్‌ను కంపెనీ వెబ్‌సైట్ ద్వారా ప్రీబుక్ చేసుకోవచ్చు.జావా యెజ్డీ 'నోమాడ్స్' రైడింగ్ ప్రోగ్రామ్ 2019లో లదాఖ్‌లో ప్రారంభమై, ఈశాన్య భారత్, పంజాబ్ మరియు ఇతర ప్రాంతాల్లో విస్తృత ప్రయాణాలను కొనసాగించింది. సైకిల్ బలగాలతో భాగస్వామ్యాలు, సంగీత ఉత్సవాలు, స్ట్రీట్ ఆర్ట్, సర్ఫింగ్ వంటి ఉపసంస్కృతులతో భాగస్వామ్యం ద్వారా యెజ్డీ తన "అన్వేషణ జీవనశైలి" అన్న భావనను బలపరుస్తోంది.

## యూరోపియన్ మార్కెట్లో అల్ట్రావైలెట్ ఎఫ్77 విద్యుత్ మోటారు సైకిళ్ల ప్రవేశం



2025 అక్టోబర్ 16న అల్ట్రావైలెట్ తన ఎఫ్77 ప్రతిభాశాలి విద్యుత్ మోటారు సైకిళ్లను స్పెయిన్ మరియు పోర్చుగల్ మార్కెట్లలో అధికారికంగా ప్రవేశపెట్టింది. ఈ చర్య అల్ట్రావైలెట్‌కు గ్లోబల్ విస్తరణలో కీలకమైన మైలురాయిగా నిలిచింది. భారతీయ యాంత్రిక నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం, మరియు యూరోపియన్ విద్యుత్ వాహనాల మార్కెట్లో తన స్థానాన్ని బలపరిచేందుకు ఈ సంస్థ ముందడుగు వేసింది.ఐబెరియన్ ద్వీపకల్పంలో ఎఫ్77 మాక్ 2 మరియు ఎఫ్77 సూపర్ స్ట్రీట్ నమూనాలను సరఫరా చేయడానికి ఒప్పందం చేసుకుంది. ఎఫ్77 మాక్ 2 పందెం ప్రేరిత అత్యుత్తమ శక్తివంతమైన సవారీ అనుభవాన్ని ఇస్తుండగా, ఎఫ్77 సూపర్ వీధి సౌకర్యవంతమైన మరియు శరీరనిర్మాణానికి అనుకూలమైన ఆకృతితో ఉత్సాహభరితమైన ప్రయాణాన్ని అందిస్తుంది.ఎఫ్77 మోటారు సైకిళ్లు 0 నుండి 60 కిలో మీటర్ల ప్రతిమంటలకు కేవలం 2.8 నిమిషాలలో చేరతాయి, 10.3 కిలోవాట్ గంటల విద్యుత్ నిల్వ సామర్థ్యం కలిగిన బ్యాటరీ, 30 కిలోవాట్ల శక్తి ఉత్పత్తి సామర్థ్యం, మరియు 100 న్యూటన్ మీటర్ల తాళం బలంతో కూడినవి. వయొలెట్ యాంత్రిక మేధస్సు, ద్వితీయ అన్లాక్ వ్యతిరేక వ్యవస్థ, 10 స్థాయిల తిరిగి విద్యుత్ నిల్వ వ్యవస్థ, 4 స్థాయిల పట్టుదల నియంత్రణ వంటి ఆధునిక సాంకేతికతలు ఇందులో ఉన్నాయి. ఇవి సురక్షితమైన, ఆధునిక, ఉల్లాసభరితమైన ప్రయాణాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి.అల్ట్రావైలెట్ సంస్థ ప్రధాన కార్యనిర్వాహక అధికారి నారాయణ సుబ్రమణ్యం ఈ విస్తరణ భారతీయ వాహన సాంకేతికతకు ప్రపంచ మార్కెట్లో కొత్త ప్రమాణాలను సృష్టిస్తుందని తెలిపారు. రైనో విద్యుత్ మోటార్స్ ప్రతినిధి జోర్డీ బిదాలాతో అల్ట్రావైలెట్ బ్రాండ్ స్థిరమైన చలనసాధనాన్ని ఉత్సాహభరితమైన అనుభవంతో కలిపిందని ప్రశంసించారు.

## అశోక విశ్వవిద్యాలయం శిష్యవృత్తులతో 2026 దరఖాస్తులు ప్రారంభం

ASHOKA UNIVERSITY

అశోక విశ్వవిద్యాలయం 2026 సంవత్సరానికి అండర్‌గ్రాడ్యుయేట్ ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియను అక్టోబర్ 13, 2025న ప్రారంభించింది. ఈ ఏడాది 500 మెరిట్ మరియు అవసరాధారిత శిష్యవృత్తులు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 200 మెరిట్ ఆధారిత శిష్యవృత్తులను తొలిసారిగా అందించబడుతున్నాయి. జేఈఈ మెయిన్స్, ఐఐఎస్ఈఆర్, సీఎంఐ మరియు భారతీయ జాతీయ ఒలింపియాడ్లలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రత్యేక శిష్యవృత్తులు, బోర్డు పరీక్షల్లో 98 శాతం కన్నా ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు విజయశీలుల శిష్యవృత్తులు ఇవ్వబడతాయి. అవసరమైతే శిష్యవృత్తిదారులకు అదనపు ఆర్థిక సహాయం కూడా లభిస్తుంది. మొత్తం నాలుగు దశలలో దరఖాస్తులు స్వీకరించబడతాయి. దేశవ్యాప్తంగా 37 కేంద్రాలలో ప్రవేశ పరీక్షలు నిర్వహించబడతాయి. శారీరక శక్తిలవలితులు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ఆలోచన కల్పించబడుతుంది.

## హైదరాబాద్ నుంచి కోల్‌కతా వరకు అనుష్క శంకర్ సంగీత యాత్ర




ప్రఖ్యాత సితార్ కళాకారిణి అనుష్క శంకర్ తన 30 ఏళ్ల సంగీత ప్రయాణాన్ని పురస్కరించుకుని భారతదేశంలో ప్రత్యేక సంగీత యాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ యాత్ర జనవరి, ఫిబ్రవరి 2025లో హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ, పుణె, ముంబై, కోల్‌కతా నగరాల్లో నిర్వహించబడుతుంది. కోటక్ మహీంద్రా బ్యాంక్ %–% సోలిటైర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుండగా, కోటక్ క్రెడిట్ కార్డు వినియోగదారులకు అక్టోబర్ 24, 2025 నుండి స్పెషల్ ప్రీ-సేల్ టికెట్ల ప్రీ సేల్ లభిస్తుంది. అనుష్క తన మూడు మినీ ఆల్బమ్‌లను మిళితం చేస్తూ భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని జాజ్, ఎలక్ట్రానిక్, అంబియెంట్ శైలులతో కలిపి ప్రత్యేక సంగీత అనుభూతిని అందించనున్నారు.

## స్వ డైమండ్స్‌కు ప్రీతి జింటా కొత్త ముఖచిత్రంగా అరంగేట్రం




స్వ డైమండ్స్ బ్రాండ్‌కు ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా చేరారు. 'యస్ రియల్ యాస్ యూ' అనే నూతన ప్రచార కార్యక్రమంలో ఆమె నిజాయితీ, సొగసును ప్రతిబింబిస్తూ మెరిసిపోతున్నారు. ప్రతి స్త్రీ తాను నిజంగా ఎవరిగా ఉంటే అలా ఉండే ఆభరణాలు ధరించాలన్న స్వ డైమండ్స్ తత్వాన్ని ఆమె వ్యక్తీకరించారు. వీఎస్ స్వచ్ఛత మరియు ఈఎఫ్ రంగుతో కూడిన ఐజీఐ/జీఐఏ ధృవీకృత సహజ డైమండ్స్‌ను మాత్రమే అందించాలన్న లక్ష్యంతో స్వ డైమండ్స్ ముందుకు సాగుతోంది. ఇప్పటికే 24,679 సహజ డైమండ్స్‌తో రూపొందించిన రింగుతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన ఈ బ్రాండ్, ప్రస్తుతం భారతదేశం మరియు యూఏఈతో 400కి పైగా దుకాణాలతో ఉన్నదిని 2025 చివరి నాటికి 500 దుకాణాలకు అధిగమించనున్నదిగా తెలిపింది.

## సామ్సంగ్ వినూత్నంగా ప్రవేశపెట్టిన విండ్‌ఫ్రీ క్యాసెట్ ఏసీలు

సామ్సంగ్ సంస్థ భారతదేశంలో తన వినూత్నమైన విండ్‌ఫ్రీ క్యాసెట్ ఎయిర్ కండిషనర్లు విడుదల చేసింది. అక్టోబర్ 14, 2025 నుండి దేశవ్యాప్తంగా సామ్సంగ్ అనుమతించిన కమర్షియల్ ఏసీ భాగస్వాముల ద్వారా ఇవి అందుబాటులో ఉంటాయి. ఈ కొత్త ఏసీలు స్మార్ట్‌థింగ్స్ అనుసంధానంతో కూడిన బిల్ట్-ఇన్ వైఫైను కలిగి ఉండటంతో, వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్ ద్వారా ఎక్కడినుండైనా నియంత్రించగలుగుతారు. వాయిస్ కంట్రోల్, వెలకమ్ కూలింగ్ మోడ్, గుడ్ స్లీప్ మోడ్, హ్యూమిడిటీ కంట్రోల్ వంటి అనేక అధునాతన లక్షణాలతో కూడిన ఈ ఏసీలు మానసిక, శారీరక ఆరోగ్యానికి అనుకూలంగా రూపొందించబడ్డాయి.

విండ్‌ఫ్రీ టెక్నాలజీ ద్వారా గాలి బలంగా తాకకుండా, మైక్రో హోల్స్ ద్వారా మృదువుగా విస్తరింపి "స్టిల్ ఎయిర్" అనుభూతిని కలిగిస్తుంది. ఇది కార్యాలయాలు, హాస్పిటల్స్, విద్యా సంస్థల వంటి ప్రదేశాల కోసం అనుకూలంగా ఉంటుంది. పర్యావరణానికి మిత్రమైన ఆర్-32 రిఫ్రిజెరెంట్‌ను ఉపయోగించడం వల్ల గ్లోబల్ వార్మింగ్‌పై ప్రభావం తగ్గుతుంది. ప్రారంభ ధర రూ.65,000 నుండి ప్రారంభమవుతుంది. ఈ ఏసీలు 1-వే, 4-వే మరియు 360 క్యాసెట్ తరహాలలో 1 టన్ను నుంచి 4 టన్నుల వరకు శక్తి సామర్థ్యంతో లభ్యమవుతున్నాయి.



"మీరు తప్పు చేయడానికి సిద్ధంగా లేకుంటే, మీరు ఎప్పటికీ అసలు దేనితోనూ ముందుకు రాలేరు."
- సర్ కెన్ రాబిన్సన్



"సృజనాత్మకత అనేది సంబంధం లేనిదిగా అనిపించే వాటిని అనుసంధానించే శక్తి."
- విలియం ప్లోమర్



"ఊహలు లేదా కలలు కనే ఎత్తులు లేకుండా, మనం అవకాశాల ఉత్సాహాన్ని కోల్పోతాము."
- గ్లోరియా స్టెనిమ్

# కొత్త ముసుగులో 'జుంగల్‌రాజ్ '...

● మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి ఖాయం ● 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు



పట్నా: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. కొత్త ముసుగు ధరించిన 'జంగల్‌రాజ్ (ఆటవిక రాజ్యం)'గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు. ఇన్నేళ్లు ప్రజాసమస్యలను పట్టించుకోని ఎన్డీయే సర్కారు.. ఎన్నికలకు ముందు అనేక ఉచితాలను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అమిత్ షా ఖండించారు. "ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుంది. కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో.. ఎవరు ఎక్కడినుంచి పోటీ చేస్తారో వారికే తెలియదు" అని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయినప్పటినుంచి బిహార్లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కిడ్నాప్లు, కులాల ఘర్షణలకు తెరపడిందని ఇక్కడి పౌరులే అంగీకరిస్తారన్నారు."గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది. 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం. కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు. బిహార్లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు. కానీ.. నాణ్యమైన శ్రామిక శక్తి ఉంది. రాష్ట్రాన్ని 'ఏఐ' హబ్గా మార్చాలనుకుంటున్నాం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భాజపా 101 స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# గరీబ్రథ్‌లో అగ్నిప్రమాదం

రైలులో భారీగా మంటలు- మూడు బోగీలు దగ్ధం



జలంధర్ : పంజాబ్లోని సర్హింద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఓ రైలులో అగ్నిప్రమాదం సంభవించింది. అమృ త్సర్-సహర్స గరీబ్రథ్ ఎక్స్ప్రెస్లోని ఓ ఏసీ బోగీలో భారీగా మంటలు ఎగి సిపడ్డాయి. మొత్తం మూడు బోగీలు దగ్ధమయ్యాయి. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధి కారులు తెలియజేశారు. అమృత్సర్ నుంచి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు.అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, అమృత్సర్ నుంచి సహర్సా వెళ్తున్న గరీబ్రథ్ ఎక్స్ప్రెస్ (12204)లో శనివారం ఉదయం 7:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు అధికారులు తెలిపారు. అంబాలాకు అర కిలోమీటరు దూరంలో సర్హింద్ వద్ద ఓ బోగి నుంచి దట్టమైన పొగలు రావడం ప్రయాణికులు, సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన లోకోపైలట్ అత్యవసర బ్రేకులు వేసి రైలును నిలిపివేశారు. ప్రయాణికులు దిగిపోవాలని సూచించారు.

ప్రయాణికులు భయాందోనతోనే కిందికి దిగి పరుగులు తీశారు.సమాచారం అందుకున్న రైల్వే అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. దాదాపు గంట పాటు శ్రమించి ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో మొత్తం మూడు కోచ్లు అగ్నికి ఆహుతయ్యాయి. మంటలను ఆర్పివేశాక ప్రయాణికులను మరో కోచ్లోకి తరలించారు. మంటలు వ్యాపించిన బోగీలను తొలగించి రైలు ప్రయాణానికి మార్గం సుగమం చేశారు. అయితే ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు పేర్కొన్నారు. అయితే, ఓ ప్రయాణికుడికి మాత్రం స్వల్పంగా గాయలయ్యినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లుగా సమాచారం.అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని రైల్వే అధికారులు తెలిపారు. అయితే ప్రమాదానికి షార్ట్సర్క్యూట్ కారణమని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ప్రమాదం జరిగిన 15-20 నిమిషాల్లోనే ప్రభావితమైన కోచ్లను రైలు నుంచి వేరు చేసినట్లు నార్తర్న్ రైల్వే డివిజనల్ మేనేజర్ వినోద్ భాటియా తెలిపారు. ప్రయాణికులు అందరూ సురక్షితంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే ఒక ప్రయాణికుడికి మాత్రం 30-40 శాతం కాలిన గాయాలు అయ్యినట్లు చెప్పారు.

ఈ ఘటన వల్ల ఈ మార్గంలోని పలు రైళ్లకు గంటన్నర సేపు అంతరాయం ఏర్పడినట్లు వెల్లడించారు. భద్రతా తనిఖీలు నిర్వహించిన మూడు గంటల తర్వాత రైలు గమ్యస్థానానికి బయలుదేరిందని పేర్కొన్నారు.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సర్హింద్ జీపీఆర్ ఎస్హెచ్ఓ రతన్ లాల్ తెలిపారు. రైలు బోగి నుంచి పొగలు వస్తున్నట్లు గమనించగానే రైలును ఆపివేసినట్లు పేర్కొన్నారు. వెంటనే ప్రయాణికులకు అప్రమత్తం చేసి బోగీల నుంచి తరలించినట్లు చెప్పారు. సకాలంలో అందరిని తరలించడం వల్లే ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. మంటల కారణంగా మూడు కోచ్లు కాలిపోయాయి. వాటిలో ఒక బోగీ మాత్రం తీవ్రంగా కాలిపోయిందని పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఆ తర్వాతే వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.

# రక్షణ రంగంలో స్వదేశీ శక్తి

● భారత్ అమ్ముల పొందిలో బ్రహ్మోస్ క్షిపణి ● ఆపరేషన్ సిందూర్‌లో బ్రహ్మోస్ ప్రాధాన్యం
● బ్రహ్మోస్ పరిధిలోనే పాకిస్తాన్‌లోని ప్రతీ ఇంచు భూమి ● తొలి విడత బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలను ఆరంభించిన రక్షణమంత్రి
● జెండా ఊపి సైన్యానికి అప్పగించిన రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ : పాకిస్థాన్లోని ప్రతీ ఇంచు భూమి కూడా భారత బ్రహ్మోస్ క్షిపణుల పరిధిలోనే ఉందని రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ కేవలం ట్రైలర్ మాత్రమేనని పాక్ను హెచ్చరించారు. భారత్కు విజయం ఒక హాబీగా మారిందని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని వివరించారు.ఉత్తర్ప్రదేశ్లోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్లో తయారైన తొలి విడత బ్రహ్మోస్ క్షిపణీ వ్యవస్థలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్తో కలిసి రాజ్నాథ్ జెండా ఊపి సైన్యానికి అప్పగించారు. ఈ పరిణామం యూపీ రక్షణ పరిశ్రమ కారిడార్కు మైలురాయి మాత్రమే కాకుండా రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలన్న భారత్ సంకల్పానికి కొత్తశక్తిని అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు.ఈ సందర్భంగా రాజ్నాథ్ సింగ్ బ్రహ్మోస్ క్షిపణి వర్చువల్ స్ట్రైక్ను కూడా వీక్షించారు. అనంతరం తొలి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులను తీసుకెళ్తున్న ట్రక్కులను ప్రారంభించారు. అనంతరం రక్షణ పరిశోధన సంస్థ (%ణ=ణూ%) చీఫ్ సమీర్ వి. కామత్, బ్రహ్మోస్ డైరెక్టర్ జనరల్ జయతీర్థ్ ఆర్. జోషి యూనిట్లో తయారైన క్షిపణుల జీఎస్టీ బిల్లు రాజ్నాథ్ సింగ్, యోగి ఆదిత్యనాథ్లకు అందజేశారు. ఇద్దరూ యూనిట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.పహల్గాం ఉగ్రదాడి తరువాత జరిగిన ఆపరేషన్ సిందూర్లో బ్రహ్మోస్ క్షిపణులు కీలక పాత్ర పోషించాయి. పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలు, వైమానిక స్థావరాలు, ఆర్మీ కాంటోన్మెంట్లు లక్ష్యంగా భారత వైమానిక దళం ఈ క్షిపణులను విస్తృతంగా ఉపయోగించింది. నాలుగు రోజుల పాటు సాగిన ఆ యుద్ధంలో పాకిస్థాన్ సైనిక మౌలిక సదుపాయాలకు భారీ నష్టం వాటిల్లింది.ఆపరేషన్ తొలి దశలో భారత వైమానిక దళం జైష్ ఇ మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్ర సంస్థల ప్రధాన కార్యాలయాలను పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్లో బాంబు దాడులతో దెబ్బతీసింది. ఈ దాడుల్లో అత్యంత కచ్చితత్వంతో పనిచేసిన ఆయుధం బ్రహ్మోస్ క్షిపణి అని రక్షణ వర్గాలు పేర్కొన్నాయి. తర్వాత పాక్ వైమానిక స్థావరాలు దెబ్బతినడంతో, ఆ దేశ సైన్యం ప్రతిదాడికి ప్రయత్నించినా భారత సైన్యం వాటిని సమర్థంగా ఎదుర్కొంది. ఈ దాడుల్లో భారత్ ఉపయోగించిన స్వదేశీ ఆయుధాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయి.బ్రహ్మోస్ క్షిపణి భారత రక్షణ పరిశోధన సంస్థ , రష్యా సంస్థ ఎన్పీఓ మషినోస్ట్రోయెనియా కలిసి అభివృద్ధి చేసిన అత్యాధునిక ఆయుధ వ్యవస్థ. ఇప్పుడు లఖ్నవూలో ఉత్పత్తి ప్రారంభమవడం ద్వారా భారత్ స్వయం సమృద్ధి దిశగా మరో పెద్ద అడుగు వేసిందని రక్షణ శాఖ పేర్కొంది. రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో భారత రక్షణ రంగం వేగంగా స్వదేశీకరణ దిశగా పయనిస్తోంది. బ్రహ్మోస్ ఉత్పత్తి దేశ యువతకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది" అన్నారు.



మరోవైపు, స్వదేశీ రక్షణ రంగ ఉత్పత్తుల తయారీలో భారత్ మరో కీలక మైలురాయిని చేరింది. మహారాష్ట్ర నాసిక్లోని హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ప్రాంగణంలో తేజస్ ఎంకె-1ఏ ఎయిర్క్రాఫ్ట్ను విజయవంతంగా పరీక్షించారు. హెచ్ ఏఎల్ వద్ద ఫిక్స్డ్ వింగ్ విమానాల్ని పరీక్షించే చీఫ్ పైలట్, రిటైర్డ్ గ్రూప్ కెప్టెన్ వేణుగోపాల్ తేజస్ తేజస్ ఎంకె-1ఏ ను నడిపారు. ఈ కార్యక్రమంలో రక్షణమంత్రి రాజ్నాథ్సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాసిక్ హెచ్ ఏఎల్ కేంద్రంలో 2 కొత్త యుద్ధవిమానాల తయారీ సదుపాయాల్ని ఆయన ప్రారంభించారు.రక్షణ ఒప్పందాల ప్రకారం సకాలంలో 83 ఎల్సీఏ తేజస్ తేజస్ ఎంకె-1ఏ లు, 97 హెచ్టీటీ 40 శిక్షణ ఎయిర్క్రాఫ్ట్లను డెలివరీ చేసేందుకు కొత్తగా ప్రారంభించిన ఈ సదుపాయాలు కీలకమని అధికారులు తెలిపారు. అధునాతన రాడార్లు, అన్ని ఇంటిగ్రేటెడ్ వ్యవస్థలతో ఉన్న తేజస్ తేజస్ ఎంకె-1ఏ పనితీరులో ఏ విమానంతో తీసిపోదని వెల్లడించారు. ఇక హెచ్ టటి-40 విమానాల ద్వారా రాబోయే 30 నుంచి 40 ఏళ్ల వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇక నాసిక్ ప్లాంటులోనే రష్యన్ సుఖోయ్-30 యుద్ధవిమానాలను సైతం తయారు చేస్తున్నట్లు హెచ్ ఏఎల్ ఛైర్మన్ డీకే సునిల్ తెలిపారు.

# బిహార్ ఎన్నికల్లో బీజేపీ 'హిందుత్వ' అజెండా

పార్టీ అగ్రనేతల వ్యాఖ్యలన్నీ ఆ అంశాలపైనే



పట్న : బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మళ్లీ హిందుత్వమే బీజేపీ ప్రధాన అజెండానా ? సెక్యూలర్ వాదిగా పేరున్న నీతీశ్ ఇతర వర్గాలను ఆకట్టుకుంటే, హిందుత్వంతో మెజారిటీ హిందూ ఓటర్ల మనసులను గెలుచుకోవాలని కమలదళం యోచిస్తోందా? అంటే, తాజా పరిణామాలు 'అవును' అనే సంకేతాలే ఇస్తున్నాయి. ఇటీవలే పలువురు ప్రముఖ బీజేపీ అభ్యర్థుల నామినేషన్ల ర్యాలీల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, దిల్లీ సీఎం రేఖాగుప్తా, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ చేసిన వ్యాఖ్యలన్నీ 'హిందుత్వ' కోణంలోనే ఉన్నాయి. ఇంతకీ వారు చేసిన కామెంట్స్ ఏమిటి ? హిందుత్వ అంశాలతో కూడిన ప్రచార అజెండా బీజేపీకి కలిసొస్తుందా ? రాష్ట్రంలోని హిందూ ఓటర్లపైనే బీజేపీ ఫోకస్ ఉందా ? ఈ కథనంలో చూద్దాం.

**బీజేపీ మేనిఫెస్టోలు, యాత్రల్లోనూ 'హిందుత్వం'**

అవి లోక్సభ ఎన్నికలైనా, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలైనా బీజేపీ మేనిఫెస్టోలలో హిందుత్వ అంశాలకు తప్పకుండా చోటు, ప్రాధాన్యత ఉంటుంది. మొదటి నుంచీ అయోధ్య, కాశీ, మధురలలో ఆలయాల నిర్మాణ అంశం బీజేపీ మేనిఫెస్టోలో ఉంటూ వచ్చింది. దీని ప్రకారమే అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మార్గాన్ని సుగమం చేసింది. మతపరమైన అంశాలతో యాత్రలు నిర్వహించిన ట్రాక్ రికార్డు కూడా బీజేపీకి ఉంది. గతంలో బీజేపీ దిగ్గజ నేత ఎల్కే అడ్వానీ నేతృత్వంలో బిహార్ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల్లో మతపరమైన యాత్రలు జరిగాయి. ఈనేపథ్యంలో ప్రస్తుత బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ హిందుత్వ ఎజెండాను బీజేపీ తెరపైకి తెచ్చిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

**అమిత్ షా వ్యాఖ్యలతో అలా మొదలైంది**

ఈ ఏడాది ఆగస్టులో బిహార్లోని సీతామర్హి జిల్లా పునౌరా ధామ్లో సీతామాత ఆలయ నిర్మాణానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునాది రాయి వేశారు. అసెంబ్లీ పోల్స్కు సరిగ్గా కొన్ని నెలల ముందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అనేది వ్యూహాత్మక అంశమేనని రాజకీయ పండితులు అంటున్నారు. ఆ కార్యక్రమంలో అమిత్షా మాట్లాడుతూ, 'రాముడు అనగానే అయోధ్య గుర్తుకొస్తుంది. సీతామాత అనగానే సీతామర్హి గుర్తుకొస్తుంది. సీతామాతకు అంకితమిచ్చే ఆ ఆలయం యావత్ బిహార్ ప్రతిష్ఠను పెంచుతుంది' అని వ్యాఖ్యానించారు. అనంతరం రాష్ట్రంలోని సారన్లోనూ కేంద్ర హోంమంత్రి ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. 'శ్రీరాముడు 500 సంవత్సరాలు ఒక గుడిసెలో నివసించారు. ప్రధాని మోదీ స్వయంగా అయోధ్యలో రామాలయానికి శంకుస్థాపన చేశారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ పనులనూ మోదీజీ పర్యవేక్షించారు. ఇప్పుడు బిహార్లోని పునౌరా ధామ్లో సీతామాత కోసం భవ్య మందిరాన్ని నిర్మిస్తాం' అని షా పేర్కొన్నారు.

**హిందుత్వ అజెండాపైనే దిగ్గజ నేతల ఫోకస్**

అమిత్షా కామెంట్స్కు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అమలు చేసే అజెండాతో లింక్ ఉందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇటీవలే బీజేపీ అభ్యర్థుల నామినేషన్ల ర్యాలీల్లో సీఎంలు యోగి, రేఖ, మోహన్ చేసిన వ్యాఖ్యలను సైతం, షా కామెంట్స్కు కొనసాగింపుగానే చూడాల్సి ఉంటుందన్నారు. ఓటర్లను హిందుత్వ అజెండాతో అనుసంధానించాలని బీజేపీ యత్నిస్తున్న తీరుకు ఇవి నిదర్శనాలని అభిప్రాయపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన రామాయణ సర్క్యూట్ ప్రాజెక్టులో బిహార్లోని సీతామర్హి, బక్సర్, దర్భంగ ఉన్నాయి. ఈ అంశాన్ని సైతం హిందూ ఓటర్లలోకి బలంగా తీసుకెళ్లేందుకు బీజేపీ నేతలు యత్నించే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు.

**అభివృద్ధి vs బురా? : సీఎం యోగి**

బిహార్లోని దానాపూర్ అసెంబ్లీ స్థానం బీజేపీ అభ్యర్థి రామ్కృపాల్ యాదవ్, సహర్సా బీజేపీ అభ్యర్థి అలోక్ రంజన్ ఝూ అక్టోబర్ 16న నామినేషన్లు వేశారు. ఈసందర్భంగా వారు నిర్వహించిన ర్యాలీలలో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'అభివృద్ధి vs బురా?' అనే కోణంలో ఆయన కామెంట్స్ చేయడం గమనార్హం. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుటుంబాన్ని మాత్రమే అభివృద్ధి చేసుకున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ దేశంలోని 140 కోట్ల మంది ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని యోగి తెలిపారు. 'బురా? ధరించిన మహిళలు విదేశాల్లో తీర్థయాత్రలకు వెళ్లే క్రమంలో ఎయిర్పోర్టు తనిఖీల్లో మోహాన్ని చూపిస్తారు. కానీ ఓట్లు వేసేటప్పుడు వారి మోహాన్ని చెక్ చేయొద్దని విపక్ష పార్టీలు వాదిస్తున్నాయి. అలాంటి పార్టీలకు ఓటర్లు దూరంగా ఉండాలి. అక్రమంగా ఎన్నికల్లో గెలిచేందుకు విపక్షాలు యత్నిస్తున్నాయి. దేశ అభివృద్ధి కోసం పరితపించే బీజేపీకి ప్రజలు అండగా నిలవాలి' అని ఉత్తరప్రదేశ్ సీఎం కామెంట్ చేశారు. ఈవిధంగా ఓ మైనారిటీ వర్గాన్ని ఆయన టార్గెట్గా చేశారు. తద్వారా హిందూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు.

**అశోక్ ధామ్ ఆలయం, ఛట్ పూజ : సీఎం రేఖా గుప్తా**

బిహార్ ఉప ముఖ్యమంత్రి, లఖీసరాయ్ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా నామినేషన్ ర్యాలీలో దిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా సైతం హిందుత్వ అంశాలనే ప్రధానంగా ప్రస్తావించారు. లఖీసరాయ్లోని ప్రసిద్ధ అశోక్ ధామ్ ఆలయాన్ని కీర్తిస్తూ, బిహార్ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఛట్ పూజను ప్రస్తావిస్తూ ఆమె తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రధాని మోదీకి బిహార్తో బలమైన అనుబంధం ఉందన్నారు. గత 11 ఏళ్లలో 58 సార్లు రాష్ట్రంలో మోదీ పర్యటించారని ముఖ్యమంత్రి రేఖాగుప్తా గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు గిరిరాజ్ సింగ్, జితన్ రామ్ మాంఝీ కూడా ఈ సభలో ప్రసంగించారు.

**ఇప్పుడు 'మధుర' వంతు : సీఎం మోహన్ యాదవ్**

బిహార్లోని దానాపూర్ స్థానంలో రామ్కృపాల్ యాదవ్, కుమ్రార్ స్థానంలో సంజయ్ గుప్తా, విక్రమ్ స్థానంలో సిద్ధార్థ్ సౌరవ్లు బీజేపీ తరపున నామినేషన్లు దాఖలు చేశారు. ఈసందర్భంగా ఆయా చోట్ల నిర్వహించిన ర్యాలీల్లో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడారు. ఆయన ప్రసంగాలన్నీ హిందుత్వం చుట్టూనే తిరిగాయి. అయోధ్య తర్వాత ఇప్పుడు మధుర వంతు వచ్చిందని, మధురలోని కన్నయ్య చిరునవ్వులు చిందిస్తున్నాడని సీఎం మోహన్ యాదవ్ పేర్కొన్నారు. రామ్కృపాల్ యాదవ్ తొలిసారి దానాపూర్ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కుమ్రార్ స్థానంలో సంజయ్ గుప్తా తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. విక్రమ్ స్థానంలో బీజేపీ తరపున పోటీచేస్తున్న సిద్ధార్థ్ సౌరవ్ గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు.

**'నాణెంలోని బొమ్మాబొరుసు లాంటివి'**

బీజేపీ, హిందుత్వం అనేవి నాణెంలోని బొమ్మాబొరుసు లాంటివి సీనియర్ జర్నలిస్ట్ కుమార్ రాఘవేంద్ర అన్నారు.'ఈ రెండింటిని మనం వేరుచేసి చూడలేం. బీజేపీ రాజకీయ ప్రస్థానమే హిందుత్వ అంశాల పునాదులపై ప్రారంభమైంది. వాటి వల్లే ఆ పార్టీ లాభపడింది. ఒకప్పుడు ఇద్దరు ఎంపీలకే పరిమితమైన బీజేపీ, కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగింది. ప్రస్తుతం దేశంలోని దజనుకుపైగా రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఉన్నాయి. అందుకే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ హిందుత్వ ప్రచార అజెండానే బీజేపీ అమలుపరుస్తోంది' అని రాఘవేంద్ర విశ్లేషించారు.

# జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరిస్తాం

● లద్ధాఖ్ ప్రజల డిమాండ్లకు మంచి పరిష్కారం
● కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి



జమ్మూకశ్మీర్కు తగిన సమయంలో రాష్ట్ర హెూదాను పునరుద్ధరిస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. లద్ధాఖ్ కేంద్రపాలిత ప్రాంత ప్రజలు లేవనెత్తిన డిమాండ్లకు మంచి పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, జమ్మూకశ్మీర్పై కీలక వ్యాఖ్యలు చేశారు."ఆర్టికల్ 370 రద్దు తరువాత, ఉగ్రవాద ప్రభావిత జమ్మూకశ్మీర్ మంచి మలుపు తీసుకుంది. గత తొమ్మిది నెలల్లో ఒక్క స్థానిక వ్యక్తి కూడా ఉగ్రవాద గ్రూప్లో చేరలేదు. 1990ల నుంచి వేర్పాటువాదం చెలరేగుతూ ఉన్న జమ్మూకశ్మీర్లో చూసిన గుణాత్మక మార్పు ఇది. గతంలో పాకిస్థాన్ మన సరిహద్దుల్లోకి వారి ఉగ్రవాదులను పంపాల్సిన అవసరం లేదని భావించేది. పాక్ మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచి, మనకే వ్యతిరేకంగా పనిచేసేలా చేసేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జమ్మూకశ్మీర్ ప్రజలు తాము భారతదేశం మొత్తానికి చెందిన వారమని, దేశం మొత్తం తమదని భావిస్తున్నారు. ఇప్పుడు జమ్మూకశ్మీర్లో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడింది. ఇప్పటికే పంచాయితీ, మున్సిపల్, శాసనసభ ఎన్నికలు కూడా జరిగాయి. రాజ్యసభ ఎన్నికలు కూడా కొంతకాలం తరువాత జరుగుతాయి."

**అమిత్ షా, కేంద్ర హెూంశాఖ మంత్రి**

ప్రమాణ స్వీకారం చేసి ఏడాది గడిచినా రాష్ట్ర హెూదా పునరుద్ధరించకపోవడంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై కూడా అమిత్ షా స్పందించారు. "అతను (ఒమర్ అబ్దుల్లా) రాజకీయపరమైన ఒత్తిడి వల్ల అలా చెబుతుండవచ్చు. కానీ జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హెూదా తగిన సమయంలో పునరుద్ధరించబడుతుంది. అది కూడా అతనితో చర్చల తర్వాతనే జరుగుతుంది" అని అమిత్ షా స్పష్టం చేశారు.

**కాస్త ఓపికగా ఉండండి!**

మరోవైపు లద్ధాక్లో ఇటీవల జరిగిన ఆందోళనల గురించి అమిత్ షా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం "లేహ్, కార్గిల్ కమిటీలతో చర్చలు" జరుపుతోందని అన్నారు. "ప్రజలు కాస్త ఓపికగా ఉండాలని మేము కోరుతున్నాం. వారి న్యాయమైన డిమాండ్లు అన్నింటికీ మంచి పరిష్కారం లభిస్తుంది" అని పేర్కొన్నారు. లద్ధాక్ రాజకీయ, పౌర సమాజాలకు ప్రాతినిధ్యం వహించే లేహ్ అపెక్స్ బాడీ, కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ సంయుక్త నాయకత్వంను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**వాంగ్ చుక్ పరిస్థితి ఏమిటి?**

కొందరు నిరసనకారులు లేహ్లోని బీజేపీ కార్యాలయాన్ని తగలబెట్టడం, కొన్ని ఇతర ప్రభుత్వ భవనాలను ధ్వంసం చేయడం లాంటి పనులు చేశారు. వారిని సోనమ్ వాంగ్చుక్ రెచ్చగొట్టారని పేర్కొంటూ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. దీని గురించి కేంద్ర హెూంమంత్రిని ప్రశ్నించగా, "ప్రజల డిమాండ్ల గురించి నేను మాట్లాడగలను. కానీ వ్యక్తి గురించి మాట్లాడలేను. వాంగ్చుక్ కేసు ప్రస్తుతం కోర్టు ముందు ఉంది. ఆధారాల ఆధారంగా న్యాయస్థానం తగిన నిర్ణయం తీసుకుంటుంది" అని అన్నారు.

**మావోయిస్టులను అంతం చేస్తాం!**

"గిరిజన ప్రాంతాలను బలవంతంగా అభివృద్ధికి దూరం చేయడం పాపం" అని అల్ట్రా-వామపక్ష భావజాలాన్ని అమిత్షా దుయ్యబట్టారు. ప్రభుత్వం మావోయిస్టు తిరుగుబాటును కచ్చితంగా అణచివేస్తుందని స్పష్టం చేశారు. "ప్రధాని మోదీ అధికారంలో ఉన్న 11 ఏళ్లలో మేము కనీసం 600 మావోయిస్టు శిబిరాలను కూల్చేశాం. వాటి ఆర్థిక వనరులను నాశనం చేశాం. వారికి ఆయుధాలు చేరకుండా చేశాం. 2026 డిసెంబర్ 31 నాటికి మావోయిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తాం" అని అమిత్షా పేర్కొన్నారు.

**త్వరలోనే రాష్ట్ర హెూదా వస్తుందని ఆశిస్తున్నా: ఒమర్ అబ్దుల్లా**

జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హెూదా తప్పక వస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆశాభావం వ్యక్తం చేశారు. "పార్లమెంట్లో మూడు దశలు ఉన్నాయని చెప్పారు. డీలిమిటేషన్, ఎన్నికలు, రాష్ట్ర హెూదా. మొదటి రెండు పూర్తి అయ్యాయి. ఇక మూడోది కూడా జరుగుతుందని ఆశిస్తున్నాం. అయితే రాష్ట్ర హెూదా పునరుద్ధరణ కోసం బీజేపీతో పొత్తు పెట్టుకోం. ఎందుకంటే ఇతరులు చేసిన తప్పులను నేను పునరావృతం చేయాలని అనుకోవడం లేదు" అని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

# పుతిన్ అరెస్ట్ ?

● ట్రంప్‌తో పుతిన్ భేటీ.. వేదికగా అలాస్కా ● ఐసీసీ జారీ చేసిన వారెంట్ కింద పుతిన్‌ను అరెస్ట్ చేస్తారంటూ కథనాలు



వాషింగ్టన్ : అమెరికా రాష్ట్రం అలాస్కా లో భేటీ తర్వాత.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి సమావేశం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి . ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధాన్ని ముగించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోన్న ట్రంప్.. ఈసారి ఐరోపాకు చెందిన హంగరీ దేశంలో పుతిన్తో భేటీ కానున్నారు. దీనికి సంబంధించిన ఇంతవరకు తేదీలు ఖరారు కాలేదు. ఈ మీటింగ్ వేళ.. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీసీ) జారీ చేసిన వారెంట్ కింద పుతిన్ అరెస్టు చేస్తారంటూ వార్తలు వస్తున్నాయి.ఐసీసీకి ప్రత్యేకంగా పోలీసు దళం అంటూ ఏదీ లేకపోవడంతో సొంతంగా అరెస్టులు చేయలేదు. అరెస్టు వారెంట్ను అమలు చేయడానికి సభ్య దేశాలపై ఆధారపడుతుంది. దీనిప్రకారం.. రష్యా అధ్యక్షుడి విమానం తమ గగనతలంలోకి ప్రవేశించగానే హంగరీ, దాని పొరుగుదేశాలు సెర్బియా, రొమేనియా ఆయన్ను అరెస్టు చేసేందుకు వీలు ఉంటుంది. దీనికి సంబంధించి జర్మనీ నుంచి హంగరీకి రిక్వెస్ట్ కూడా వచ్చింది. ఐసీసీలో హంగరీ సభ్యదేశమే అయినప్పటికీ.. ఏప్రిల్లోనే దానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. అయినాసరే, అరెస్టు చేయడానికి అవకాశం ఉంటుంది. 15 ఏళ్లుగా అధికారాన్ని చెలాయిస్తోన్న ఒర్బన్పై సొంత ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఉక్రెయిన్కు మద్దతు ఇస్తోన్న ఆ దేశాలు.. రష్యాను ఏకాకిని చేయాలని ఆంక్షల రూపంలో ఎప్పటినుంచో ప్రయత్నం చేస్తున్నాయి. పుతిన్ అరెస్టు కోసం పట్టుపట్టకుండా ఆయన విమానం బుడాపెస్ట్ (హంగరీ రాజధాని) చేరుకొని సమావేశం జరిగేలా మినహాయింపులు ఇవ్వక తప్పని పరిస్థితి. కాగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్పై అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీసీ) 2023లో అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఉక్రెయిన్లోని చిన్నారులను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై అరెస్ట్ వారెంట్ జారీ చేసినట్లు తెలిపింది.

# 'మౌని బాబా'గా మారిన మోదీ

● ప్రధాని మోదీపై : జైరాం రమేశ్ వ్యంగ్యాస్త్రాలు ● చైనాతో వాణిజ్యలోటు 54.4 బిలియన్ డాలర్లకు పెరిగిందన్న కాంగ్రెస్



న్యూఢిల్లీ : రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు నిలిపివేయనుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న నేపథ్యంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఎదురుదాడి చేసింది. ఆపరేషన్ సిందూర్ను తానే ఆపానని, రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను తగ్గించనుందని ట్రంప్ అంటే ప్రధాని మోదీ ఒక్కసారిగా మౌనమునిగా మారారంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్లో ఓ పోస్టు పెట్టారు. అంతేకాకుండా ఏప్రిల్-సెప్టెంబర్ మధ్యకాలంలో చైనాతో వాణిజ్యలోటు 54.4బిలియన్ డాలర్లకు పెరిగినట్లు తెలిపారు. గతేడాది ఇదేకాలానికి 49.6 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు జైరాం రమేశ్ చెప్పారు.ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత విదేశాంగ శాఖ రష్యా నుంచి చమురు దిగుమతులను తగ్గించే విషయమై ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారన్న ట్రంప్ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ఈ సందర్భంగా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, దేశంలో వినియోగదారుల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. భారత దిగుమతి విధానాలు పూర్తిగా ఆ లక్ష్యంపైనే ఆధారపడి ఉంటాయని తేల్చి చెప్పారు."అస్థిర ఇంధన పరిస్థితుల్లో భారత వినియోగదారులకు ప్రయోజనం కలిగించేలా వ్యవహరించడమే మా ప్రాధాన్యత. భారత దిగుమతి విధానాలు పూర్తిగా ఆ లక్ష్యంపై ఆధాపడి ఉంటాయి. స్థిరమైన ఇంధన ధరలు, సురక్షితమైన సరఫరాలను నిర్ధారించడం మా ఇంధన విధానం రెండు లక్ష్యాలు. మా ఇంధన వనరులను విస్తృత-ఆధారం చేయడం మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా తగిన విధంగా వైవిధ్యపరచడం ఇందులో ఉన్నాయి. అమెరికాకు సంబంధించినంతవరకు, మేము చాలా సంవత్సరాలుగా మా ఇంధన సేకరణను విస్తరించడానికి ప్రయత్నిస్తున్నాం. గత దశాబ్దంలో ఇది క్రమంగా అభివృద్ధి చెందింది. దేశంతో ఇంధన సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి ప్రస్తుత పరిపాలన ఆసక్తి కనబరిచింది" అని ఆయన అన్నారు.భారత్పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు ఉక్రెయిన్లో శాంతిని నెలకొల్పాలని, రష్యాతో ఇంధన సంబంధాలను తగ్గించుకోవాలని ప్రపంచ దేశాలపై విధిస్తున్న భౌగోళిక రాజకీయ ఒత్తిడి గురించి ట్రంప్ ఇదివరకే ప్రస్తావించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం వల్ల మాస్కో జరుగుతున్న సైనిక చర్యకు ఆజ్యం పోస్తుందని వ్యాఖ్యానించారు. రెండు సంవత్సరాలుగా రష్యా- ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ముగించే అంశంపై చర్చలు జరిపేందుకు ట్రంప్ జెలెన్స్కీతో వైట్హౌస్లో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా ఆయన రష్యా నుంచి భారత్ ఇక చమురు కొనుగోలు చేయదని పేర్కొన్నారు. ఇప్పటికే వాటిని తగ్గించుకుందని వ్యాఖ్యానించారు. ఇంతకుముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రకటనలే చేశారు. ఈ చమురు కొనుగోళ్లు ఆపేయడంపై తనకు మోదీ నుంచి హామీ వచ్చిందంటూ ట్రంప్ పేర్కొన్నారు. అయితే, భారత్ వాటిని ఖండించింది. ఇరువురి నేతల మధ్య అలాంటి సంభాషణ జరగలేదని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత వినియోగదారుల ప్రయోజనాల మేరకే ఇంధన కొనుగోలు ఎంపికల్లో ప్రాధాన్యం ఉంటుందని తేల్చిచెప్పింది.



"సృజనాత్మకత అనేది కనిపెట్టడం, ప్రయోగాలు చేయడం, పెరగడం, రిస్క్ తీసుకోవడం, నియమాలను ఉల్లంఘించడం, తప్పులు చేయడం మరియు ఆనందించడం."
- మేరీ లౌ కుక్



"జీవితాన్ని ఆకర్షణీయంగా ఉంచేది ఆత్మ యొక్క స్థిరమైన సృజనాత్మకత."
- దీపక్ చోప్రా



"కళ మనల్ని మనం కనుగొని అదే సమయంలో మనల్ని మనం కోల్పోయేలా చేస్తుంది." - థామస్ మెర్టన్

# డ్రెడ్జ్ గోదావరి ప్రారంభోత్సవం

● కొచ్చిన్ షిప్ యార్డ్ లో ప్రాంభించిన విశాఖ పోర్ట్ చైర్ పర్సన్ ● ప్రపంచంలోనే తొలి 12,000 ఎట బీగల్ సిరీస్ డ్రెడ్జర్ నిర్మాణం



మేజర్ న్యూస్, సిటీ బ్యూరో: భారతదేశంలోని అగ్రగామి డ్రెడ్జింగ్ సంస్థ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, పరదీప్ పోర్ట్ అథారిటీ, దీండయాళ్ పోర్ట్ అథారిటీ (కాండ్లా) మరియు జవహర్లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ (నవా శేవా)లతో కూడిన కన్సార్టియం ఆధ్వర్యంలో చరిత్ర సృష్టించింది.కోచిన్ షిప్యార్డ్ లిమిటెడ్ లో నిర్మించబడిన తమ తాజా నౌక లి"డ్రెడ్జ్ గోదావరి"లిని ఘనంగా ఆవిష్కరించారు.విశాఖపట్నం పోర్ట్ అథారిటీ మరియు డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త చైర్ పర్సన్ డా అంగముత్తు కొచ్చిన్ పోర్ట్ చైర్మన్ తో కలిసి డ్రెజ్జర్ ను శనివారం కొచ్చిన్ షిప్ యార్డ్ లో లాంఛనంగా ప్రారంభించారు."డ్రెడ్జ్ గోదావరి" ప్రపంచంలోనే తొలి 12,000 ఘన మీటర్ల సామర్థ్యం కలిగిన బీగల్ సిరీస్ డ్రెడ్జర్, ఇది ప్రపంచ డ్రెడ్జింగ్ రంగంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. అత్యాధునిక సాంకేతికత మరియు ఆధునిక ఇంజినీరింగ్తో రూపొందించబడిన ఈ నౌక, అధిక సామర్థ్యం, ఖచ్చితత్వం మరియు పర్యావరణ హితను కలగలిపిన తదుపరి తరం డ్రెడ్జర్గా నిలుస్తోంది.అంతర్జాతీయ డిజైన్ మరియు సాంకేతిక భాగస్వాములతో కలిసి కోచిన్ షిప్యార్డ్ లిమిటెడ్ నిర్మించిన డ్రెడ్జ్ గోదావరి, అధునాతన ఆటోమేషన్ సిస్టమ్స్, అత్యంత సమర్థవంతమైన డ్రెడ్జింగ్ మెకానిజంలు మరియు మెరుగైన భద్రతా – పర్యావరణ వ్యవస్థలతో భారత నౌకా నిర్మాణ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తోంది.

**ఈ సందర్భంగా పోర్ట్ చైర్ పర్సన్ డా అంగముత్తు మాట్లాడుతూ**

"డ్రెడ్జ్ గోదావరి ప్రారంభం డీసీఐఎల్కు మాత్రమే కాకుండా భారత సముద్ర రంగానికి కూడా గర్వకారణమైన ఘట్టమని వెల్లడించారు. ఈ మైలురాయి మన దేశీయ డ్రెడ్జింగ్ సామర్థ్యాలను అభివృద్ధి చేసే దిశలో, ఆవిష్కరణను ప్రోత్సహించే దిశలో, మరియు భారత్ను ప్రపంచ సముద్ర శక్తిగా తీర్చిదిద్దే దిశలో మన అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు.

ప్రస్తుతం డీసీఐఎల్ దేశ వ్యాప్తంగా సుమారు 120 మిలియన్ ఘన మీటర్ల డ్రెడ్జింగ్ పనిలో 60 మిలియన్ ఘన మీటర్లను నిర్వహిస్తోంది. "డ్రెడ్జ్ గోదావరి" చేరికతో ఈ సామర్థ్యం 80 మిలియన్ ఘన మీటర్లకు పెరగనుంది. ఇది డీసీఐఎల్ యొక్క "మేక్ ఇన్ ఇండియా" మరియు "ఆత్మనిర్భర్ భారత్" కార్యక్రమాలకు అనుగుణంగా,



దేశంలో డ్రెడ్జింగ్ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, పోర్ట్ ఆధారిత అభివృద్ధిని ప్రోత్సహించడం మరియు స్థిరమైన సముద్రాభివృద్ధికి దోహదపడే లక్ష్యాన్ని మరింత బలపరుస్తోందని చైర్ పర్సన్ తెలియజేశారు. ఇక డీసీఐఎల్ గురించి చెప్పాలంటే భారతదేశంలోని ప్రముఖ డ్రెడ్జింగ్ సంస్థ. ప్రధాన మరియు చిన్న పోర్టులు, భారత నౌకాదళం మరియు ఇతర సముద్ర సంస్థలకు డ్రెడ్జింగ్ మరియు అనుబంధ సేవలను అందిస్తోంది.

విశాఖపట్నం, పరదీప్, దీండయాళ్ (కాండ్లా) మరియు జవహర్లాల్ నెహ్రూ పోర్టులతో కూడిన కన్సార్టియం ఆధ్వర్యంలో పనిచేస్తున్న డీసీఐఎల్, దేశ నావిగేషన్ మార్గాలను సంరక్షించడంలో మరియు బ్లూ ఎకానమీ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.అలాగే కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ పోర్ట్స్, షిప్పింగ్ మరియు వాటర్వేస్ మంత్రిత్వ శాఖకు చెందిన కోచిన్ షిప్యార్డ్ లిమిటెడ్ భారతదేశంలో అగ్రగామి నౌకా నిర్మాణ మరియు మరమ్మత్తు సంస్థ. దేశంలోని అత్యాధునిక నౌకలను విజయవంతంగా నిర్మించి, భారత నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని మరియు అంతర్జాతీయ సముద్ర స్థాయిని పెంపొందించడంలో కొచ్చిన్ షిపయార్డ్ ముఖ్య పాత్ర పోషిస్తోంది.

## పచ్చదనం, పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

● జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ లబ్ధి ● విద్యారంగంలో సంస్కరణలకు మంత్రి లోకేశ్ శ్రీకారం ● పాఠశాల విద్య బలోపేతానికి మంత్రి లోకేశ్ కృషి
● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అద్దంకి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం నాడు అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో కలిసి మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. మేదరమెట్ల గ్రామ పంచాయతీలో దీనికి సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత కార్యక్రమంలో భాగంగా మేదరమెట్ల సెంటర్లోని గాంధీ విగ్రహానికి మంత్రి పూలమాల వేశారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి స్మార్ట్ బజార్ వరకు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటారు. ర్యాలీ అనంతరం అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మేదరమెట్ల గ్రామ పంచాయతీలో ఇంకుడు గుంతలను ప్రారంభించారు. మేదరమెట్ల నుంచి తమ్మవరం వరకు రూ. 1.44 కోట్లతో నిర్మించిన బీ.టీ రోడ్డును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమానికి పెద్ద పీట వేసిందని అన్నారు. పరిసరాల పరిశుభ్రతను ప్రజలు తమ కర్తవ్యంగా భావించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలలో మూడో శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర %–% స్వర్ణాంధ్ర గా తీసుకొచ్చిందని తెలిపారు. మహిళలు ఇంట్లో పనికిరాని వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తగా పంచాయతీకి అప్పగిస్తే.. సిబ్బంది వ్యర్థాలను వర్మీ కంపోస్టు ఎరువులుగా తయారు చేసి రైతులకు అందించడానికి చర్యలు తీసుకుంటారని మంత్రి వివరించారు. మేదరమెట్ల గ్రామ పంచాయతీలో అవసరం మేర పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మేదరమెట్ట గ్రామంలో రూ. 80 లక్షలతో సైడ్ డ్రైన్లను నిర్మించామని.. రెండవ దశలో మరో రూ. 2 కోట్లతో సీసీ రోడ్లను, సైడ్ కాలువలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే మేదరమెట్ల ఎస్టీ కాలనీలో సైడ్ కాలువలు నిర్మాణం కోసం రూ.25 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. మేదరమెట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ లో 400 మంది విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశామని ఆయన చెప్పారు. జలజీవన్ మిషన్ క్రింద మూడు కోట్ల రూపాయలతో త్రాగునీరు అందించడానికి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. మేదరమెట్ల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సైడ్ కాలువ నిర్మించడానికి అంచనాలు తయారు చేయవలసిందిగా అధికారులను ఆదేశించామని త్వరలో నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. లిప్లాస్టిక్ రహిత జిల్లాగా బాపట్లలి బాపట్ల జిల్లాలో ప్లాస్టిక్ నిషేధించడానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అద్దంకి మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో ప్లాస్టిక్ నిషేధించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. మేదరమెట్ల గ్రామ పంచాయతీలో విద్యుత్ సమస్యను తొలగించడానికి 700 కరెంటు స్తంభాలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. పర్యావరణ పరిరక్షణ దిశగా అటవీ శాఖ అధికారులు ప్రతి ఇంటికి ఒక మొక్కను పంపిణీ చేయాలని ఆదేశించారు. మొక్కలను పెంచే విధంగా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. మొక్కల పెంపకానికి అవసరమైన గ్రీన్ గార్డులను అందజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటామని గుర్తు చేశారు. లిసూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్లి కొరిశపాడు మండలం మేదరమెట్ల, అద్దంకి టౌన్ బంగ్లా రోడ్ ప్రాంతాల్లో జరిగిన "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" అవగాహన కార్యక్రమాల్లో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. అమలులోకి వచ్చిన కొత్త జీఎస్టీ స్లాబులపై వ్యాపారులకు, వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ, ప్రతి దుకాణం ముందు జీఎస్టీ వివరాలు బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం జీఎస్టీ శాతాన్ని తగ్గించిందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. లి356 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీలి అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గురకాయపాలెం పాఠశాల విద్యార్థులకు 356 సైకిళ్లను రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా సైకిళ్ల పంపిణీ చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేల సైకిళ్లు పంపిణీ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని దశలవారీగా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుదూర ప్రాంతాల్లో నివసించే విద్యార్థులు రవాణా సౌకర్యాల లేమితో చదువు మధ్యలో మానేయకూడదనే సంకల్పంతో, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత సైకిళ్లు అందజేస్తున్నామని అన్నారు. గ్రామీణ విద్యా పురోభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి చిన్నారి విద్యావకాశాలు పొందేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. విద్యారంగంలో సంస్కరణలకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని, రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యను బలోపేతం చేసే దిశగా ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

# 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం

## రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : దేశ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం శాంతి భద్రతల పరిరక్షణలో అసాంఘిక శక్తులతో ప్రతి రోజూ ధైర్యంగా పోరాడుతూ తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీసు సిబ్బందికి నివాళు లర్పించేందుకు అక్టోబర్ 21వ తేదీని "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం"గా ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ దినం పోలీసు సేవలో అత్యున్నత త్యాగం చేసిన వీర జవాన్లను స్మరించుకునే రోజు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి వారు చూపిన సేవా భావానికి చిహ్నం.1959 అక్టోబర్ 21న లడాఖ్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్స్ వద్ద భారత సరిహద్దులను కాపాడుతున్న CRPF విభాగానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ కరమ్ సింగ్ నేతృత్వంలోని పెట్రోల్ పార్టీపై చైనా దళాలు ఆకస్మికంగా మెరుపుదాడి చేశాయి. ఆ సమయంలో అత్యంత ప్రతికూల వాతావరణంలో, సముద్రమట్టానికి 16,000 అడుగుల ఎత్తులో, ఆ పార్టీకి చెందిన పది మంది ధైర్యవంతమైన జవాన్లు శత్రువుతో చివరి శ్వాసవరకు పోరాడి వీరమరణం పొందారు. వారి అమరత్యాగాన్ని స్మరించుకునే సూచకంగా అక్టోబర్ 21వ తేదిని దేశం మొత్తం "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం"గా పాటించడం జరుగుతోంది.

1. 21-10-2025 న ఆరంభమైన సంస్మరణ కార్యక్రమాలు జాతీయ ఐక్యతా దినోత్సవం అనగా 31-10-2025న ముగుస్తాయి. అన్ని పోలీసు జిల్లాలు/కమిషనరేట్లు, బెటాలియన్లు మరియు శిక్షణ కళాశాలలు/కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

2. దేశ భద్రత కోసం వారు చేసిన త్యాగాల గురించి సమాజంలో అవగాహన కల్పించేందుకు అమరవీరుల స్మారకార్థం పోలీసు సిబ్బంది ఈ రోజుల్లో వరుస కార్యక్రమాలను చేపడతారు.

3. అక్టోబర్ 21వ తేదీన APSP- 6వ బెటాలియన్, మంగళగిరిలో స్మృతి పరేడ్ నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా దేశంలో గత సంవత్సరంలో ప్రాణాలను అర్పించిన సిబ్బంది అందరి వివరాలను చదివి శ్రద్ధాంజలి ఘటిస్తారు. స్మృతి పరేడ్ ఆవరణలో అసువులు బాసిన అమరుల చిత్రపటాలను ప్రదర్శించడంతో పాటుగా వారు ప్రజా శ్రేయస్సు కోసం శాంతిభద్రతల స్థాపనకోసం చేసిన కృషిని కథనాల రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ అధికారులు రోజువారీ విధుల్లో, రెస్క్యూ ఆపరేషన్లలో, ప్రకృతి విపత్తులలో చేసిన ఉత్తమ పనితనాన్ని కూడా ఫోటోల రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది. 4. అలాగే పోలీస్ అధికారులు తమ అధికార పరిధిలోని అమరవీరుల పోలీసు సిబ్బంది గ్రామాలు /పట్టణాలు/పాఠశాలలను సందర్శిస్తారు మరియు అక్టోబర్ 22 నుండి 30 మధ్య కాలంలో సంబంధిత పోలీస్ స్టేషన్లలో వారి ఫోటోలను ఉంచడం, అమరులయిన పోలీసుల త్యాగాలను, వారు సమాజహితం కోసం చేసిన గొప్ప పనులను స్థానిక ప్రజానీకానికి వివిధ మాధ్యమాల ద్వారా తెలియజేస్తారు.

5. పోలీసు అమరవీరుల త్యాగాలను తెలియజేస్తూ అక్టోబర్ 22 నుండి 31 వరకు విజయవాడలో "ఓపెన్ హౌస్" (ఎగ్జిబిషన్) పేరుతో అవగాహన కార్యక్రమలను అలాగే అక్టోబర్ 26 మరియు 27 తేదీలలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో "ఓపెన్ హౌస్" నిర్వహించబడుతుంది. ఈ ఎగ్జిబిషన్ లో అసువులు బాసిన అమరుల చిత్రపటాలను ప్రదర్శించడంతో పాటుగా వారు ప్రజా శ్రేయస్సు కోసం శాంతిభద్రతల స్థాపనకోసం వారు చేసిన కృషిని కథనాల రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ అధికారులు రోజువారీ విధుల్లో, రెస్క్యూ ఆపరేషన్లలో, ప్రకృతి విపత్తులలో చేసిన ఉత్తమ పనితనాన్ని కూడా ఫోటోల రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది.

6. మరణించిన సిబ్బంది కుటుంబాలను సీనియర్ పోలీస్ అధికారులు పరామర్శించి, వారికి సమస్యలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించేందుకు మరియు వారి బాగోగుల కోసం కృషి చేయడం జరుగుతుంది. అమరులైన పోలీస్ అధికారుల గ్రామాలు సందర్శించి వారి సేవలను స్థానిక విద్యాసంస్థల్లో ప్రత్యేకంగా ప్రదర్శించడం జరుగుతుంది. సంభందిత పోలీస్ స్టేషన్లలో వారి ఫోటోలను పెట్టి వారి సేవలను గుర్తించడం జరుగుతుంది. అమరవీరుల ఫోటోలను వారు చదివిన ప్రాథమిక పాఠశాలలు, కళాశాలల్లో ప్రదర్శించడం జరుగుతుంది.7. అక్టోబర్ 24 నుండి 27 వరకు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు, పోలీసు సిబ్బందికి, వారి పిల్లలకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించబడతాయి.

8. ప్రతి జిల్లా / పోలీస్ హెడ్ క్వార్టర్ లో 28-10-2025 న పోలీసు సిబ్బంది మరియు సాధారణ ప్రజానీకం కోసం మెడికల్ శిబిరాలు నిర్వహించబడతాయి.

9. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పోలీసుశాఖ ప్రజాశ్రేయస్సు, శాంతిభద్రతల స్థాపనకోసం చేస్తున్న శ్రమను గుర్తిస్తూ ప్రజలకు తెలిసేలా సెమినార్లను, సమావేశాలను ఏర్పాటుచేయడం జరుగుతుంది.

10. క్రీడలు- మారథాన్ ల నిర్వహణబీ విజయవాడ నగర కమీషనర్ ఆధ్వర్యంలో 10 కిలోమాటర్ల మారథాన్ పరుగును నిర్వహించడం జరుగుతుంది. ఈ మారథాన్ పరుగులో ప్రముఖ వ్యక్తులు, సాధారణ ప్రజానీకం పోలీసులతో మమేకమై అమరులకు నివాళులు అర్పిస్తూ వారి స్మృతిలో ఈ పరుగును పూర్తిచేయడం జరుగుతుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కూడా వివిధ క్రీడా పోటీలు, పరుగుపందాలను నిర్వహించడం జరుగుతుంది.

11. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో దేశ స్వాతంత్ర్య పోరాటం, పోలీసులు సమాజహితం కోసం చేస్తున్న కృషిని ప్రతిభింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.12. అమరులయిన పోలీస్ అధికారుల వారసులు, పిల్లలు, వారి కుటుంబీకులు సాధించిన విజయాలను గుర్తించి వారిని సన్మానించడం జరుగుతుంది.

13. బ్యాండ్ ప్రదర్శనలు: విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి వంటి ప్రధాన నగరాలలో రాష్ట్ర స్థాయి బ్యాండ్ ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుంది.

14. ఉగ్రవాద నిరోధక/ రెస్క్యూ మరియు రిలీఫ్ ఆపరేషన్ల మాక్ డ్రిల్స్: ఉగ్రవాద దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టడం/ఎదుర్కోవడం మరియు విపత్తుల సమయంలో ప్రాణాలను ఎలా రక్షించాలో చూపించే మాక్ డ్రిల్ ఫిల్మును ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే పోలీస్ వెబ్సైట్ మరియు యూట్యూబ్ ఛానెళ్ల ద్వారా కూడా ప్రసారం చేయడం జరుగుతుంది.15. రాష్ట్రీయ ఐక్యత దినోత్సవం: 31 అక్టోబర్ 2025 ఉదయం, ప్రతి జిల్లాలో యూనిటీ రన్ (Unity Run) నిర్వహించడంతో పాటుగా 31 అక్టోబర్ 2025 న సాయంత్రం, ప్రతి యూనిట్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ అమర వీరుల స్మృతిలో కొవ్వొత్తుల ర్యాలీ (Candle Rally) నిర్వహించబడుతుంది.16. పోలీసు సిబ్బంది మరియు మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాల కోసం ప్రభుత్వం మరియు పోలీసు శాఖ చేపట్టిన సంక్షేమ చర్యలు:

1. ఆరోగ్య భద్రత: ఏపీ పోలీసు వ్యవస్థలో ఆరోగ్య భద్రత అనేది ఒక ముఖ్యమైన, ప్రశంసాత్మకమైన సంక్షేమ ఆరోగ్య పథకంగా చెప్పుకొనవచ్చు. దీనిని 1999 లో Trust Act కింద ఏర్పాటు చేసి దీనిని సిబ్బంది యొక్క ఆరోగ్యం, వైద్యం కొరకు ఉపయోగిస్తున్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాన్ని దేశంలో అత్యుత్తమ ఆరోగ్య భద్రత సంక్షేమ కార్యక్రమంగా పేర్కొనవచ్చు దేశంలోని అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ పథకాలలో ఒకటిగా గుర్తించబడింది.ఈ భద్రత పథకం లో సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత మొత్తాన్ని స్కీమ్ ద్వారా దాచుకొని, సంక్షేమ శాఖ లోని ఆరోగ్య భద్రత విభాగం ద్వారా వైద్యానికి అవసరమైనప్పుడు తమకు గాని తమ కుటుంబ సభ్యులకు వైద్యం చేయించుటకు ఉపయోగపడేట్టుగా చేస్తున్నారు.ఈ భద్రత సంక్షేమ పథకంలో కానిస్టేబుల్ నుండి SI వరకు రూ.135/- మరియు C.I. ఆపై వారికి రూ.200/- గా నిర్ణయించబడినది. అనారోగ్యంతో బాధపడుతున్న సిబ్బంది అలాగే వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వంచే గుర్తింపబడిన ఆంధ్రప్రదేశ్ మరియు హైదరాబాద్ లో ఉన్న ఆసుపత్రుల ద్వారా చికిత్స పొందవచ్చు. ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అయ్యి వైద్య సహాయం కోరుకునే సిబ్బంది రాష్ట్రంలోని పోలీస్ శాఖ ద్వారా గుర్తించబడిన ఏదైనా ఆసుపత్రులతో పాటు హైదరాబాద్ లో ఉన్న ఆసుపత్రులలో సైతం తగిన వైద్య సహాయం పొందవచ్చు.

2. భద్రత: సొసైటీస్ చట్టం కింద 1997లో "ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ ఉద్యోగుల బెనివలెంట్ అండ్ త్రిఫ్ట మ్యూచువల్ అసోసియేషన్" పేరుతో ప్రారంభించబడిన ఈ పథకం ఏర్పడినప్పటి నుండి పోలీసు సిబ్బందికి అత్యుత్తమ సేవలను అందిస్తోంది.ఈ పథకం నేరుగా ఆంధ్రప్రదేశ్ – డిజిపి గారి పర్యవేక్షణలో పనిచేస్తుంది. డిపార్ట్మెంట్ లోని అన్ని వర్గాల ఉద్యోగులు నెలకు వరుసగా రూ. 1000 (PC & ASI) మరియు రూ 2000 (SI మరియు అంతకంటే ఎక్కువ ర్యాంక్ అధికారులు చందా చెల్లిస్తారు. పదవీ విరమణ సమయంలో 5% వడ్డీతో ఇది తిరిగి చెల్లించబడుతుంది. ఈ సబ్ స్క్రిప్షన్ల ద్వారా వచ్చిన నగదును హౌసింగ్ లోన్, మ్యారేజ్ లోన్ అలాగే పిల్లలను ఉన్నత చదువులు చదివించడానికి ఎడ్యుకేషన్ లోన్ మరియు వ్యక్తిగత రుణాల పేరుతో ఇతర ప్రయోజనాల కోసం రుణాలను అందించడం జరుగుతుంది.

17. పోలీసు కుటుంబాల సంక్షేమం కోసం A.P పోలీస్ వెల్ఫేర్ సొసైటీ చేపట్టిన కార్యక్రమాల వివరాలు (25-10-2024 నుండి 30-09-2025 వరకు)

1) ఆరోగ్య పరిరక్షణ: జూలై 2024 నుండి సెప్టెంబర్ 2025 మధ్య కాలంలో 72,000 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, హోం గార్డులు, పరిపాలనా సిబ్బంది, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల వార్షిక ఆరోగ్య పరీక్షల కోసం రూ.8.25 కోట్ల వ్యయం చేయబడింది.

2) ఉచిత బీమా కవరేజీ: డిసెంబర్ 2022 నుండి నిలిపివేయబడిన "గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్"ను పునరుద్ధరించడం జరిగింది. సెప్టెంబర్ 29 నుండి అన్ని హోదాల్లోని పోలీసు సిబ్బందికి రూ.20 లక్షల నుండి రూ.45 లక్షల వరకు ఉచిత బీమా కవరేజీ కల్పించబడింది. ఈ బీమా ప్రీమియం కోసం రూ.7.68 కోట్లు చెల్లించబడింది.

3) విద్యా ప్రోత్సాహకాలు: జూలై 2025లో పోలీసు కుటుంబాల 2,266 మంది విద్యార్థులకు (పోలీసు వీరమరణం పొందిన కుటుంబ సభ్యుల పిల్లలతో సహా) మెరిట్ మరియు మెరిటోరియస్ స్కాలర్షిప్లుగా రూ.4.67 కోట్ల రూపాయలను మంజూరు చేయబడింది.

4) మరణ సహాయం: మరణ సమాచారం అందిన వెంటనే అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.3.66 కోట్లు 366 మంది మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు చెల్లించబడింది.

5) ఎక్స్గ్రేషియా (ప్రత్యేక సానుభూతి సహాయం): విధి నిర్వహణలో మరణించిన పోలీసు సిబ్బందికి మొత్తం రూ.37.00 లక్షలు ఎక్స్గ్రేషియా రూపంలో చెల్లించబడింది.

6) వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం: దీర్ఘకాలిక వ్యాధులు లేదా ప్రమాదాల కారణంగా గాయపడిన, అనారోగ్యానికి గురైన పోలీసు సిబ్బందికి చికిత్స నిమిత్తం రూ.76.78 లక్షలు మంజూరు చేయబడింది.

7) వివాహ & వైద్య రుణాలు: గత ఆరు నెలల్లో వివాహాలు మరియు వైద్య అవసరాల కోసం వడ్డీ లేని రుణాల రూపంలో రూ.2.52 కోట్లు చెల్లించబడింది.

8) ఉచిత ఔషధాల సరఫరా: పోలీసు కుటుంబాల ఆరోగ్య సంరక్షణలో భాగంగా యూనిట్ ఆసుపత్రులకు రూ.3.20 కోట్ల విలువైన మందులు ఉచితంగా సరఫరా చేయబడింది.

9) సెంట్రల్ పోలీస్ క్యాంటీన్లు: సీపీసీ కెంటీన్ల ద్వారా పోలీసు కుటుంబాలకు సరుకులు, విద్యుత్, ఎలక్ట్రానిక్, గృహోపకరణాలు తక్కువ ధరకే అందించబడ్డాయి. ఇందుకోసం 22 క్యాంటీన్లకు రూ.4.70 కోట్లు వర్కింగ్ క్యాపిటల్గా మంజూరు చేయడం జరిగింది.

10) ఆహారం మరియు ఇతర సదుపాయాలు: వివిధ VIP / VVIP బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి ప్రత్యేక ఆహారం మరియు ఇతర అవసరమైన వస్తువుల కోసం సుమారు రూ.9.00 కోట్లు వ్యయం చేయడం జరిగింది.

11) పోలీసు శాలరీ ప్యాకేజీ: గత సంవత్సరంలో ఎస్బీఐ పోలీస్ సాలరీ ప్యాకేజీ (SBI PSP) ద్వారా విధి నిర్వహణలో మరణించిన 171 మంది పోలీసు సిబ్బందికి బీమా కవరేజీ రూపంలో రూ.23.62 కోట్లు చెల్లించబడింది.

13) భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక: పోలీసు సిబ్బందికి "విహార" మరియు ప్రత్యేకించిమహిళా పోలీసు సిబ్బందికి "విహారి" పేరుతో సబ్ఆర్డినేట్ అధికారుల మెస్ భవనాల నిర్మాణం కోసం రూ.10.00 కోట్లు ఖర్చు చేయాలని తీర్మానించాము.అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా జెండాలు మరియు స్టిక్కర్లను విక్రయించడం ద్వారా సేకరించిన ఫ్లాగ్ ఫండ్ ను ప్రమాదాలు మరియు హింసాత్మక ఘటనల్లో గాయపడిన/ మరణించిన పోలీసు సిబ్బందికి పునరావాసం, గాయపడిన / మరణించిన పోలీసు సిబ్బంది పిల్లలకు 1వ తరగతి నుండి పిజి వరకు చదువుకోవడానికి స్కాలర్ షిప్, ట్యూషన్ ఫీజు, దుస్తులు మరియు బోర్డింగ్ ఛార్జీలను అదేవిధంగా రెండు పోలీసు బాలుర వసతి గృహాల నిర్వహణకు (నెల్లూరు మరియు గుంటూరు) వినియోగించడం జరుగుతుంది. అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ పోలీస్ సంక్షేమ నిధి, విద్యా నిధి మరియు విడో ఫండ్ ద్వారా వివిధ సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమరవీరుల స్మృతి పరేడ్: 2025 అక్టోబర్ 21వ తేదీన మంగళగిరి APSP- 6 వ బెటాలియన్ లో ఉదయం 07.30 గంటలకు పోలీసు అమరవీరుల స్మృతి కవాతు నిర్వహించబడుతుంది. పరేడ్కు గౌరవ ముఖ్యమంత్రివర్యులు మరియు గౌరవ హోంశాఖామాత్యులు హాజరుకానున్నారు.

మరణించిన పోలీస్ అమరవీరుల త్యాగాలకు గౌరవసూచకంగా రెండు నిమిషాల పాటు ఆయుధాలు తిప్పి మౌనం పాటించడం జరుగుతుంది. వివిధ రాష్ట్ర పోలీసు మరియు కేంద్ర పారా మిలిటరీ బలగాలకు చెందిన అమరవీరులందరి పేర్లను వేదిక వద్ద నుంచి చదివి వినిపించి వారు చేసిన అత్యున్నత త్యాగాలను స్మరింపచేసుకోవడం జరుగుతుంది.

# ప్రయాణీకులకు పండుగ కష్టాలు తీరినట్టే..

## టికెట్ బుకింగ్‌కు రైల్వే స్టేషన్‌కు వెళ్లే పనిలేదు..

అమరావతిః పండుగలు వచ్చినప్పుడు రైలు టికెట్ల కోసం పడే కష్టాలు వర్ణనాతీతం. రిజర్వేషన్ కౌంటర్లు, ఆన్లైన్ వ్యవస్థ అందుబాటులో లేని గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు ఇది పెద్ద సమస్య. ఈ ఇబ్బందుల నుండి ఉపశమనం అందించటానికి, రైల్వే ఇండియా పోస్ట్ భాగస్వామ్యం కుదుర్చుకుందాం. దేశంలోని ఎంపిక చేసిన పోస్ట్ ఆఫీసుల ద్వారా రైలు టికెట్లను బుక్ చేసుకునే సౌలభ్యం ప్రవేశపెట్టింది. ఈ సేవ రైల్వే స్టేషన్లకు వెళ్లలేని వారికి, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేని వృద్ధులకు చాలా ఉపయోగపడుతుంది. ఈ బుకింగ్ విధానం ఎలా సాగుతుంది, ఎవరికి మేలు చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.దీపావళి లాంటి పండుగల సమయంలో రైలు టికెట్లు దొరకటం కష్టమైన పని. రైల్వే స్టేషన్లు, రిజర్వేషన్ కౌంటర్లు లేని మారుమూల, సెమీ-అర్బన్ ప్రాంతాల ప్రజలకు ఈ సమస్య మరింత ఎక్కువ. ఈ ప్రజల సౌలభ్యం కోసం రైల్వే, ఇండియా పోస్ట్ సహకారం తీసుకుంది. ఈ చొరవ కింద, ఎంపిక చేసిన పోస్ట్ ఆఫీసులను రైల్వే ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్తో అనుసంధానించారు. ఈ పోస్ట్ ఆఫీసులు అత్యధికంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి.పోస్ట్ ఆఫీస్ టికెట్ బుకింగ్ విధానం:ప్రయాణికులు



తమకు దగ్గరలోని పీఆర్ఎస్ ఉన్న పోస్ట్ ఆఫీస్కు వెళ్లాలి. తమ ప్రయాణ వివరాలు (గమ్యస్థానం, తేదీ, రైలు నంబర్, పేరు, క్లాస్) అక్కడి సిబ్బందికి చెప్పాలి. పోస్ట్ ఆఫీస్ సిబ్బంది టికెట్ బుక్ చేస్తారు. ప్రయాణికులు నగదు రూపంలో లేక డిజిటల్గా చెల్లింపు చేయవచ్చు. చెల్లింపు చేసిన వెంటనే సిబ్బంది టికెట్ ప్రింట్ చేసి ఇస్తారు. ఈ టికెట్ రైల్వే జారీ చేసిన పూర్తి చెల్లుబాటు అయ్యే రిజర్వేషన్ టికెట్ అవుతుంది.ఎవరికి ఎక్కువ ప్రయోజనం:వృద్ధులు: సాంకేతిక పరిజ్ఞానం తెలియని వృద్ధులు రైల్వే స్టేషన్, సైబర్ కేఫ్లకు వెళ్లకుండా టికెట్లు బుక్ చేసుకోవచ్చు.గ్రామీణ ప్రాంతాల ప్రజలు: రైల్వే స్టేషన్ సౌకర్యం అందుబాటులో లేని వారికి ప్రయాణ వసతి లభిస్తుంది.వ్యవస్థపై భారం తగ్గుతుంది: ఈ కొత్త ఏర్పాటు ఆన్లైన్ సిస్టమ్ పై భారం తగ్గిస్తుంది. సర్వర్ సమస్యలు కూడా తగ్గుతాయి. ప్రయాణికులకు టికెట్ బుకింగ్ సులభతరం అవుతుంది.ఈ సదుపాయం పారదర్శకత పెంచుతుంది.

ట్రావెల్ ఏజెంట్లపై ఆధారపడటం కూడా తగ్గిస్తుంది. ప్రస్తుతం ఈ సేవ దేశవ్యాప్తంగా 333 పోస్ట్ ఆఫీసుల్లో అందుబాటులో ఉంది. ప్రయాణికులు జనరల్, స్లీపర్, ఏసీ క్లాస్లతో సహా అన్ని తరగతులకు టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

# సూపర్ సిక్స్- సూపర్ హిట్

## ఏడాదిలోనే హామీలు అమలు : మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు : జీఎస్టీ తగ్గింపుతో ఒక్కో కుటుంబానికి రూ.25 వేల నుంచి 40 వేల వరకు లబ్ధి చేకూరుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన మంత్రి అచ్చెన్నాయుడి తో కలిసి పాల్గొన్నారు. రైతులతో మంత్రులు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో రైతులు పెద్దఎత్తున లబ్ధి పొందుతున్నారని చెప్పారు. వ్యవసాయ యంత్రాలు తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ (Super Six) హామీలు అమలు చేశాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద మొదటి విడతగా రూ.7 వేలు జమ చేశాం. గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన రూ.1,640 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది. అన్నదాతలకు ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే నగదు చెల్లించాం. 80 శాతం రాయితీపై విత్తనాలను అందించాం. జగన్ (Jagan) ఐదేళ్ల పాలనలో వ్యవసాయ శాఖను పూర్తిగా మూసివేసి మోసం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలను నిర్వీర్యం చేశారు అని విమర్శించారు.



# భగ్గుమన్న బీసీలు
# బంద్ విజయవంతం

**బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాల బంద్ - అత్యవసర సర్వీసులకు మాత్రం బంద్ నుంచి మినహాయింపు**
**పాల్గొన్న అన్ని పార్టీల నేతలు , కార్యకర్తలు - కళాకారుల ఆటపాటలతో బీసీ ఉద్యమకారుల నినాదాలతో దద్దరిల్లిన తెలంగాణ**

**బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుకు కాంగ్రెస్ సహా అన్ని పార్టీల మద్దతు తెలిపాయి. దీంతో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. బస్ డిపోల ముందు బీసీ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు నిరసకు దిగారు. ఇప్పటికే విద్యాసంస్థలకు యాజమాన్యాలు సెలవు ప్రకటించాయి. బంద్కు వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా మద్దతు తెలిపాయి. అయితే అత్యవసర సర్వీసులకు మాత్రం బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. బంద్ను శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని.. అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు సైతం పలుచోట్లు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఆ ఆర్టీసీ డిపో ఎదుట బైఠాయించారు. ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నిర్మల్ జిల్లా భైంసా డిపో ముందు బీసీ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు నిరసన తెలిపారు. అటు ఖమ్మంలోనూ బంద్ కొనసాగింది మరోవైపు ఎక్కడికక్కడ బస్సులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండగ సమయం కావడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వాహనదారులు అధిక ఛార్జీలు వసూల్ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**



*తెలంగాణ రాష్ట్ర బందులు భాగంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెల్లవారుజామున నాలుగు గంటల నుండి బస్ స్టేషన్ ల వద్ద వందల మంది బీసీ శ్రేణులు బయటకు కదలకుండా 12 గంటల పాటు ఆందోళన నిర్వహిం చాయి. ఆందోళన సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు, బీసీ కళాకా రుల ఉద్యమ గీతాలతో ఆటపాటలతో ధూమ్ దాం ను నిర్వహించారు దీనితో బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు కళాకారుల ఆటపాటలతో బీసీ ఉద్యమకారుల నినాదాలతో దద్దరిల్లిపోయింది ఎంజీబీఎస్ నుంచి రోజూ 3500 బస్సుల రాక పోకలు సాగించేవి.. బంద్ నేపథ్యంలో ఒక్క బస్సు కూడా బయటకు రాని పరిస్థితి నెలకొంది.. జూబ్లీ బస్ స్టేషన్లో బీసీ సంఘాల నేతలు బైటాయించారు. జేబీఎస్ దగ్గర బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ బంద్లో పాల్గొన్నారు.. రాజేంద్రనగర్, దిల్సుఖ్నగర్, బండ్లగూడ, హయత్నగర్, బర్కత్పురా, ఇబ్రహీం పట్నం సహా ఆర్టీసీ డిపోల్లో బస్సులు నిలిచిపోయాయి. బీసీ సంఘాలు దిల్సుఖ్నగర్లో జాతీయ రహదారిపై రాస్తారోకోకు దిగాయి. సంఘం నేతలు ప్రైవేట్ బస్సులు, ప్రైవేటు వాహనాలను అడ్డుకున్నారు. దీంతో నిరసనకారు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.*





ఆకాంక్ష మేరకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ, బీఎస్పీ, టీజేఎస్తో పాటు అనేక మంది ప్రముఖులు కల్వకుంట్ల కవిత, మందకృష్ణ మాదిగ, విశారాధన్ మహారాజ్, కుల సంఘాలు, లాయర్లు, యూనివర్సిటీల ప్రొఫెసర్లు, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారని వివరించారు. ఈ సందర్భంగా బీసీల డిమాండ్ న్యాయమని మద్దతిచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు. బీసీ కులాలకు గౌరవం, పేదరిక నిర్మూలన కోసం పోరాటం చేస్తున్నామని, 42 శాతం బీసీ రిజర్వేషన్పై న్యాయ వ్యవస్థలు దిగివస్తాయని నమ్ముతున్నామని ఆకాంక్షించారు.

బంద్ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ అంబర్పేట్లో ఒక భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగెందర్, డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి, అఖిలపక్ష నేతలు, అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీ ఫూలే విగ్రహం నుంచి పటేల్ నగర్ వరకు సాగింది. పాల్గొన్నవారు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ముం ద ుకు సాగారు. బ్యానర్లపై "బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి", "కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలి" వంటి సందేశాలు ఉన్నాయి.



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమం విజయవంతం అయిందని బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్. కృష్ణయ్య తెలిపారు. శనివారం బీసీ బంద్ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన హైదరాబాద్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థలు, ఆర్టీసీ, వ్యాపార సంస్థలు పూర్తిగా బంద్ చేసి మద్దతు ప్రకటించారని తెలిపారు. బీసీ బంద్కు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని వెల్లడించారు. రాజకీయంగా విబేదాలు ఉన్నా.. అది పక్కన పెట్టి బీసీల

**తొర్రూర్ లో ఉద్రిక్తత :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో ఉద్రిక్తత నెలకొంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ బంద్ కు పిలుపునిచ్చాయి. తొర్రూర్ లో బంద్ చేపట్టిన కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. బీసీ బంద్ సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తలు సంఘీభావ ర్యాలీలో పాల్గొన్నారు. తొర్రూర్ బస్ స్టాండ్ వద్ద ఇరు పార్టీల కార్యకర్తలు ఎదురుపడడంతో పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. ఇరు పార్టీల కార్యకర్తలు ఎదురెదురుగా దూసుకొచ్చి, తోపులాటకు ప్రయత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసుల కల్పించుకుని రెండు వర్గాలకు సర్దిచెప్పి పంపించారు.



**ముందస్తు సమాచారం లేకపోవడంతో :** బస్సుల బంద్ పై ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్ స్టేషన్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో . వీలైనంత త్వరగా ఆర్టీసీ బస్సులను నడపాలని కోరినా ఫలితం లేకుండా పోయింది. కుటుంబ సభ్యులు, చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణికులు గంటల తరబడి బస్ స్టేషన్లో వేచి చూడాల్సి వచ్చింది. ఎంజీబీఎస్లోనూ ప్రయాణికులు బస్సులు పడిగాపులు పడుతున్న వారంతా . పండుగ సమయాల్లో బంద్ అంటూ ప్రజలను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.

**ఆటో, క్యాబ్ డ్రైవర్ల నిలువు దోపిడీ :** వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, విజయవాడ, ఖమ్మం, సూర్యాపేట, సిద్దిపేట, నల్గొండతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. దీంతో బస్సులు దొరక్క ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఇదే అదనుగా ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు అధికంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఎల్బీ నగర్ నుంచి సూర్యాపేటకు మామూలు రోజుల్లో రూ.200 ప్రస్తుతం రూ.800 డిమాండ్ చేస్తున్నారు. విజయవాడ వెళ్లాలంటే ఒక్కొక్కరికి రూ.2 వేలు వసూలు చేస్తున్నారు.

## మనసు ముందుకు.. వయసు వెనక్కు



హనుమంతన్నగా అందరికీ సుపరిచితుడు.. రెండు తెలుగు రాష్ట్రాలకే కాకుండా.. జాతీయ స్థాయిలోనూ ఒకానొక దశలో పేరు తెచ్చుకున్న వీ. హనుమం తరావు.. తాజాగా తెలంగాణలో బీసీ జేఏసీ చేపట్టిన బంద్ లో పాల్గొన్నారు. తాను కూడా నేను సైతం అంటూ ఫ్లెక్సీ పట్టుకుని పాదయాత్ర చేశారు. కానీ, ఆయన వయసు 80ం కావడంతో మనసు దూకుడుగా ఉన్నా.. వయసు దూకుడుగా ఉండదు కదా.. హఠాత్తుగా ఆయన కిందపడి పోయారు. దీంతో ఉలిక్కిపడ్డ నేతలు.. ఆయనను లేవదీసి.. వెంటనే సపర్యలు చేశారు. ఈలోగా కొందరు అంబులెన్సుకు కూడా ఫోన్ చేశారు. కానీ, అది వచ్చేలోగానే.. హనుమంతన్న లేచి నిలబడ్డాడు. అనంతరం.. అక్కడితోతన నిరసన ఆపి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఇదిలావుంటే.. ఇందిరమ్మ హయాం నుంచి బలమైన కాంగ్రెస్ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు వీహెచ్. ఇందిరమ్మ దగ్గర యాక్సెస్ ఉన్న అతి కొద్ది మంది తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ నేతల్లో ఆయన ఒకరు. పార్టీ కోసం.. అచంచల విశ్వాసంతో ముందుకు సాగు తున్న నాయకుడిగా కూడా పేరు తెచ్చుకున్నారు. తనతరంలో అనేక మంది నాయ కులు కాంగ్రెస్ జెండా పట్టుకున్నా.. చాలా మంది వివిధ రాజకీ య పార్టీల్లో చేరారు. వారి వారి అభిరుచులు.. ఆశయాల మేరకు పనిచేశారు. కానీ, హనుమంతన్న మాత్రం తనకు అవమానాలే ఎదురైనా.. రెడ్ కార్పెట్లే పరిచినా.. రెండింటినీ సమానంగానే భావించారు. అగ్ర నాయకులను సైతం ఏక వచనంతో సంబోధించే సీనియర్ నేతగా వీహెచ్ నిలిచారు. అంతేకాదు.. ఏ విషయాన్నయినా.. ఆయన నిర్మోహమాటంగా వ్యక్తం చేస్తారు. పార్టీలో ఇబ్బందు లు ఉంటే.. ఉన్నాయని ఒప్పుకొంటారు తప్ప.. కలరింగ్ ఇవ్వరు. నేనేమడిగిన.. ఇన్నాళ్లు సేవ చేసిన గదా.. ఒక్క గవర్నర్ గిరీ ఇయ్యరాదే.. అన్న. దానికి ఆమె ఒప్పుకొంట లేదు. అంటూ.. 2004-09 మధ్య ఆయన సోనియాగాంధీపై చేసిన వ్యాఖ్యలు ఇంకా గుర్తున్నాయి. వీహెచ్ జీవితంగా కేంద్ర మంత్రిపదవులు ఆశించారు. కానీ రాలేదు. అయినా.. ఆయన అసంతృప్తి చెందలేదు. ఎప్పటికప్పుడు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. అయితే.. ఆయన మనసు దూకుడుగా ఉన్నా.. వయసు దూకుడుగా ఉండదు కదా!. సో.. ఇప్పుడు ఇక, విశ్రాంతి తీసుకోవడమే బెటర్ అంటున్నారు సీనియర్లు.

## హైదరాబాద్లో తీవ్ర ఉద్రిక్తత



హైదరాబాద్ లో బీసీ బంద్ తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగింవది నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి సమీపంలోని పెట్రోల్ బంక్ పై బీసీ సంఘాల నేతలు దాడి చేశారు. పెట్రోల్ బంక్ లోని సామాగ్రిని ధ్వంసం చేశారు. సిబ్బంది రాళ్ల దాడి చేయడంతో.. చేసేదేంలేక బంక్ ను మూసివేశారు. దాడికి పాల్పడిన వారిపై పలువురు మండిపడుతున్నారు. బీసీ బంద్ అని చెప్పిన ఎందుకు పెట్రోల్ బంక్ ఓపెన్ చేశారని బీసీ నేతలు మండిపడ్డారు ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ఎంజీబీఎస్, జూబ్లీ బస్ స్టేషన్ ముందు బీసీ సంఘాల నేతల బైఠాయించారు. జేబీఎస్ దగ్గర బీసీ బంద్లో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. రాజేంద్రనగర్, దిల్సుఖ్నగర్, బండ్లగూడ, హయత్నగర్, బర్కత్పురా, ఇబ్రహీంపట్నం సహా ఆర్టీసీ డిపోల్లో బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. బీసీ బంద్ నేపథ్యంలో హైదరాబాద్ జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు నిలిచిపోయాయి. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. దీంతో జూబ్లీ బస్ స్టేషన్లో బస్సులు డిపో పరిమితమయ్యాయి. మరోవైపు దీపావళి పండుగకు సొంతూర్లకు వెళ్లే వారు ఇబ్బంది పడుతున్నారు. బస్సులు నిలిచిపోవడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్లో రద్దీ పెరిగింది



# రోహిత్, విరాట్ రీ ఎంట్రీలో ఫ్యాన్స్‌కు షాక్

## భారత్ X ఆస్ట్రేలియా మ్యాచ్

## తొలి వన్డేకు వర్షం అడ్డంకి!



మరో కొన్ని గంటల్లోనే భారత్- ఆస్ట్రేలియా వన్డే మ్యాచ్ ప్రారంభం కానుంది. పెర్త్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో అందరి కళ్లు స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మపైనే ఉన్నాయి. దాదాపు 7 నెలల తర్వాత ఈ ఇద్దరూ అంతర్జాతీయ క్రికెట్లో రీ ఎంట్రీ ఇవ్వనుండడంతో అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అభిమానుల ఆశలకు గండి పడేటట్లు ఉంది. రేపు మ్యాచ్ సమయానికి వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు అక్కడి వాతావరణ శాఖ అంచనా వేస్తుంది.

**వర్షం అడ్డంకి!** పెర్త్ వేదికగా జరగనున్న భారత్- ఆసీస్ తొలి వన్డేకు వరుణుడు అడ్డంకిగా మారే ఛాన్స్ ఉంది. మ్యాచ్ సమయానికి వర్షం కురుస్తుందని అంచనాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా వాతావరణ శాఖ నివేదిక ప్రకారం 63 శాతం వర్షం కురిసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా సమయం ప్రకారం ఉదయం 11:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే అదే సమయంలో సమయంలో వర్షం జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది.

**మ్యాచ్ రద్దు అవుతుందా?** అయితే ఈ విషయంలో ఫ్యాన్స్కు ఆనందం కలిగించే వార్త ఏంటంటే, వర్షం వల్ల మ్యాచ్ మొత్తంగా రద్దయ్యే ప్రమాదం లేదట. ప్రారంభం సమయం జల్లులు పడే అవకాశం ఉందట. అంతేకానీ మ్యాచ్ పూర్తిదా రద్దయ్యే ప్రమాదం ఏమీ లేదని తెలుస్తోంది. కాకపోతే స్వల్ప వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం అవుతుందట. ఇక ఆ తర్వాత ఏ మాత్రం వర్షం కురిసే అవకాశాలు లేవట!

**పిచ్ రిపోర్ట్ :** పెర్త్ స్టేడియంలోని పిచ్ తరచుగా ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామంగా ఉంటుంది. పేసర్లకు అనుకున్నంత పేస్, బౌన్స్ లభిస్తుంది. దీన్ని ఉపయోగించుకుని బ్యాటర్లను ఇబ్బంది పెట్టాలని చూస్తారు. ముఖ్యంగా మ్యాచ్ ప్రారంభంలో ఇది ఎక్కువగా ఉంటుంది. టాస్ నెగ్గిన జట్టు బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. ఇక్కడ ఇప్పటిదాకా 6 వన్డేలు జరిగాయి. ఇందులో అత్యధికంగా ఐదుసార్లు ఛేజింగ్ చేసిన జట్టే నెగ్గింది. ఒకసారి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ గెలిచింది. ఫస్ట్ ఇన్నింగ్స్ సగటుకు స్కోర్ 172 పరుగులు కాగా, రెండో ఇన్నింగ్స్ యావరేజ్ 171 రన్స్. ఇక్కడ 259 పరుగులు అత్యధిక టాప్ స్కోర్. టీమ్ఇండియా జట్టు : శుభ్మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీశ్ కుమార్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్

ఆస్ట్రేలియా జట్టు : మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్లెట్, కూపర్ కోనోలీ, బెన్ ద్వార్షుషస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమాన్, మార్నస్ లాబుషేన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్

## ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి

# పాకిస్తాన్ బ్యాన్ ఖాయమే

### ఆఫ్ఘన్ క్రికెటర్ల దారుణ హత్యలే కారణం



అఫ్ఘనిస్తాన్లోని పక్టికా ప్రావిన్స్లో పాకిస్థాన్ నిర్వహించిన ఎయిర్స్ట్రైక్లలో కనీసం 10 మంది పౌరులు మరణించారు, వీరిలో ముగ్గురు స్థానిక క్రికెటర్లు కూడా ఉన్నారు. ఈ ఘటన అక్టోబర్ 17 రాత్రి జరిగింది. ఇది ఇటీవలి శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు అఫ్ఘాన్ అధికారులు ఆరోపించారు. మరణించిన క్రికెటర్లు కబీర్, సిబ్ఘతుల్లా, హారూన్ అని అఫ్ఘానిస్తాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) గుర్తించింది. వారు షరానా నగరంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడి, ఉర్గున్ జిల్లాకు తిరిగి వచ్చిన తర్వాత ఒక సమావేశంలో ఉండగా వారిపై పాక్ సైన్యం దాడులు చేసింది. ఈ దాడిలో మరో ఐదుగురు పౌరులు కూడా మరణించారు, ఏడుగురు గాయపడ్డారు. మరణించినవారిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు .

ఈ దాడిని అఫ్ఘనిస్థాన్ ఖండించింది. ఇది అఫ్ఘాన్ క్రికెట్ సమాజానికి గొప్ప నష్టం అని పేర్కొంది. బాధితుల పట్ల గౌరవంగా. పాకిస్థాన్ , శ్రీలంకతో నవంబర్లో జరగాల్సిన ట్రై-నేషన్ టీ20 సిరీస్ నుంచి వైదొలగుతున్నట్లు అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. అఫ్ఘాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ సోషల్ మీడియాలో తన ఆవేదన వ్యక్తం చేశారు. "పాకిస్థాన్ ఎయిర్స్ట్రైక్లలో సాధారణ ప్రజలు, మహిళలు, పిల్లలు, యువ క్రికెటర్లు మరణించడం హృదయవిదారకం. పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం అనైతికం" అని ఖండించారు.

ఇతర అఫ్ఘాన్ ఆటగాళ్లు కూడా ఈ ఘటనను ఖండించారు. మహమ్మద్ నబీ "ఇది పక్టికాకు మాత్రమే కాదు, మొత్తం అఫ్ఘాన్ క్రికెట్ కుటుంబానికి మరియు దేశానికి దుఃఖకరం" అని చెప్పారు. ఫజల్హక్ ఫరూకీ "అణచివేతదారుల చేతిలో సాధారణ ప్రజలు , మా డొమెస్టిక్ క్రికెటర్ల ఊచకోత క్షమించరాని నేరం" అని పోస్ట్ చేశారు. ఈ దాడులు హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ను లక్ష్యంగా చేసుకున్నాయని, ఇది పాకిస్థాన్ తాలిబాన్ తో సంబంధం కలిగి ఉందని చెబుతున్నారు.

ఈ గ్రూప్ పాకిస్థాన్లోని సైనిక క్యాంప్పై ఆత్మాహుతి బాంబు దాడి , గన్ అటాక్లో 7 మంది పారామిలటరీ సైనికులను చంపినట్లు ఇస్లామాబాద్ ఆరోపించింది. అఫ్ఘానిస్తాన్ తన భూభాగంలో టీటీపీని ఆశ్రయం ఇస్తుందని పాకిస్థాన్ ఆరోపిస్తోంది.

ఈ ఘటనతో సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరు దేశాల అధికారులు అక్టోబర్ 18న ఖతార్లోని దోహాలో సంక్షోభ చర్చలు జరుపుతున్నారు. అఫ్ఘాన్ డెలిగేషన్ను రక్షణ మంత్రి ముల్లా ముహమ్మద్ యాకూబ్ నేతృత్వం వహిస్తుండగా, పాకిస్థాన్ నుంచి రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ , ఇంటెలిజెన్స్ చీఫ్ జనరల్ ఆసిమ్ మాలిక్ పాల్గొంటున్నారు. అఫ్ఘాన్ క్రికెటర్ల హత్య పాకిస్థాన్ను అంతర్జాతీయ క్రీడల నుంచి నిషేధించడానికి సరైన కారణం అని నెటిజన్లు అంటున్నారు. కొందరు రష్యా నిషేధాన్ని ఉదాహరణగా చూపుతూ ఐసీసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పాకిస్థాన్ వైమానిక దాడి

# ముగ్గురు క్రికెటర్లు మృతి



పొరుగు దేశాలతో శాంతియుత సంబంధాలు కొనసాగించాలనే ఉద్దేశం పాకిస్థాన్కు అస్సలు కనిపించడం లేదు. తాజాగా మరోసారి దాని దురాగతం బయటపడింది. భారత్పై ఇటీవల సైనికులతో యుద్ధానికి దిగిన పాక్ ఈసారి తన మరో సరిహద్దు దేశం అఫ్గానిస్థాన్పై దాడికి పాల్పడింది. తూర్పు పాక్టికా ప్రావిన్స్లో పాకిస్థాన్ వైమానిక దళం బాంబు దాడులు జరిపింది.

ఈ దాడిలో ఎనిమిది మంది మృతిచెందగా, మరో ఏడుగురు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు క్రికెటర్లు ఉన్నట్లు అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు (%ూజదీ%) ధ్రువీకరించింది. దీంతో వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో జరగాల్సిన ముక్కోణపు టీ20 సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు ఏసీబీ ప్రకటించింది. ఈ సందర్భంగా ఏసీబీ సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తూ పోస్ట్ పెట్టిది."పాక్టికా ప్రావిన్స్లోని ఉరుగూన్ జిల్లాకు చెందిన ముగ్గురు యువ క్రికెటర్లు పాకిస్థాన్ వైమానిక దాడిలో ప్రాణాలు కోల్పోయారు. పాక్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో ఎనిమిది మంది పౌరులు మరణించారు. వారిలో ముగ్గురు అఫ్గాన్ క్రికెటర్లు కబీర్ అఘా, సిబ్గతుల్లా, హరూన్ ఉన్నారు. పాక్టికా రాజధాని శరణలో స్నేహపూర్వక మ్యాచ్ ఆడిన అనంతరం స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. అఫ్గాన్ అథ్లెట్ క్రికెటింగ్ కుటుంబానికి ఇది తీరని లోటు. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి. గాయపడిన పౌరులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. పాకిస్థాన్ పాల్గొనబోయే ముక్కోణపు టీ20 సిరీస్ నుంచి వైదొలగాలని మేము నిర్ణయించుకున్నాం" అని అఫ్గాన్ బోర్డు సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

**అఫ్గాన్క్రికెట్ బోర్డు నిర్ణయం**

ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి గౌరవార్థం, నవంబర్ చివర్లో జరగాల్సిన ట్రై-నేషన్ టీ20 సిరీస్ నుంచి ఆఫ్ఘాన్ జట్టు తప్పుకుంటోంది. ఈ సిరీస్లో శ్రీలంక, పాకిస్థాన్, అఫ్గాన్ పాల్గొనాల్సి ఉంది. కానీ, తాజా దాడికి నిరసనగా అఫ్గాన్ ఆ సిరీస్ను బాయ్కాట్ చేస్తున్నట్లు ప్రకటించింది. 'బోర్డు ప్రకారం, ఉరుగూన్ జిల్లాలో జరిగిన దాడిలో కబీర్, సిబ్గతుల్లా, హరూన్ అనే ముగ్గురు దేశీయ క్రికెటర్లు బలయ్యారు. మరో ఏడుగురు గాయపడ్డారు' అని అఫ్గాన్ క్రికెట్ బోర్డు తమ అధికారిక ప్రకటనలో తెలిపింది.

**క్రికెటర్ల సంతాపం - నివాళులు**

"పాకిస్థానీ వైమానిక దాడుల్లో మహిళలు, పిల్లలు, అలాగే దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కన్న యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం దారుణం. పౌర ప్రాంతాలపై దాడి చేయడం పూర్తిగా అమానుషం, చట్టవిరుద్ధం. ఇవి మానవ హక్కుల ఉల్లంఘన. ఈ విషాద నేపథ్యంలో పాకిస్థాన్తో జరగాల్సిన మ్యాచ్ల నుంచి తప్పుకునే అఫ్గాన్ బోర్డు నిర్ణయాన్ని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను" అంటూ అఫ్గాన్ వన్డే కెప్టెన్ రషీద్ ఖాన్ ఎక్స్ (%శ%)లో పోస్టు చేస్తూ తెలిపారు.

**గుల్బదిన్నయిబ్**

"ఉరుగూన్ ప్రాంతంలో పాకిస్థానీ సైన్యం జరిపిన దాడి భయంకరమైనది. ఇది మన ప్రజల గౌరవం, స్వాతంత్ర్యం దాడి చేసినట్టే. కానీ అఫ్గానిస్థాన్ స్పిరిట్ను ఇది ఎప్పటికీ చెరపలేదు"అని సీనియర్ ఆల్రౌండర్ గుల్బదిన్ నయిబ్ తీవ్రంగా ఖండిస్తూ తెలిపాడు.

ఈ ఘటనతో అఫ్గానిస్థాన్ అంతటా విషాద వాతావరణం నెలకొంది. తమ సహచరులను కోల్పోయిన ఆటగాళ్లు, అభిమానులు దుఃఖంలో మునిగిపోయారు. పాకిస్థాన్ చర్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# జట్టులో దిగ్గజ ప్లేయర్లు..

## కానీ ఎవ్వరూ ఊహించని ఫలితాలు



భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఇరుజట్లు చాలా కాలం తర్వాత క్రికెట్ మైదానంలో ఢీ కొనబోతున్నాయి. రోహిత్, విరాట్ల సూపర్హిట్ జోడీ కూడా ఈ సిరీస్తో అంతర్జాతీయ క్రికెట్లోకి తిరిగి రానుంది. కానీ ఈలోగా ఆస్ట్రేలియా ఖ్యాతి మసకబారినట్లు కనిపిస్తోంది. అవును, మీరు విన్నది నిజమే. ఆస్ట్రేలియాలోని సిడ్నీ క్రికెట్ గ్రౌండ్లో ఒక చెత్త రికార్డు నమోదైంది. దీంతో క్రికెట్ హిస్టరీలోనే చెత్త రికార్డులో భాగమైంది.స్ట్రేలియాలో ఒక జట్టు కేవలం 15 పరుగులకే ఆలౌట్ అయింది. స్టార్ బ్యాట్స్మెన్లు ఉన్నప్పటికీ కేవలం 15 పరుగులు మాత్రమే చేయగలగడం గమనార్హం. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (ఆస్ట్రేలియా)లో ఏ జట్టు ఈ అవమానకరమైన రికార్డును సాధించిందో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఆస్ట్రేలియా ప్రతిష్టపై నల్లటి మచ్చ..**

ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్ల గురించి ప్రస్తావించినప్పుడల్లా, ఆస్ట్రేలియన్ ఆటగాళ్ల పేర్లు ఖచ్చితంగా అందులో చేరాయి. కానీ, ఆస్ట్రేలియాలో ఆడిన బిగ్ బాష్ లీగ్లో ఇలాంటి అవమానకరమైన రికార్డు నమోదైంది. దీని కారణంగా మొత్తం జట్టు ప్రపంచ వేదికపై ఇబ్బందిని ఎదుర్కోవలసి వచ్చింది.

డిసెంబర్ 16, 2022న సిడ్నీ గ్రౌండ్లో అడిలైడ్ స్ట్రైకర్స్ వర్సెస్ సిడ్నీ థండర్ మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్ జరిగింది. అడిలైడ్ స్ట్రైకర్స్ కెప్టెన్ పీటర్ సిడిల్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ, జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 139/9 మాత్రమే చేయగలిగింది.అక్కడి నుంచి చూస్తే, సిడ్నీ థండర్ తమ సొంత మైదానంలో మెరుపు వేగంతో ఈ లక్ష్యాన్ని సాధిస్తుందని అనిపించింది. కానీ, 140 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మొత్తం సిడ్నీ జట్టు కేవలం 15 పరుగులకే కుప్పకూలిపోతుందని ఎవరికి తెలుసు.

**5.5 ఓవర్లలో ఇన్నింగ్స్ క్లోజ్..**

అడిలైడ్ స్ట్రైకర్స్ నిర్దేశించిన 140 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సిడ్నీ థండర్ జట్టు మాథ్యూ గిల్క్స్ (0) రూపంలో తొలి వికెట్ కోల్పోయింది. తర్వాతి ఓవర్లోనే రిలీ రోసో (3) కూడా ఔటయ్యాడు. వరుసగా రెండు వికెట్లు పడగొట్టిన తర్వాత, కెప్టెన్ జాసన్ సంఘ క్రీజులోకి వచ్చాడు. కానీ, అతను కూడా డకౌట్ అయ్యాడు.

నాన్-స్ట్రైక్ ఎండ్ నుంచి వికెట్లు పడటం చూసిన తర్వాత, మాజీ ఇంగ్లాండ్ బ్యాట్స్మెన్ తన ఫ్రాంచైజ్ జట్టు సిడ్నీ థండర్ను కాపాడతాడని అనిపించింది. కానీ, అతను కూడా ఖాతా తెరవకుండానే నిష్క్రమించాడు. ఇంతలో, సిడ్నీ (ఆస్ట్రేలియా) ఐదవ వికెట్ డేనియల్ సామ్స్‌ కనిపించాడు. ఒకానొక సమయంలో, సిడ్నీ కేవలం 9 పరుగుల స్కోరుతో తన జట్టులో సగం మందిని కోల్పోయింది.

అడిలైడ్ స్ట్రైకర్స్ బౌలింగ్ను ఎవరూ అర్థం చేసుకోనట్లు అనిపించింది. తొమ్మిది పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన తర్వాత, మొత్తం జట్టు కేవలం 15 పరుగులకే కుప్పకూలింది. అడిలైడ్ తరపున హెన్రీ థోర్న్టన్ 2.5 ఓవర్లలో మూడు పరుగులకు ఐదు వికెట్లు పడగొట్టగా, వెస్ అగర్ నలుగురు బ్యాట్స్మెన్లను అవుట్ చేశాడు. మాథ్యూ షార్ట్ కూడా ఒక వికెట్ తీసుకున్నాడు.

**సిడ్నీథండర్ 124 పరుగుల తేడాతో ఓటమి..**

తమ సొంత జట్టు సిడ్నీ థండర్కు మద్దతుగా పెద్ద సంఖ్యలో గుమిగూడిన అభిమానులు మైదానంలో ఏం జరిగిందో అర్థం కాలేదు. వాస్తవానికి, తమ జట్టు బలమైన బ్యాటింగ్ లైనప్ 20 ఓవర్లలో 140 పరుగుల లక్ష్యాన్ని సులభంగా చేరుకుంటుందని అభిమానులు ఆశించారు. కానీ, ఫలితం వేరేలా ఉంది. అయితే, సిడ్నీ బ్యాట్స్మెన్ హెన్రీ థోర్న్టన్, వెస్ అగర్ల డేంజరస్ బౌలింగ్ ప్రదర్శనతో లొంగిపోయారు. కేవలం 15 పరుగులకే ఆలౌట్ అయ్యారు. సిడ్నీ 124 పరుగుల తేడాతో చెత్త ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్ ఇప్పుడు చరిత్రలో నిలిచిపోయింది.

మ్యాచ్ తర్వాత, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా ఎంపికైన హెన్రీ మాట్లాడుతూ, "ఇప్పుడేం జరిగిందో నేను నమ్మలేకపోతున్నాను." అప్పటి అడిలైడ్ స్ట్రైకర్స్ కెప్టెన్ పీటర్ సిడిల్ మాట్లాడుతూ, "ఇప్పుడేం జరిగిందో నేను ఊహించలేకపోయాను. మైదానం వెలుపల నేను మీతో మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది, ఎందుకంటే అది చాలా త్వరగా జరిగింది" అంటూ చెప్పుకొచ్చాడు.

# కెప్టెన్సీ పోతుందోనని భయంగా ఉంది..

### భవిష్యత్తులో గిల్ కి కెప్టెన్సీ ఇచ్చే అవకాశం - సూర్య కుమార్ యాదవ్ వ్యాఖ్యలు



భారత జట్టుకు రెండు ఫార్మాట్లలో ఇద్దరు కెప్టెన్లు ఉన్నారు. టెస్టులు, వన్డేలకు శుభ్మన్ గిల్ సారథ్యం వహిస్తుండగా.. టీ20లకు మాత్రం సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్ గా ఉన్నారు. పొట్టి ఫార్మాట్లోనూ సూర్యకు గిల్ డిప్యూటీగా ఎంపికయ్యాడు. ఇక, ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టుకు సూర్యకుమార్ నాయకత్వం వహించనున్నాడు. అయితే, రాబోయే రోజుల్లో ఒకే కెప్టెన్గా గిల్ ఎంపిక కావడం ఖాయంగా కనిపిస్తుంది. ఈ క్రమంలో గిల్ రాకతో తనపై ఒత్తిడి పెరిగిన మాట నిజమేనని సూర్య ఒప్పుకున్నాడు. దాని నుంచి తాను ప్రేరణ పొంది అత్యుత్తమ ఆట తీరును ప్రదర్శించేందుకు ట్రై చేస్తానని తెలియజేశాడు.

అయితే, శుభ్మన్ గిల్ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ గా రావడం ఆనందంగా ఉంది. టీమ్ ను అద్భుతంగా ముందుండి నడిపిస్తున్నాడు.. ఇక, అతడి రాకతో నాపై ఒత్తిడి మరింత పెరిగిందని సూర్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ విషయంలో నేను అబద్ధం చెప్పను.. ప్రతి ఒక్కరికి ఆ భయం ఉండటం సహజం అన్నారు. అయితే, దాని గురించి నేను మరీ ఎక్కువగా ఆలోచించను.. నా ఆటపైనే ఎక్కువ దృష్టి పెట్టాలి.. అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తాను అని వెల్లడించారు. భవిష్యత్తులో గిల్కు టీ20 జట్టు పగ్గాలు అప్పగించినా సరే నేనేమీ ఇబ్బంది పడను.. మా ఇద్దరి మధ్య స్టేడియంలోనే కాదు.. బయట కూడా మంచి స్నేహం ఉందన్నాడు. అతడు ఎలాంటి వ్యక్తి అనేది నాకు తెలుసు.. ఆ ప్రేరణతోనే మంచి క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తాను అను టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.

కాగా, గతంలో సూర్య కుమార్ క్రీజ్లోకి వస్తే ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు కనిపించేవి.. కానీ, ఇటీవల కాలంలో అతడు గొప్పగా ప్రదర్శన ఇవ్వలేదని క్రికెట్ అభిమానులు పేర్కొంటున్నారు. మరోవైపు, శుభ్మన్ గిల్ టెస్టుల్లో సారథ్యం చేపట్టిన తర్వాత బ్యాటర్గానూ మంచి ఆట తీరు కనబరిచాడు. వచ్చే ఏడాది టీ20 కప్ జరగనుంది. అప్పటి వరకూ సారథిగా సూర్య కుమార్ యాదవ్ ఉండాలంటే ఇప్పుడు ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్లో అతడు రాణించాల్సిందేనని క్రికెట్ పండితులు సూచిస్తున్నారు.

సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
ఆదివారం
19 అక్టోబర్ 2025
సూర్య సినిమా



# ప్రభాస్ దిల్‌రాజు కాంబోలో ఆ దర్శకుడా...?





పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ లైనప్ చూస్తే ఎవరికైనా మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. ఒకదాని తర్వాత ఒకటి, భారీ బడ్జెట్ చిత్రాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం 'ది రాజా సాబ్' విడుదలకు సిద్ధమవుతుండగా, ఫౌజీ సెట్స్‌పై ఉంది. వీటితో పాటు నెక్స్ట్ స్పిరిట్ స్టార్ట్ కానుండగా ఆ తరువాత 'సలార్-2', 'కల్కి-2' సీక్వెల్స్ కూడా చేయాల్సి ఉంది. ఇన్ని కమిట్‌మెంట్ల మధ్య, ఇప్పుడు టాలీవుడ్‌లో ఒక క్రేజీ కాంబినేషన్ గురించి హాట్ హాట్‌గా చర్చ నడుస్తోంది. అదే ప్రభాస్ దిల్ రాజు కాంబో. నిజానికి, ప్రభాస్‌తో ఒక భారీ సినిమా చేయాలని నిర్మాత దిల్ రాజు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో 'మున్నా', 'మిస్టర్ పర్‌ఫెక్ట్' వంటి చిత్రాలు వచ్చాయి. ప్రభాస్‌కు పాన్ ఇండియా ఇమేజ్ వచ్చాక, అతనితో మరో మరో భారీ సినిమా చేయాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ కూడా ఆయనకు ఎప్పుడో మాట ఇచ్చారు. ఇప్పుడు ఆ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించడానికి సరైన దర్శకుడి కోసం వేట మొదలైందని, ఆ వేటలో ఒక సెన్సేషనల్ డైరెక్టర్ పేరు వినిపిస్తోంది. తారలంతా ఒకే చోట! ఆ దర్శకుడు మరెవరో కాదు, క్రియేటివ్ జీనియస్ సుకుమార్. 'పుష్ప'తో నేషనల్ వైడ్ క్రేజ్ సంపాదించుకున్న సుకుమార్, తన హీరోలను ఒక కొత్త కోణంలో, రా, రస్టిక్ క్యారెక్టరైజేషన్‌తో చూపించడంలో స్పెషలిస్ట్. అలాంటి దర్శకుడితో ప్రభాస్ లాంటి మాస్ ఐకాన్ కలిస్తే, ఆ సినిమా ఏ రేంజ్‌లో ఉంటుందో ఊహించుకుంటేనే ఫ్యాన్స్‌కు గూస్‌బంప్స్ వస్తున్నాయి. ప్రభాస్, సుకుమార్ కాంబో సెట్ అవ్వాలని చాలా కాలంగా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కెరీర్ మొదట్లో ఆర్య, జగడం తర్వాత వీరిద్దరూ కలిసి పనిచేయాలని చాలాసార్లు ప్రయత్నించినా, సరైన కథ కుదరలేదు. కానీ, ఇప్పుడు ఇద్దరూ పాన్ ఇండియా లెవెల్‌లో పీక్స్‌లో ఉన్నారు. ప్రభాస్ మాస్ ఇమేజ్‌కు, సుకుమార్ ఇంటెన్స్ మేకింగ్‌కు పర్ఫెక్ట్ మ్యాచ్ అవుతుంది. ఇది కేవలం ఒక సినిమా కాదు, ఒక సినిమాటిక్ ఈవెంట్ అవుతుంది.

## శింబు, వెట్రిమారన్ కలయికలో 'సామ్రాజ్యం' టైటిల్ ఖరారు

శింబు కథానాయకుడిగా వెట్రిమారన్ దర్శకత్వంలో వి క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ తమిళ నిర్మాత కలైపులి ఎస్ థాను ఓ సినిమా నిర్మిస్తున్నారు. 'రాక్ స్టార్' అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి తమిళంలో 'అరసన్', తెలుగులో 'సామ్రాజ్యం' టైటిల్ ఖరారు చేశారు. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' ఎన్టీఆర్ చేతుల మీదుగా సోషల్ మీడియాలో తెలుగు ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. చిత్ర బృందానికి బెస్ట్ విషెష్ అందించారు. "శింబు బెస్ట్ ఇంకా తెరపైకి రావాల్సి ఉందని, వెట్రిమారన్ కంటే వెండితెరపై అతడిని ఇంకెవరు బాగా చూపిస్తారని" ఎన్టీఆర్ పేర్కొన్నారు. ప్రోమో లేదా టీజర్ రెండు



మూడు నిమిషాల నిడివిలో ఉంటాయి. అందుకు భిన్నంగా ఐదున్నర నిమిషాల వీడియో విడుదల చేసింది 'సామ్రాజ్యం' చిత్ర బృందం. 'సామ్రాజ్యం' ప్రోమో ప్రారంభంలో విజు వల్స్ ప్రారంభం కావడానికి ముందు వచ్చే అనిరుధ్ నేపథ్య సంగీతం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కోర్టు బయట తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌కు ఓ వ్యక్తి కథ చెబుతున్న దృశ్యంతో ప్రోమో ప్రారంభమైంది. 'సార్... నేను చెప్పబోయే మ్యాటర్ మొత్తం రియాలిటీ. నరికినోళ్లు, చచ్చినోళ్ళు, స్థలం, పేరు, టైం, ఊరు... మొత్తం రియాలిటీనే. కానీ మీరు అలా చూపించకండి. ఈ సినిమాలో వచ్చేదంతా ఉట్టి భూటకం అని కార్డు వేస్తారు కదా! అలా వేయండి' అని శింబు చెబుతుంటారు. ఆ పాత్రలో ఎన్టీఆర్ అయితే అదరగొడతారని చెబుతారు. ఆ తర్వాత కోర్టులో వాయిదాకు సమయం కావడంతో వెళతారు. ముగ్గురు మనుషుల్ని అత్యంత కిరాతకంగా నరికి చంపిన కేసులో ఆయన ముద్దాయి. అయితే తాను ఎవరినీ చంపలేదని, తనపై అన్యాయంగా కేసు బనాయించారని న్యాయమూర్తి ముందు ఆవేదన వ్యక్తం చేస్తారు శింబు. ప్రోమోలో రెండు భిన్నమైన గెటప్పుల్లో ఆయన కనిపించారు. కోర్టు సన్నివేశాల్లో కాస్త నెరిసిన గడ్డంతో, ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల్లో యువకుడిగా ఉన్నారు. ఆ కేసు ఏమిటి? అనేది సినిమాలో చూడాలి.

## 'జుగారి క్రాస్'.. అదిరిన ప్రోమో

ఒకప్పుడు నవలల్ని సినిమాగా తెరపైకి తీసుకు వస్తుండేవారు. కానీ ఇప్పుడు వాటి సంఖ్య తగ్గిపోయింది. కానీ ప్రముఖ రచయిత పూర్ణచంద్ర తేజస్వి ప్రసిద్ధ నవల 'జుగారి క్రాస్'ను సినిమాగా రూపొందిస్తున్నారు. 'కరావళి'తో అందరినీ ఆకట్టుకోనున్న దర్శకుడు గురుదత్త గనిగ ఈ ప్రాజెక్ట్‌ను టేకప్ చేశారు. 'కరావళి' టైటిల్, టీజర్ అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. 'కరావళి'లో రాజ్ బి. శెట్టి ప్రముఖ పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీ విడుదలకు ముందు గురుదత్త గనికి, రాజ్ బి. శెట్టి కాంబోలో మరో చిత్రం ప్రారంభమైంది.



ఇక ఈ 'జుగారి క్రాస్'కు సంబంధించిన ప్రకటన కోసం రిలీజ్ చేసిన టైటిల్ ప్రోమో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అద్భుతమైన విజువల్స్, గూస్ బంప్స్ తెప్పించే బీజీఎంతో టైటిల్ ప్రోమో దుమ్ములేపేసింది. ఇక ఇందులో చూపించిన పుర్రెలు, పారే రక్తం, మారణాయుధాలు చూస్తుంటే భారీ యాక్షన్ చిత్రంగా రానున్నట్టు కనిపిస్తోంది. రాజ్ బి. శెట్ తన పాత్రల ఎంపిక విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటున్నారో అందరికీ తెలిసిందే. ఎల్లప్పుడూ ప్రత్యేకమైన, అసాధారణమైన పాత్రలను చేస్తూ విజయాన్ని అందుకుంటున్నారు. చివరగా 'సు ఫ్రమ్ సో'లో గురూజీగా ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక త్వరలోనే 'కరావళి'లో మరో అద్భుతమైన పాత్రతో మెప్పించబోతోన్నారు. ఈ మూవీ విడుదల కాకముందే ఈ దర్శకుడు, రాజ్ బి. శెట్టి కలిసి ఇప్పుడు 'జుగారి క్రాస్' అనే శక్తివంతమైన ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు. 'కరావళి' చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం గురుదత్త ఇప్పుడు 'జుగారి క్రాస్' కోసం సిద్ధమవుతూనే 'కరావళి' పోస్ట్-ప్రొడక్షన్ పనుల్లోనూ బిజీగా ఉన్నారు. దర్శకత్వంతో పాటు గురుదత్త గనిగ 'గురుదత్త గనిగ ఫిల్మ్స్' బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కరావళి చిత్రానికి పనిచేసిన సినిమాటోగ్రాఫర్ అభిమన్యు సదానందన్ జుగారి క్రాస్‌కు కూడా విజువల్స్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి సచిన్ బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. మిగిలిన నటీనటులు, సిబ్బంది వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

## మిస్టికల్ థ్రిల్లర్ శంబాల థియేట్రికల్ రిలీజ్

యంగ్ అండ్ వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటించిన సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్'. ఇప్పటికే 'శంబాల' మీద ఉన్న అంచనాల గురించి అందరికీ తెలిసిందే. పోస్టర్లు, గ్లింప్స్, మేకింగ్ వీడియో, టీజర్‌తో సహా ఇప్పటివరకు విడుదలైన కంటెంట్‌తో 'శంబాల'పై ట్రేడ్ సర్కిళ్లలో భారీ డిమాండ్ నెలకొంది.



ఆడియెన్స్‌లోనూ ఈ చిత్రంపై మంచి పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్‌తో సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించారు. ఈ మూవీ డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా తెరపైకి రానుంది. క్రిస్మస్ సెలవుల్లో బాక్సాఫీస్ రేసులో ప్రధాన పోటీదారులలో ఒకటిగా 'శంబాల' నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ఆది కనిపించిన తీరు, పోస్టర్‌లో కనిపించిన ఓ కుక్క, వెనకాల పొగతో ఏర్పడిన ఓ ఆకారం ఇవన్నీ చూస్తుంటే మూవీపై మరింత క్యూరియాసిటీ పెరిగేలా ఉంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై ఆకాశన్నంటే హైప్ క్రియేట్ అయింది. ఈ అంచనాలు 'శంబాల' మార్కెట్ విలువను మరింతగా పెంచేస్తోంది. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్, రాజీలేని నిర్మాణంతో సినిమాను ఎంతో క్వాలిటీతో రూపొందిస్తున్నారు. విజువల్ వండర్‌గా ఈ మూవీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రవీణ్ కె బంగారి అందించిన ఆకర్షణీయమైన విజువల్స్, శ్రీచరణ్ పాకాల స్వరపరిచిన అద్భుతమైన నేపథ్య సంగీతం హైలెట్ కానున్నాయి. దీని కథాంశం, కంటెంట్ పాన్-ఇండియన్ స్థాయికి తగ్గట్టుగానే ఉంటాయని, అందుకే క్రిస్మస్ సీజన్‌లో డిసెంబర్ 25న మూవీని విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు.

## "కె ర్యాంప్" లోని ఫన్, ఎనర్జీ, వైబ్ ప్రేక్షకులంతా ఎంజాయ్ చేస్తారు- హీరో కిరణ్ అబ్బవరం

దీపావళి సక్సెస్ సెంటిమెంట్ ను రిపీట్ చేస్తూ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం "K-ర్యాంప్" తో బ్లాక్ బస్టర్ కొట్టాడు. ఈ రోజు థియేటర్స్ లోకి వచ్చిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు ఎంటర్ టైన్ మెంట్ అందిస్తూ ఘన విజయాన్ని దక్కించుకుంది. ""K-ర్యాంప్" మూవీ విజయవంతమైన నేపథ్యంలో చిత్ర యూనిట్ హైదరాబాద్ లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ - ఈ దీపావళికి నాకు మళ్లీ బ్లాక్



బస్టర్ ఇచ్చారు. ఊర్లు, టౌన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందా అని మార్నింగ్ నుంచి వెయిట్ చేస్తూ ఉన్నాం. మేము ఊహించినదానికంటే ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది. ప్రెస్ షో చూసిన మీడియా మిత్రులు కాల్ చేసి మేము బాగా నవ్వుకున్నాం అని చెబుతున్నారు. మార్నింగ్ షో చూసిన మీడియా నుంచి ఇన్ని కాల్స్ రావడం ఇదే ఫస్ట్ టైమ్. ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాకు వెళ్తున్నారు. షో బై షో కలెక్షన్స్ పెరుగుతున్నాయి. స్క్రీన్స్ యాడ్ అవుతున్నాయి. ఇప్పుడున్న కాంపిటేషన్‌లో ఇంతమంచి కలెక్షన్స్ రావడం మామూలు విషయం కాదు. పండక్కి మంచి ఎంటర్ టైన్ మెంట్ ఇవ్వాలి, చిన్న మెసేజ్ ఇవ్వాలి, ఒక వైబ్ మూవీలో ఉండాలని చేసిన ప్రయత్నమిది. సినిమా రిలీజ్ ముందు రోజు ప్రెస్ మీట్ పెట్టి కూడా ఇదే విషయాన్ని క్లియర్‌గా చెప్పాం. "K-ర్యాంప్"తో మంచి సక్సెస్ ఇచ్చిన అందరికీ థ్యాంక్స్అన్నారు.



## పదేళ్లు పూర్తి చేసుకున్న మలయాళి ముద్దుగుమ్మ

మలయాళి ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టి సరిగ్గా దశాబ్ద కాలం పూర్తి చేసుకుంది. సాధారణంగా హీరోయిన్స్ అయిదు పది ఏళ్లకే కనుమరుగు కావడం మనం చూస్తున్నాం. అతి కొద్ది మంది మాత్రమే పదేళ్ల తర్వాత కూడా కొనసాగుతూ వస్తున్నారు. ఆ కొద్ది మంది జాబితాలో ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ చేరింది. మలయాళ ప్రేమమ్ సినిమా విడుదల అయ్యి పదేళ్లు పూర్తి అయింది, ఈ పదేళ్ల కాలంలో వరుసగా సినిమాలు చేస్తున్న అనుపమ ఇంకా కూడా బిజీ బిజీగానే సినిమాలను చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా తనకు దక్కిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు వెళ్తున్న అనుపమ పరమేశ్వరన్ ఇప్పుడు సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యధిక సినిమాలు చేస్తున్న హీరోయిన్‌గా నిలిచింది. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలో ఎంట్రీ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం చేతిలో మూడు నాలుగు సినిమాలతో బిజీగా ఉంది. విశేషం ఏంటంటే ఈ ఏడాది ఇప్పటికే నాలుగు సినిమాలతో అనుపమ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. డ్రాగన్ సినిమాతో ఈ ఏడాదిని ఆరంభించిన అనుపమ పరమేశ్వరన్ మంచి పేరును సొంతం చేసుకుంది. ఆ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ఈ అమ్మడు మరిన్ని ఆఫర్లు సొంతం చేసుకుంది. ఆ సినిమా తమిళ్‌లో రూపొంది తెలుగులో కూడా విడుదల అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఆ తర్వాత జానకీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాతో వచ్చింది. ఆ సినిమాతో విమర్శకుల ప్రశంసలను అనుపమ దక్కించుకుంది. ఆ తర్వాత పరదా, కిష్కిందాపురి సినిమాలతోనూ వచ్చింది. ఈ ఏడాదిలో నాలుగు సినిమాలు చేసిన అనుపమ మరో రెండు సినిమాలతో రాబోతుంది. అనుపమ పరమేశ్వరన్ బ్యాక్ టు బ్యాక్ మూవీస్ అతి త్వరలోనే మలయాళ మూవీ ది పెట్ డిటెక్టివ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమా ఫలితంపై మేకర్స్ చాలా కాన్ఫిడెన్స్‌తో కనిపిస్తున్నారు. అంతే కాకుండా సినిమాలో అనుపమ పరమేశ్వరన్ నటనకు మంచి మార్కులు పడుతాయి అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. అనుపమ ముందు బైసన్ అనే మరో భారీ సినిమా ఉంది. తమిళ్‌లో రూపొందిన ఆ సినిమాను ఇదే ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అనుపమ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావడం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాదిలో భారీ బడ్జెట్ సినిమాలు, లేడీ ఓరియంటెడ్ సినిమాలతో అనుపమ రావడం ద్వారా మంచి పేరు సొంతం చేసుకుంది.

## 'డ్యూడ్'కి అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్‌కి థాంక్స్



యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ దీపావళి బ్లాస్ట్ డ్యూడ్. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అయ్యారు. మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 17న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకొని హౌస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ డ్యూడ్ దివాళి బ్లాస్ట్ ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. డ్యూడ్ ని ఇంత అద్భుతంగా రిసీవ్ చేసుకున్న ఆడియన్స్ కి కృతజ్ఞతలు. మీరందించిన ప్రేమ మర్చిపోలేనిది. డ్రాగన్ కంటే నాలుగైదు రెట్లు ఎక్కువ కలెక్షన్స్ డ్యూడ్ చేసిందని మా నిర్మాతలు చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. దీనికి కారణం మా నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. తెలుగు లో అద్భుతంగా రిలీజ్ చేశారు. నన్ను యాక్సెప్ట్ చేసిన తెలుగు ఆడియన్స్ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. లవ్ టుడే డ్రాగన్ సినిమాలకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇప్పుడు అంతకుమించిన ఆదరణ అభిమానం డ్యూడ్ సినిమాకి చూపించారు. తమిళనాడులో కూడా నా గత సినిమాలు కంటే ఎక్కువ రెస్పాన్స్ కలెక్షన్స్ డ్యూడ్ సినిమాకి వస్తున్నాయి. సినిమాని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. థియేటర్స్ లో ప్రేక్షకుల ఆనందం చూస్తుంటే చాలా జాయ్ ఫుల్ గా ఉంది. నాకు ఇంత మంచి సినిమా ఇచ్చిన డైరెక్టర్ కీర్తికి థాంక్యూ. సాయి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇంత అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044